




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 10 మంగళవారం | జూన్, 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 266

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur







# టీపీసీసీకి కొత్త కమిటీ

- టీపీసీసీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించిన ఏఐసీసీ
- కమిటీలో 27 మంది ఉపాధ్యక్షులు, 69 మంది ప్రధాన కార్యదర్శులు
- ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని, వంశీకృష్ణకు ఉపాధ్యక్ష పదవులు
- ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, బసవరాజు సారయ్య కూడా వైస్ ప్రెసిడెంట్లు
- ఎమ్మెల్యేలు వేడ్మ బొజ్జు, పర్ణికారెడ్డి, రాగమయికి ప్రధాన కార్యదర్శి పోస్టులు




హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) నూతన కార్యవర్గాన్ని ఏఐసీసీ సోమవారం ప్రకటించింది. ఈ మేరకు ఢిల్లీ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. నూతన కమిటీలో పలువురు సీనియర్లు, యువ నాయకులతో పాటు ప్రస్తుత ప్రజాప్రతినిధులకు కూడా కీలక బాధ్యతలు అప్పగించారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఈ టీపీసీసీ కార్యవర్గంలో మొత్తం 27 మందిని ఉపాధ్యక్షులుగా నియమించినట్లు ఏఐసీసీ తన ప్రకటనలో స్పష్టం చేసింది. వీరిలో పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) రఘువీర్‌రెడ్డి, శాసనసభ్యులు (ఎమ్మెల్యేలు) నాయిని రాజేందర్‌రెడ్డి, వి. వంశీ కృష్ణ,బండి రమేశ్,కె. పుష్పలీల,కోట నీలిమాఉన్నారు. అదేవిధంగా, శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీలు) బల్మూరి వెంకట్‌తో పాటు సీనియర్ నేత, మాజీ మంత్రి బసవరాజు సారయ్య కూడా ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. టీపీసీసీ కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో మరింత విస్తృతం చేసేందుకు 69 మందిని ప్రధాన కార్యదర్శులుగా కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ జాబితాలో కూడా పలువురు శాసనసభ్యులకు ప్రాధాన్యత ఇచ్చింది. ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన వారిలో ఎమ్మెల్యేలు వేడ్మ బొజ్జు, పర్ణికారెడ్డి, మట్టా రాఘమయి తదితరులు ఉన్నారు.

# 2027 నాటికి పోలవరం జాతికి అంకితం

- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడి
- గత పాలకుల నిర్లక్ష్యం వల్లే ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం
- దీని వల్ల డయాఫ్రం వాల్ ఖర్చు రెండున్నరెట్లు పెరిగింది
- అమరావతి నగరాన్ని సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టుగా అభివృద్ధి
- విశాఖపట్నాన్ని ముంబయిలా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు

2



అమరావతి-నవభూమి

పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. గతంలో ప్రాజెక్టు ఆలస్యమయ్యేలా చేశారని, దీని వల్ల డయాఫ్రం వాల్ ఖర్చు రెండున్నర

# టెక్నికల్ కమిటీ నివేదిక మేరకే ప్రాజెక్టు నిర్మాణం

- తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్ట్‌ను నిర్మించాలని ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది
- తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్ట్ ప్రారంభంలో ఆనాడు మహారాష్ట్రలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అభ్యంతరాలు
- అంతర్రాష్ట్ర ఒప్పందాలు కుదుర్చుకోవడంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం
- సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం
- మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదని కమిషన్ ఎదుట హారీష్ వెల్లడి

2



హైదరాబాద్-నవభూమి బ్యూరో

కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి హరీష్ హాజరయ్యారు. కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమా ధానం ఇచ్చారు. తుమ్మిడి హట్టి వద్ద చేవెళ్ల-ప్రాణహిత ప్రాజెక్ట్‌కు డిజైన్ చేసి ఎందుకు మార్చాల్సి వచ్చిందో సుదీర్ఘ వివరణతో సమాధానం చెప్పారు. తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్ట్‌ను నిర్మించాలని ఉమ్మడి రాష్ట్రంలో

# అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎమ్మెల్యేలకు ఆఫీసులు

- దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల
- 'స్వర్ణాంధ్ర -2047' విజన్ అమలుకు ఊతం ఇచ్చేలా కీలకనిర్ణయం
- రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు ఆఫీసులు
- ఒక్కో కార్యాలయ నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయింపు
- రాష్ట్రంతో పాటు 26 జిల్లాలకు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు సిద్ధం



2

అమరావతి-నవభూమిబ్యూరో

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశారు. అంతే కాదు దీన్ని అమల్లో కూడా పెట్టేశారు. 'స్వర్ణాంధ్ర -2047' విజన్ అమలుకు మరింత ఊతం ఇచ్చేలా ఇవాళ చంద్రబాబు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ ఏర్పాటు చేసిన ఆఫీసుల్ని ప్రారంభించారు. ఒక్కో కార్యాలయ నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయించారు. 26 జిల్లా, 175 నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లుగా వీటిని అభివర్ణిస్తున్నారు. జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాల ఏర్పాటుతో స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి శ్రీకారం చుట్టామని సీఎం చంద్రబాబు నాయుడు ఇవాళ ప్రకటించారు.

# బస్‌పాస్ రేట్లను పెంచిన తెలంగాణ ఆర్టీసీ

- అన్ని రకాల బస్ పాస్‌లను పెంచిన తెలంగాణ ఆర్టీసీ
- బస్ పాస్‌ల రేట్లను 20 శాతం పెంచుతూ కీలక నిర్ణయం

2



హైదరాబాద్-నవభూమి బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలోని యువతకు బిగ్ అలర్ట్. తెలంగాణ ఆర్టీసీ బస్ పాస్ ల రేట్లను పెంచుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని అన్ని రకాల బస్ పాస్ లను పెంచింది తెలంగాణ ఆర్టీసీ. బస్ పాస్‌ల రేట్లను 20 శాతం పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. పెరిగిన రేట్లు నుంచే అమల్లోకి రానున్నట్లు పేర్కొంది. సాధారణ పాస్ లతో పాటు స్టూడెంట్ పాస్ ల ధరలనూ పెంచింది తెలంగాణ ఆర్టీసీ. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని అన్నిరకాల బస్ పాస్ రేట్లను పెంచింది. బస్ పాస్ రేట్లను 20 శాతం

# ప్రభాకర్ రావుపై ప్రశ్నల వర్షం

- ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు
- జూబ్లీహిల్స్ పోలీసుస్టేషన్‌లో గంటన్నరగా విచారణ
- దర్యాప్తు బృందం విచారణ చేసి స్టేట్‌మెంట్ రికార్డు

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావును పోలీసులు ప్రశ్నిస్తున్నారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ నేతృత్వంలో విచారణ జరిగింది. దాదాపు గంటన్నరగా ప్రభాకర్ రావును దర్యాప్తు బృందం విచారణ చేసి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేస్తోంది. విచారణ ప్రక్రియను మొత్తాన్ని పోలీసులు వీడియో రికార్డింగ్ పెట్టారు. జూబ్లీహిల్స్

# కొమ్మినేని అరెస్ట్

- అమరావతి మహిళలను కించపరిచిన కేసులో కొమ్మినేని శ్రీనివాస్ రావు,జర్నలిస్టు కృష్ణంరాజుపై కేసు
- సాక్షి ఛానెల్‌లో జరిగిన డిబేట్‌లో జర్నలిస్ట్ కృష్ణం రాజు..
- అమరావతి దేవతల రాజధాని కాదు వేశ్యల రాజధాని అంటూ వ్యాఖ్యలు
- ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంతో పాటు ఐటీ చట్టం కింద కొమ్మినేని శ్రీనివాస్ రావు,జర్నలిస్టు కృష్ణంరాజుపై కేసు నమోదు
- అన్నీ కూడా నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదవ్వడంతో కొమ్మినేని అరెస్టు..పరారీలో ఉన్న కృష్ణంరాజు కోసం వేట

2



**అమరావతి-నవభూమి:** అమరావతి మహిళల ను కించపరిచిన కేసులో సాక్షి ఛానల్‌కు చెందిన కొమ్మినేని శ్రీనివాస్ రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లో కొమ్మినేనిని అరెస్ట్ చేసిన పోలీసులు విజయవాడకు తరలిస్తున్నారు. అమరావతి మహిళలను కించపరిచిన కేసులో కొమ్మినేని శ్రీనివాస్ రావు, జర్నలిస్టు

# అర్చకులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్

- అర్చక, ఉద్యోగులకు గ్రాట్యుటీ రూ. 4 నుంచి రూ. 8 లక్షలకు పెంచుతూ ఉత్తర్వులు
- అర్చక సంక్షేమ నిధి పోస్టర్ విడుదల చేసిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- 13,700 మందికి లబ్ధి..అర్చకుల చిరకాల కోరికను తీర్చడం పట్ల అర్చకుల హర్షం



**హైదరాబాద్-నవభూమి బ్యూరో:** తెలంగాణలోని అర్చకులు, ఉద్యోగుల చిరకాల కోరికను నెరవేర్చారు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ. అర్చక, ఉద్యోగులకు గ్రాట్యుటీ రూ. 4 లక్షల నుంచి రూ. 8 లక్షలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు అర్చక సంక్షేమ నిధి పోస్టర్ ను రిలీజ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాయాలయాల్లో పని చేస్తున్న అర్చకుల చిరకాల కోరికను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీర్చారు. అన్ని ఆలయాల్లో సుదీర్ఘ కాలంగా సేవలు అందిస్తున్న అర్చక, ఉద్యోగ సంక్షేమ నిమిత్తం ప్రత్యేకంగా నిధిని ఏర్పాటు చేశారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ వెంకటరావు తదితర అధికారులతో అర్చక, ఉద్యోగ సంక్షేమ నిధి పోస్టరును రిలీజ్ చేశారు. "అర్చక, ఉద్యోగుల కోసం తమ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని వివరించారు. ఈ సంక్షేమ ట్రస్టు ద్వారా దేవాదాయ శాఖ పరిధిలో గల సహాయ కమీషనర్ స్థాయి వరకు గల దేవాలయాలలో పని చేసే సుమారు 13,700 మంది అర్చకులు, ఇతర ఉద్యోగులకు లబ్ధి చేకూరుతుంది. అర్చకులు, ఇతర ఉద్యోగులకు మరణానంతరం లేదా రిటైర్మెంట్ గ్రాట్యూటీ ఇవ్వడం జరుగుతుంది. ధూపదీప నైవేద్య అర్చకులకు మరణానంతరం చెల్లించు గ్రాట్యూటి నిర్ధారించాం. మరణానంతరం చెల్లించు ఎక్స్ గ్రేషియా, అంతిమ సంస్కారాల ఖర్చుల నిమిత్తము చెల్లింపు ఈ నిధి ఉపయోగపడుతుంది" అని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ నిధి కింద ఉద్యోగులకు మెడికల్ రీయింబర్స్ మెంట్, వివాహ నిమిత్త పథకం, ఉపనయన పథకం, గృహ నిర్మాణ, కొనుగోలు మరియు మరమ్మత్తుల నిమిత్త పథకం, విద్యా పథకం, విధులు నిర్వహించలేని వికలాంగులైన ఉద్యోగులకు ఆర్థిక సహాయ పథకం అందజేయడం జరుగుతుందని మంత్రి కొండా సురేఖ అన్నారు.

# మండే ఎండలు..ఉక్కపోత..

- నేడూ రేపు రెండ్రోజుల పాటు ఎండ మంటలు
- తీవ్ర ఉక్కబోతతో అల్లాడిపోనున్న ప్రజలు
- విజయనగరం నుంచి గుంటూరు వరకు 41 ఉష్ణోగ్రత
- అల్లూరి,అన్నమయ్య,తిరుపతి జిల్లాల్లో తేలికపాటి వర్షాలు

**అమరావతి-నవభూమిబ్యూరో:** ఆంధ్రప్రదేశ్‌లో మంగళ, బుధవారాల్లో రెండ్రోజులపాటు ఎండలు మండిపోబోతున్నాయి. విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో మంగళవారం నాడు గరిష్ఠంగా 41- 42.5 వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. దీంతో ప్రజలు తీవ్ర ఉక్కపోతతో అల్లాడిపోయే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

ఇక, బుధవారం నాడు ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో ఉక్కపోతతోపాటు గరిష్ఠంగా 40 - 41.5 ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. మరోవైపు అల్లూరి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

తూర్పుగోదావరి జిల్లా రంగంపేట, మన్యం జిల్లా గంగన్న దొరవలస, కృష్ణా జిల్లా పెనుమల్లి, ప్రకాశం జిల్లా మాలెపాడులో సోమవారం 40.9 ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# ప్రజాసమస్యల పరిష్కారం కోసం.. టీపీసీసీ వినూత్న కార్యక్రమం

- ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను ప్రభుత్వంతో పరిష్కరించేందుకు కార్పొరేషన్ చైర్మన్లు కృషి
- ప్రతిరోజు ఇద్దరు ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉండేలా కార్యక్రమాలు

2

# టీడీపీకి సీనియర్ నేత గుడ్ బై

- రాజంపేట ముఖ్య నేత టీడీపీకి రాజీనామా
- ఇటీవల చంద్రబాబు పర్యటనకూ దూరం
- పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలోనే సుగవాసి రాజీనామా

2




**అమరావతి-నవభూమిబ్యూరో:** ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అవుతోంది. ఏడాది కాలంలోనే క్షేత్ర స్థాయిలో పరిస్థితులు మారుతున్నాయి. కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. సీమ జిల్లాల్లో సమీకరణాలు మారుతున్నాయి. టీడీపీకి సీనియర్ నేత గుడ్ బై చెప్పారు. పార్టీ అధినేత చంద్రబాబుకు తన రాజీనామా లేఖ పంపారు. పార్టీలో సుదీర్ఘ కాలం పని చేసిన ఆ నేత

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 హైదరాబాద్ మంగళవారం 10 । జూన్ । 2025

## నవ వార్త



# ద్రోణి ప్రభావం.. తెలంగాణలో నాలుగు రోజులు వానలు..



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణలో రాగల నాలుగురోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో వానలుంటాయని చెప్పింది. వాయువ్య ఉత్తరప్రదేశ్ పరిసర ప్రాంతాల నుంచి మధ్యప్రదేశ్, విదర్భ మీదుగా తెలంగాణ వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోందని పేర్కొంది. ఉత్తర తమిళనాడు నుంచి దక్షిణ మహారాష్ట్ర తీరం వరకు ఇంటీరియర్ కర్నాటక మీదుగా సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించి ఉందని పేర్కొంది.వాయువ బంగాళాఖాతం, ఆనుకొని ఉన్న ఉత్తర తీర ఒడిశా, దక్షిణ గంగా తీర పశ్చిమ బెంగాల్ వరకు సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని వాతావరణశాఖ పేర్కొంది. ఈ క్రమంలో సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్,
నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. మంగళవారం కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కొనసాగుతాయని పేర్కొంది.

# ప్రయాణికులకు బిగ్ షాక్.. భారీగా పెరిగిన ధరలు, జేబుకు చిల్లే..!



**హైదరాబాద్-నవభూమి:** ఈ ధరల పెరుగుదలపై సామాన్యులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చిన్న ఉద్యోగులు, దినసరి కూలీలు, తక్కువ ఆదాయ వర్గాల ప్రజలు రోజువారీ ప్రయాణానికి ఈ బస్ పాసులను ఉపయోగిస్తారు. పెంచిన ధరలు వారి నెలవారీ బడ్జెట్‌పై అదనపు భారం మోపుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పాటు బస్ పాస్ ధరలు తమ జీవితాన్ని మరింత కష్టతరం చేస్తుందని అంటున్నారు.ఇక ఇటీవల హైదరాబాద్ మెట్రో టికెట్ ధరలను కూడా పెంచారు. ఏడున్నరేళ్ల తర్వాత తొలిసారిగా ధరల పెంపును %హాడు% మెట్రో రైల్ లిమిటెడ్ మే 17 నుంచి అమలులోకి తెచ్చింది. ముందుగా 20 శాతం టికెట్ ధరలను పెంచారు. అయితే ప్రయాణికుల నుంచి వచ్చిన వ్యతిరేకత, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పెరిగిన ధరలపై 10 శాతం రాయితీని మే 24 నుంచి ప్రకటించింది. దీంతో చాలా మంది మెట్రోకు బదులుగా బస్సుల్లో ప్రయాణాలు సాగిస్తున్నారు. ఇలాంటి సమయంలో బస్ పాస్ ఛార్జీలు కూడా పెంచటంతో సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణలో పాఠశాలలు, కళాశాలలు ఈ నెల 12వ తేదీ నుంచి తిరిగి ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు టీజీఎస్ ఆర్టీసీ శుభవార్తను అందించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విద్యార్థులకు జూన్ 12వ తేదీ నుంచి కొత్త బస్ పాస్‌ల జారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు అధికారులు అవసరమైన ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు. నగర వ్యాప్తంగా ఉన్న 40 ఆర్టీసీ కేంద్రాల్లో విద్యార్థులు ఈ బస్ పాస్‌లను పొందవచ్చని ఆర్టీసీ యాజమాన్యం తెలిపింది. కొత్త బస్ పాస్‌ల కోసం విద్యార్థులు ముందుగా %www.tgsrtc.telangan a.gov.in/bus-pass-serv-ices% వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత, అప్లికేషన్ ఫామ్‌ను ప్రింట్ తీసుకుని, దానికి అవసరమైన ధృవపత్రాలను జతచేసి తమకు దగ్గరలో ఉన్న బస్ పాస్ కౌంటర్లలో సమర్పించాలి. ఆ తర్వాత వారికి స్టూడెంట్ బస్ పాస్ అందజేస్తారని ఆర్టీసీ అధికారులు వివరించారు.

# హీరో రామ్‌చరణ్ అత్త సాహస యాత్ర హైదరాబాద్ టు చెన్నై సైక్లింగ్



**హైదరాబాద్-నవభూమి:**ఈ సాహస యాత్రకు ముందు ఆమె ఎదుర్కొన్న ఆరోగ్య సవాళ్లు మరింత స్ఫూర్తిదాయకం. మోకాలికి శస్త్రచికిత్స జరిగి, మెడలో ప్లేట్స్ ఉన్నప్పటికీ శోభనా కామినేని ఈ ఛాలెంజింగ్ ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఇది ఆమె మానసిక స్థైర్యాన్ని, దృఢ సంకల్పాన్ని చాటిచెబుతోంది. 60 ఏళ్ల వయసులో శారీరక సవాళ్లను అధిగమించి ఇంతటి సుదీర్ఘ యాత్రను పూర్తి చేయడం నిజంగా గొప్ప విషయమనే చెప్పాలి. శోభనా కామినేని ప్రయాణం ఆరోగ్యం పట్ల అవగాహనను పెంచడానికి, వయస్సుతో సంబంధం లేకుండా ఫిట్‌నెస్‌ను ప్రోత్సహించడానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తుంది. ఆమె ధైర్యం, నిబద్ధత చాలా మందికి స్ఫూర్తినిస్తాయి.శోభనా కామినేని తన సైకిల్ యాత్ర ద్వారా ఫిట్‌నెస్ మాత్రమే కాకుండా, సాహసం, ఆత్మవిశ్వాసం, అంకితభావం వంటి విలువలను కూడా చాటిచెప్పారు. వయస్సు కేవలం ఒక సంఖ్య మాత్రమే అని సరైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆమె నిరూపించారు. ఈ ప్రయాణం కేవలం శారీరక శక్తికి మాత్రమే కాదు, మానసిక స్థైర్యానికి, అంకితభావానికి కూడా నిదర్శనం. శోభనా కామినేని సాహసం ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తుంది, ఆరోగ్యం పట్ల శ్రద్ధ, చురుకైన జీవనశైలి ప్రాముఖ్యతను గుర్తుచేస్తుంది.అపోలో హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు డా. ప్రతాప్ సి. రెడ్డి కుమార్తె శోభనా కామినేని. ఆమె ప్రస్తుతం అపోలో హాస్పిటల్స్ నాన్-ఎగ్జిక్యూటివ్ నాన్-ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా కీలక పాత్ర పోషిస్తున్నారు. అపోలో ఫార్మసీస్, అపోలో హెల్త్ కో లిమిటెడ్ వంటి అపోలో గ్రూప్‌లోని అనేక వ్యాపారాలను ఆమె ముందుండి నడిపిస్తున్నారు. అపోలో 24/7 వంటి డిజిటల్ హెల్త్‌కేర్ ప్లాట్‌ఫామ్‌లను స్థాపించడంలో కూడా క్రియాశీలకంగా వ్యవహరించారు. భారత పరిశ్రమల సమాఖ్య అధ్యక్షురాలిగా 2017-18 మధ్య కాలంలో సేవలందించారు. చరిత్రలో ఈ పదవిని చేపట్టిన మొదటి మహిళ ఆమే కావటం ఒక విశేషం.

# పెళ్లి వేడుకలలో ట్రాన్స్‌జెండర్ల వికృత చేష్టలు..

### బాబోయ్ పెళ్లి కొడుకుతో ఏంటాపని..

**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణలోని పలు జిల్లాల్లో ఇటీవల జరుగుతున్న పెళ్లి వేడుకల్లో హిజ్రాల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. ఎక్కడ ఏ ఫంక్షన్ జరుగుతున్నా.. అక్కడకు ఒక ముఠా వెళ్లడం వేలకు వేలు డబ్బులను డిమాండ్ చేయడం వారికి ఆనవాతీగా మారిపోయింది. ఇదేంది అంటే.. శాపనార్థాలు పెట్టడం, ఇష్టం వచ్చినట్లు తిట్టడం చేస్తున్నారు. ముఖ్యంగా పెళ్లి వేడుకలో పెళ్లి కూతురు లేదా పెళ్లి కొడుకు కుటుంబసభ్యులను అధికంగా డబ్బులను డిమాండ్ చేస్తూ.. అసభ్యకరంగా మాట్లాడుతూ, పెళ్లి సంబరాల్లో హంగామా సృష్టిస్తున్నారు. ఈ చేష్టలు కేవలం పెళ్లిళ్లకే పరిమితం కాకుండా, రైల్వే ప్రయాణికులపై కూడా ప్రభావం చూపుతున్నాయి. మహబూబాబాద్ జిల్లాలో తాజాగా చోటుచేసుకున్న ఒక ఘటన ఈ సమస్య తీవ్రతను మరోసారి వెల్లడించింది. మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలంలో జరిగిన ఒక వివాహ వేడుకలో హిజ్రాల తీరు తీవ్ర వివాదాస్పదమైంది. హరిహర గార్డెన్స్ లో జరుగుతున్న ఈ పెళ్లికి వచ్చిన హిజ్రాలు, పెండ్లి కానుకగా రూ.5,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంత పెద్ద మొత్తం ఇవ్వలేనని పెండ్లికొడుకు తెలపడంతో, హిజ్రాలు అతనితో వాగ్వివాదానికి దిగారు. తాము కానుకగా ఇచ్చిన మొత్తాన్ని తిరిగి తీసుకోవాలని పెండ్లికొడుకు కోరగా, ఆగ్రహంతో అసభ్యకరంగా తిడుతూ, గొడవ సృష్టించారు. పరిస్థితి చేయి దాటడంతో, బాధితులు వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇది కేవలం ఒక ఉదాహరణ మాత్రమే. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో, ప్రత్యేకించి పట్టణాలు, శివారు ప్రాంతాల్లో జరిగే శుభకార్యాల్లో ఇలాంటి సంఘటనలు నిత్యకృత్యంగా మారాయి. కుటుంబ సభ్యులు, బంధువులతో ఆనందంగా గడపాల్సిన పెళ్లి వేడుకలు, వీరి బెదిరింపులు, అనుచిత ప్రవర్తనతో నిరుత్సాహంగా ముగుస్తున్నాయి.పెళ్లిళ్లతో పాటు, హిజ్రాల ఆగడాలు రైల్వే ప్రయాణికులపై కూడా ప్రభావం చూపుతున్నాయి. రైళ్లలో, రైల్వే ప్లాట్‌ఫామ్‌లపై ప్రయాణికులను బలవంతంగా డబ్బులు డిమాండ్ చేస్తూ, ఇవ్వకపోతే ఇబ్బందులకు గురిచేస్తున్న సందర్భాలు అనేకం. రాత్రి సమయాల్లో, ఒంటరి ప్రయాణికులు, మహిళలు, పిల్లలు వీరి బెదిరింపులకు భయపడి డబ్బులు ఇవ్వక తప్పని పరిస్థితి. పబ్లిక్ ప్రదేశాల్లో వారి అనుచిత ప్రవర్తన, అసాంఘిక కార్యకలాపాలు ప్రజల్లో భయాన్ని, అభద్రతా భావాన్ని పెంచుతున్నాయి.

# రేషన్ కార్డుదారులకు శుభవార్త



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణ రాష్ట్రంలోని రేషన్‌కార్డుదారులకు పౌరసరఫరాల శాఖ ఒక ముఖ్యమైన ప్రకటన చేసింది. నిత్యావసర సరుకుల పంపిణీ గడువును ఈ నెల జూన్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన ఆదేశాల మేరకు.. లబ్ధిదారుల సౌలభ్యం కోసం మూడు నెలల రేషన్‌ను ఒకేసారి తీసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. వర్షాకాలం, వరదల ముప్పును దృష్టిలో ఉంచుకుని.. మూడు నెలల రేషన్ సరుకులను ఒకేసారి అందించడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఈ నిర్ణయం ద్వారా ఆహార భద్రత పథకాల ప్రయోజనాలను మరింత మందికి చేరవేయడం, పంపిణీ ప్రక్రియను సులభతరం చేయడం ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. సాధారణంగా.. ప్రతి రేషన్‌షాపులో నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్‌తో పాటు.. నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తారు. అయితే.. ఈసారి ఈ గడువును గణనీయంగా పొడిగించడం రేషన్ కార్డుదారులకు ముఖ్యంగా కార్మికులకు, వృద్ధులకు, దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఎంతో ఉపశమనం కల్పిస్తుంది.పౌరసరఫరాల శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, 3 నెలల స్టాక్ రేషన్ షాపుల లో అందుబాటులో ఉంటుంది. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా, జూన్ 30వ తేదీ వరకు తమకు కేటాయించిన రేషన్‌ను తీసుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు. కొన్ని ప్రాంతాలలో గతంలో స్టాక్ లేక ప్రజలు రేషన్ తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో, ఈసారి ప్రభుత్వం ముందుగానే తగినంత రేషన్ అందుబాటులో ఉంచింది. కొత్తగా రేషన్ కార్డులు పొందినవారు.. అలాగే ఇప్పటికే రేషన్ కార్డులు కలిగినవారు కూడా ఈ 3 నెలల రేషన్‌ను ఒకేసారి తీసుకోవడానికి అర్హులు. ఈ విధానం ద్వారా ఒకేసారి ఎక్కువ రేషన్‌ను పొందడం వల్ల లబ్ధిదారులు పదే పదే రేషన్ షాపులకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది, వారి సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయి.రేషన్ పంపిణీ ప్రక్రియలో పారదర్శకతను, సమర్థతను పెంపొందించడానికి ప్రభుత్వం ఈ-కేవైసీ (ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్) ప్రక్రియను తప్పనిసరి చేసింది.

## ప్రజాసమస్యల పరిష్కారం కోసం.. టీపీసీసీ వినూత్న కార్యక్రమం

హైదరాబాద్: ప్రజాసమస్యల పరిష్కారానికి మరో వినూత్న కార్యక్రమానికి టీపీసీసీ శ్రీకారం చుట్టింది. మంగళవారం నుంచి ప్రజా ప్రతినిధుల కార్యక్రమం అందుబాటులోకి రానుంది. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు ప్రతిరోజు ఇద్దరు ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉండేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. గాంధీ భవన్‌లో జూన్ 10వ తేదీ నుంచి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అందుబాటులో ఇద్దరు కార్పొరేషన్ చైర్మన్లు ఉండనున్నారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను ప్రభుత్వంతో పరిష్కరించేందుకు కార్పొరేషన్ చైర్మన్లు కృషి చేయనున్నారు. ఆ తర్వాత ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు కూడా వరుసగా జూన్ 10వ తేదీ నుంచి ప్రతి రోజూ ఇద్దరు చొప్పున గాంధీ భవన్‌లో అందుబాటులో ఉంటారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. రేపటి(మంగళవారం) నుంచి ప్రజా వినియోగ కార్యక్రమం ప్రారంభం కానుంది. రేపటి కార్యక్రమానికి వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా, మాజీ ఎంపీ కాసుల బాలరాజు హాజరుకానున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు ఈ కార్యాచరణ చేపట్టారు.

# కొమ్మినేని అరెస్ట్

**(1వపేజీ తరువాయి)**కృష్ణంరాజుపై కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. నాలుగు రోజుల క్రితం సాక్షి ఛానెల్‌లో జరిగిన డిబేట్‌లో జర్నలిస్ట్ కృష్ణం రాజు.. అమరావతి దేవతల రాజధాని కాదు వేశ్యల రాజధాని అంటూ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపాయి.
మహిళా సంఘాలతో పాటు అన్ని రాజకీయ పక్షాలు, వివిధ పార్టీలకు చెందిన నేతలు ఈ వ్యాఖ్యలను ఖండించారు. మహిళలను కించపరిచిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మహిళా సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయడంతో పాటు ర్యాలీలు నిర్వహించారు. పలు పోలీస్‌స్టేషన్‌లలో ఫిర్యాదులు చేశారు. దీంతో పోలీసులు కేసులు నమోదు చేశారు. ముఖ్యంగా రాజధాని అమరావతిలోని మహిళలు ఈ వ్యాఖ్యలు చేసిన రోజే పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. వెంటనే కొమ్మినేని శ్రీనివాస్, జర్నలిస్ట్ కృష్ణంరాజు ఇరువురిని అరెస్ట్ చేయాలంటూ తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జర్నలిస్ట్ కృష్ణం రాజు చేసిన వ్యాఖ్యలను సమర్థించే విధంగా కొమ్మినేని మాట్లాడారని రాజధాని మహిళలు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీన్ని పరిశీలించిన పోలీసులు.. సాక్షి ఛానల్‌లో వచ్చిన డిబేట్‌ను కూడా పరిశీలించారు. అనంతరం కేసును నమోదు చేశారు.
ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంతో పాటు ఐటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. అన్నీ కూడా నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడంతో వెంటనే అరెస్ట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆదివారం సాయంత్రం తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఈ కేసు రిజిస్టర్ అయ్యింది. వెంటనే ప్రత్యేక పోలీస్ బృందాలు హైదరాబాద్‌కు చేరుకుని ఈరోజు ఉదయం ఆయన నివాసంలోనే కొమ్మినేని శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆపై హైదరాబాద్ నుంచి విజయవాడకు తరలిస్తున్న పోలీసులు.. అక్కడి నుంచి తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లనున్నారు. అనంతరం గుంటూరు కోర్టు లేదా, మంగళగిరి కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉంది.

**కృష్ణంరాజు కోసం వేట**

మరోవైపు జర్నలిస్టు కృష్ణం రాజు ఇంటికి విజయవాడలో తాళం వేసి ఉండటంతో ఆయన హైదరాబాద్‌లోనే ఉన్నారని పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఆయన కోసం విజయవాడ, తుళ్లూరు నుంచి ప్రత్యేక పోలీస్ బృందాలు హైదరాబాద్‌కు వెళ్ళాయి. ఈరోజు సాయంత్రంలోగా కృష్ణం రాజును అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పెద్దఎత్తున నిరసన వ్యక్తం అవుతున్నప్పటికీ నేటికి క్షమాపణ చెప్పని ఇరువురు జర్నలిస్టులపై మహిళా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. సాక్షి ఛానల్ యాజమాన్యంపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్‌లో ఏ3గా సాక్షి ఛానల్ యాజమాన్యం, ఏ1గా కృష్ణం రాజు, ఏ2గా కొమ్మినేనిని పోలీసులు చేర్చారు.
ఇక రాష్ట్ర వ్యాప్తంగా కూడా అనేక మంది మహిళా సంఘాలు, వివిధ రాజకీయపక్షాలకు అనుబంధంగా ఉన్న మహిళా సంఘాలు, రాజకీయ పక్షాల నేతలు పెద్ద ఎత్తున ఈ వ్యాఖ్యలపై తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.

# 2027 నాటికి పోలవరం జాతికి అంకితం

**(1వపేజీ తరువాయి)** రెట్లు పెరిగిందని విమర్శించారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుల అనుసంధానంపై కూడా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ మేరకు సచివాలయం నుంచి స్వర్ణాంధ్ర కార్యాలయాల ను వర్చువల్‌గా ప్రారంభించారు.
మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. సేవారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని, ఆ రంగం నుంచి ఆదాయం పెంచేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. అలానే విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. పీ-4 కార్యక్రమాన్ని మరింత పటిష్ఠంగా అమలు చేస్తామన్నారు.అంతే కాకుండా అమరావతి నగరాన్ని సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టుగా అభివృద్ధి చేస్తామని సీఎం చెప్పారు. విశాఖపట్నంను ముంబయిలా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించిందని తెలిపారు. ఇప్పటికే అనేక ఐటీ సంస్థలు, పరిశ్రమలు విశాఖ వైపు వస్తున్నాయని చెప్పారు. విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభమైనట్లు వెల్లడించారు. అలానే తిరుపతిని కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ప్రాజెక్టులు వేగంగా పూర్తవాలని, కూటమి నేతలు ఎల్లప్పుడూ క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన చేయాలన్నారు. అలా చేయగలిగితేనే అసలు ప్రాజెక్టుల పురోగతి స్పష్టంగా తెలుస్తుందని వివరించారు.ప్రస్తుతం సేవారంగం ద్వారా రాష్ట్రానికి 6.3 శాతం మాత్రమే ఆదాయం వస్తోందని, దీన్ని విస్తరిస్తే రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు మెరుగవుతా యని అభిప్రాయపడ్డారు. ఉద్యోగావకాశాలు, పెట్టుబడులు పెరగాలంటే సేవారంగ అభివృద్ధి కీలకమని చెప్పారు. అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్లే విధంగా పాలన కొనసాగిస్తామని తెలిపారు. తలసరి ఆదాయంలో విశాఖ ముందుండగా, శ్రీకాకుళం వెనుకబడిందని గుర్తించారు. ప్రతి ఏడాది తలసరి ఆదాయాన్ని బెంచ్‌మార్క్ చేసుకుని సమీక్షిస్తామని వెల్లడించారు.
టెక్నాలజీ భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. "టెక్నాలజీ అనేది గేమ్ ఛేంజర్. రానున్న కాలంలో యుద్ధాలు కూడా డ్రోన్లతోనే జరగనున్నాయి," అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. టెక్ ఆధారిత పాలనకు ప్రాధాన్యతనిస్తూ డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను పెంపొందించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో అన్నప్రసాదం సేవలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే 21 దేవాలయాల్లో ఈ సేవలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఇది మతపరంగా మాత్రమే కాక, సామాజిక సేవగా కూడా చూస్తున్నామని చెప్పారు.ఇక మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని చెప్పారు. జూలై నెలలో "తల్లికి వందనం" పథకాన్ని అమలు చేస్తామన్నారు. అలాగే ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సుసదుపాయం అందుబాటులోకి వస్తుందని ప్రకటించారు.

# అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎమ్మెల్యేలకు ఆఫీసులు

**(1వపేజీ తరువాయి)**నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలకు ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయం లేదని...ఇప్పుడు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ఏర్పాటుతో ఆ లోటు తీరిందన్నారు. కార్యాలయం ఏర్పాటుతో పాటు 9 మందితో టీమ్ కూడా ఇస్తున్నామని, ఇక విజన్ అమలును తర్వాత స్థాయికి తీసుకువెళ్లాల్సింది మీరేనని ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, అధికారులకు తెలిపారు. ఎమ్మెల్యేలకు ఇది ఒకమంచి అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజల్ని భాగస్వాముల్ని చేయాల్సిందిగా సీఎం సూచించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 అమలుపై వారితో చర్చించారు. జిల్లా, నియోజకవర్గంలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలు పూర్తిస్థాయిలో పనిచేస్తాయన్నారు. నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్‌కు ఎమ్మెల్యే అధ్యక్షుడిగా ఉంటారని, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ కార్యనిర్వహణ ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తారన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, మున్సిపాలిటీ / నగర పంచాయతీ ఛైర్మన్, ఆర్డీఓ/సబ్ కలెక్టర్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సభ్యులుగా ఉంటారన్నారు. నియోజకవర్గ కేంద్రానికి చెందిన ఎంపీడీవో కన్వీనర్‌గా వ్యవహరిస్తారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 'వికసిత్ భారత్-2047కు అనుబంధంగా రాష్ట్రంలో 'స్వర్ణాంధ్ర-2047' విజన్ రూపొందించుకున్నట్లు సీఎం తెలిపారు. 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఇటీవల మారిందని, రెండేళ్లలో 3వ స్థానం చేరుకుంటామని తెలిపారు. పేదరికం లేని సమాజం, ఉద్యోగ కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయ సాంకేతికత, అంతర్జాతీయ స్థాయి లాజిస్టిక్స్, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు-బ్రాండింగ్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్..ఇలా 10 ప్రధాన సూత్రాలతో కార్యాచరణ నిర్దేశించుకున్నట్లు సీఎం తెలిపారు.'వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 400కి పైగా ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని, వచ్చే 2 నెలల్లో మొత్తం ప్రభుత్వ సేవల్ని మన మిత్రతో పొందవచ్చన్నా రు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, సచివాలయ స్థాయిల్లో విజన్ అమలు ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ' రాష్ట్రంగా ఉండాలనేది అంతిమ లక్ష్యమన్నారు. రాష్ట్రంతో పాటు 26 జిల్లాలకు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు సిద్ధం చేశామని, విజన్ యాక్షన్ ప్లాన్ పర్యవేక్షణ, అమలుకు ప్లానింగ్ విభాగం, జీఏడీ, ఐటీఈ సీ, ఆర్టీజీఎస్, గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, ఫైనాన్స్, ఐపీఆర్, సీఎంఓ కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు.

# టీడీపీకి సీనియర్ నేత గుడ్ బై

**(1వపేజీ తరువాయి)**రాజీనామా ఇప్పుడు సంచలనంగా మారుతోంది. ఇదే సమయంలో ఆ నేత తదుపరి అడుగులు ఆసక్తి కరంగా మారుతున్నాయి.
**సుగవాసి రాజీనామా..**టీడీపీకి సీనియర్ నేత.. రాజంపేట ముఖ్యనేత సుగవాసి బాలసుబ్రమణ్యం రాజీనామా చేసారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను పార్టీ అధినేత చంద్రబాబుకు పంపారు. పార్టీలో అనేక హోదాల్లో .. పలు మార్లు ఎన్నికల్లో పోటీ చేసిన సుగవాసి రాజీనామా పార్టీలో సంచలనంగా మారింది. కొంత కాలంగా పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో మనస్థాపానికి గురైన సుగవాసి రాజీనామా కు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 2024 ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా రాజంపేట నుంచి పోటీ చేసిన సుగవాసి వైసీపీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి చేతిలో పరాజయం పాలయ్యారు. ఆ తరువాత నియోజకవర్గంలో.. జిల్లాలో మారుతున్న సమీకరణాల కారణంగా పార్టీ కార్యక్రమాలకు సుగవాసి దూరంగా ఉంటున్నారు.
ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాలో పర్యటన సమయంలోనూ సుగవాసి హాజరు దూరంగానే ఉంటు న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుగవాసి పార్టీ సభల్లోనూ కీలక వ్యాఖ్య లు చేసారు. సొంత పార్టీకే చెందిన కీలక నాయకులపై శివాలెత్తిపోయారు. రాజంపేట నియోజక వర్గంలో జరుగుతున్న ప్రభుత్వ అధికారులు ఎవరూ రాకుండా.. కడప జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ భయపెట్టి అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులతో కలిసి గత ఎన్నికల్లో తన ఓటమికి కుట్ర చేశారని వాపోయారు. ఎవరైతే ఎన్నికల్లో మోసం చేశారో వారి వివరాలు పార్టీ అధినాయకత్వం వద్ద ఉన్నాయని చెప్పుకొచ్చారు. నాలుగు దశాబ్దాల కాలంగా పార్టీలో పని చేసిన సుగవాసి.. నియోజకవర్గంలో పరిస్థితులు వివరించినా వారి పైన చర్యలు తీసుకోకపోవటం మనస్థాపానికి గురైనట్లు తెలుస్తోంది.
అదే విధంగా ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రి అవినీతికి పాల్పడుతున్నాడని విమర్శలు చేశారు. నియోజకవర్గంలో ఇసుక దందాకు పాల్పడుతున్నారని పలు సందర్భాల్లో ఆరోపించారు. దీంతో, ఏడాది కాలం వారి పైన చర్యల కోసం వేచి చూసిన సుగవాసి.. ఇప్పుడు రాజీనామా లేఖలో తన నిర్ణయాన్ని వెల్లడించారు. ప్రజలు, సన్నిహితుల సూచనలు, మనోభావాలను, అభిప్రాయాలను గౌరవిస్తూ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు స్పష్టం చేసారు. ఇప్పుడు సుగవాసి రాజీనామా తరువాత పార్టీ ఏ విధంగా స్పందిస్తుందనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# టెక్నికల్ కమిటీ నివేదిక మేరకే

**(1వపేజీ తరువాయి)**ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. తెలంగాణ ప్రాంతంలో నీటి సమస్య పరిష్కారానికి వీలుగా ప్రభుత్వం కేబినెట్ ఆమోదంతో నిర్ణయాలు తీసుకుందని కమిషన్‌కు హరీష్ వివరించారు. కాళేశ్వరం కమిషన్ ముందు హాజరైన మాజీ మంత్రి హరీష్ కీలక అంశాలు వెల్లడించారు. తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన సమయంలో ఆనాడు మహారాష్ట్రలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అభ్యంతరాలు చెప్పిందని, ఆ సమయంలో మహారాష్ట్రలోనూ, తెలంగాణలోనూ, సెంట్రల్‌లో కూడా కాంగ్రెస్ సర్కారే ఉందన్నారు. కానీ అంతరాష్ట్ర ఒప్పందాలు కుదుర్చుకోవడంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. దాంతో తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్రానికి నీళ్లు రావాడం కోసం ప్రాజెక్ట్ నిర్మాణానికి మహారాష్ట్ర అభ్యంతరాలు చెప్పడంతో ముందుకు వెళ్లే సాధ్యం కాని పరిస్థితుల్లో పెండింగ్‌లో ఉన్న ప్రాణహిత ప్రాజెక్ట్‌పై నిర్ణయం కోసం కమిటీని ఏర్పాటు చేసినట్లు కమిషన్‌కు తెలిపారు. కాగా, ఆ ప్రాంతంలో ప్రాజెక్ట్ సాధ్యం కాదని కమిటీ నివేదిక ఇచ్చిందని, అలాగే నీటి లభ్యత లేదని సీడబ్ల్యూసీ కూడా నివేదిక ఇచ్చిందని, అలాగే ఎక్స్‌పర్ట్ కమిటీ కూడా కీలకమైన ఆదేశాలు ఇచ్చిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆ స్థలాన్ని మార్చి తుమ్మడి హట్టి నుంచి మేడిగడ్డకు మార్చాలని... మూడు బ్యారేజీలు నిర్మించాలని టెక్నికల్ కమిటీ ఇచ్చిన నివేదిక మేరకే ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని చెప్పారు. మంత్రుల సబ్ కమిటీ ఏర్పాటు తో పాటుగా పలు అంశాల పైన కమిషన్ ప్రశ్నలు సంధించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి తుమ్మిడి హట్టి నుంచి మేడిగడ్డకు మార్చా ని హరీష్ చెప్పినట్లు సమాచారం. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే... రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని సీడబ్ల్యూసీ చెప్పినట్లు వివరించారు. సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచామని చెప్పారు. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదని హరీష్ వెల్లడించారు. మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు, అధికారులు అనేక సార్లు భేటీ అయినట్లు వివరించారు. వ్యాప్కోస్ నివేదికల ఆధారంగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించామని చెప్పారు. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు కూడా రిపోర్టులు ఇచ్చారని పేర్కొన్నారు. లొకేషన్ మార్పు అంశం పూర్తిగా టెక్నికల్, టెక్నికల్ రిపోర్టులు ఆధారంగా మార్పు జరిగిందన్నారు. బ్యారేజీలు, ప్రాజెక్టుల లొకేషన్స్ మారడం ఇప్పుడు కొత్తేమీ కాదు. గతంలో నాగార్జున సాగర్, కాంతనపల్లి లాంటి ప్రాజెక్టులు లొకేషన్‌లు మారాయని హరీష్ చెప్పినట్లు సమాచారం.

# బస్‌పాస్ రేట్లను పెంచిన

**(1వపేజీ తరువాయి)**పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆర్డినరీ పాస్ ధర రూ. 1,150 నుంచి రూ.1,400లకు పెరిగింది. మెట్రో ఎక్స్ ప్రెస్ పాస్ రేటు ధర రూ. 1,300 నుంచి రూ. 1,600లకు పెరిగింది. పెరిగిన ధరలు ఈరోజు నుంచే అమల్లోకి రానున్నట్లు టీజీఎస్ఆర్టీసీ స్పష్టం చేసింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కొనసాగుతోంది. ఈ పథకం అమల్లోకి వచ్చినప్పటికీ నుంచి 70 శాతానికి పైగా మహిళలు సిటీ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నట్లు సమాచారం. గ్రేటర్ పరిధిలో 105 శాతం ఆక్యుపెన్సీ పెరిగినట్లు గణాంకాలు వివరిస్తున్నాయి. రోజుకు సుమారు 14.70 లక్షల మంది మహిళలు ఉచిత బస్సుల్లో జర్నీ చేస్తున్నట్లు సమాచారం.

# ప్రభాకర్ రావుపై ప్రశ్నల వర్షం

**(1వపేజీ తరువాయి)**పోలీస్‌స్టేషన్ విచారణ జరుగుతోంది. పోలీసులు అడిగిన ప్రశ్నలకు ప్రభాకర్ రావు స్పందిస్తున్నారా, ఏ మేరకు సమాధానాలు ఇచ్చారో తెలియాల్సి ఉంది.
ఇప్పుటి వరకు సంధించిన ప్రశ్నలివే

1. ఫోన్ ట్యాపింగ్ కేసులో మీరు చెప్పాలనుకుంటున్నారు ?
2. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయిన వెంటనే మీరు విదేశాలకు ఎందుకు వెళ్లిపోయారు ?
3. కేసు నమోదు అయిందనే సమాచారంతోనే విదేశాలకు పారిపోయారా ?4. మీరు రాజీనామా చేసిన రోజు హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేశారు?
5. ప్రణీత్ రావు మీ ఆదేశాలతోనే హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేసినట్లు చెప్పాడు ? మా దగ్గర స్టేట్‌మెంట్ ఉంది మీరేమంటారు ?
6. స్పెషల్ ఆపరేషన్ టార్గెట్ టీమ్‌ను ఎవరు చెపితే ఏర్పాటు చేశారు ?
7. ఈ టీమ్ ఏర్పాటు గత ప్రభుత్వ పెద్దల ఆదేశాలతోనే ఏర్పాటు చేశారా ?
8. 4 వేలకు పైగా ఫోన్‌లు ట్యాపింగ్ చేసినట్లు ఆధారాలు ఉన్నాయి.. ఈ నెంబర్లు ఎవరు ఇచ్చారు ?

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ మంగళవారం 10 జూన్ 2025



## మస్క్‌పై కోర్టులో కేసు వేయనున్న ట్రంప్?



న్యూఢిల్లీ-నవభూమి: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెక్ అంత్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్ మధ్య వివాదానికి ఇది ప్రారంభం మాత్రమేనని న్యూనేషన్ టీవీ జర్నలిస్టు క్రిస్ కూమో తాజాగా పేర్కొన్నారు. మస్క్‌పై ట్రంప్ పరువు నష్టం దావా వేసే అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. లైంగిక నేరస్థుడు జెఫ్రీ ఎప్‌స్టైన్ కేసుకు ట్రంప్ పేరును ముడిపెట్టిన మస్క్ చేయకూడని తప్పు చేశారని అభిప్రాయపడ్డారు. ఈ వివాదం చివరకు కోర్టుకు చేరుతుందని అంచనా వేశారు. ఇప్పటివరకూ మస్క్, ట్రంప్ మధ్య జరిగినదంతా అసలు వివాదమే కాదని కూమో అన్నారు. అసలు కథ ముందు ఉందని అన్నారు. పరువు నష్టం దావా అనేది ట్రంప్ చేతుల్లోని అత్యంత శక్తిమంతమైన ఆయుధమని అన్నారు. ఈ వివాదం ఎంతలా ముదురుతుందో జనాలు ఊహించలేకపోతున్నారని కూడా అన్నారు. మస్క్ పనులు మూర?ంగా ఉన్నాయని, చివరకు ఆయన భారీ మూల్యం చెల్లించుకోవచ్చని కూమో అభిప్రాయపడ్డారు. ఇప్పటికే మస్క్ సంస్థల ఉత్పత్తులకు డిమాండ్ భారీగా పడిపోయిందని, ప్రభుత్వ వర్గాల్లో మస్క్ ఇన్‌ఫ్లుయెన్స్ కూడా తగ్గిందని అన్నారు. ట్రంప్ మద్దతుదారులు మస్క్‌కు దూరమయ్యారని తెలిపారు. టెస్లా, స్పేస్ ఎక్స్, స్టార్‌లింక్ సంస్థల ప్రభుత్వ కాంట్రాక్టులు కూడా రిస్క్‌లో పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో దేశాధ్యక్షుడిపై బహిరంగ విమర్శలకు దిగడం సబబు కాదని అన్నారు. ట్రంప్ ఇప్పటికే ఓసారి పరువు నష్టం దావా వేసిన విషయాన్ని గుర్తు చేశారు. మస్క్‌పై కూడా ఇదే ఆయుధాన్ని ప్రయోగిస్తారని అన్నారు.

## మళ్ళీ డిటెన్షన్ 'గుదిబండే'!

ఐదు, ఎనిమిది తరగతులకు మళ్ళీ 'డిటెన్షన్' విధానం తీసుకురావాలనే కేంద్ర ప్రభుత్వ ఆలోచన... భారత పార్లమెంటు చేసిన విద్యాహక్కు చట్టం%–%2009కి పూర్తి విరుద్ధమయిన చర్య! ఈ చట్టంలోని కీలకమైన వయస్సు ఆధారిత తరగతి అన్న ప్రాథమిక సూత్రానికి, విద్యాహక్కుకు సైతం ఈ నిర్ణయం పూర్తి విరుద్ధం. అంతేకాదు బడుగు–బలహీన వర్గాల విద్యాభివృద్ధికి ఇది గుదిబండ.

పాఠశాలను అందుబాటులో ఉంచి నాణ్యమైన ఉచిత విద్య అందించాల్సిన బాధ్యత, వయస్సుకు అనుగుణంగా తగిన సామర్థ్యాలు విద్యార్థికి నేర్పాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అయితే విద్యా బాధ్యతల నుండి మన పాలకులు క్రమంగా వైదొలగుతూ వచ్చారు. విద్య పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు విద్యా వ్యవస్థను పరోక్షంగా ప్రోత్సహిస్తూ వచ్చారు. ప్రతి విద్యార్థికీ హక్కుగా ఉచితంగా అందవలసిన విద్యను మార్కెట్‌లో సరుకులాగా మార్చివేశారు. ప్రైవేటు పాఠశాలల నియంత్రణ గాలికొదిలేసి... ప్రత్యామ్నాయం పేరుతో, ప్రత్యేక పాఠశాలల పేరుతో పలు రకాల గురుకులాలను ఉనికిలోకి తెచ్చారు. గురుకులాల మూలంగా అప్పటివరకు ఉన్న ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ కుప్పకూలింది. వాటిలో నమోదు శాతం తగ్గిపోయింది. ప్రభుత్వ విద్యారంగంపై ప్రభుత్వాలు చూపుతున్న సవతి తల్లి ప్రేమ మూలంగానే విద్యాప్రమాణాలు పడిపోతున్నాయి. ఈ వాస్తవాన్ని మరుగుపరిచి కేవలం 'నిరంతర సమగ్ర మూల్యాంకనం (సిసిఇ)' ప్రక్రియను తప్పుపట్టి, తిరిగి తుప్పుపట్టిన పాత 'డిటెన్షన్' విధానం ప్రవేశపెట్టడం 'కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయిన' విధంగా ఉంటుంది. ఈ విధానం విద్యాహక్కు చట్టంలోని వయస్సు ఆధారిత తరగతికి మంగళం పాడడమే! మళ్ళీ డ్రాపవుట్స్ పెంచి, బడుగు%–%బలహీన వర్గాలకు విద్యాహక్కును నిరాకరించడమే అవుతుంది.

డిటెన్షన్ ప్రతిపాదనకు విద్యా సామర్థ్యాలు తరుగుదల సాకుగా చూపుతున్న పాలకులు, విద్యాహక్కు చట్టం చూపించిన సామర్థ్యం పెంపుదల సూచనలైన 1) ఉపాధ్యాయులకు చట్టంపైన, మారిన విద్యావిధానంపైన సమగ్ర శిక్షణ ఇవ్వలేదు. ఉపాధ్యాయ విద్యలో అందుకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేయలేదు. 2) వయస్సుకు తగ్గ తరగతి సామర్థ్యాలు పొందడానికి అవసరమైన వ్యవస్థలను నిర్మించడంలో, అందుకు తగ్గ సౌకర్యాలను కల్పించడంలో విఫలమైన పాలకులు, 'ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్లు' పరీక్షా విధానం మార్చాలనడం అర్థరహితం.

తిరిగి డిటెన్షన్ విధానం ప్రవేశపెట్టడం అంటే సాంప్రదాయ పరీక్ష విధానానికి ప్రాణప్రతిష్ఠ చేయడమే. అశాస్త్రీయత వైపు అడుగులు వేయడమే. పాఠశాలల్లో డ్రాపవుట్స్ పెంచడం ద్వారా ఆశ్రిత పెట్టుబడిదారుల అవసరాలు తీర్చే చౌక ధర కార్మికులను ఉత్పత్తి చేసే కర్మాగారంగా మళ్ళీ ప్రభుత్వ పాఠశాలలను మార్చడమే. కార్పొరేట్ వ్యవసాయానికి చౌకధరకు వ్యవసాయ కార్మికులను అందించడమే. అంతేకాదు, బడుగు–బలహీన వర్గాలకు ఇచ్చే రిజర్వేషన్ ప్రక్రియకు సైతం గండికొట్టే ఆలోచన డిటెన్షన్ విధానం వెనుక దాగివుంది. కాబట్టి ఎన్నో ఏళ్ళుగా పోరాడి సాధించుకున్న విద్యాహక్కు చట్టం స్ఫూర్తిని, దాని ఆధారంగా రూపొందించుకున్న 'నిరంతర సమగ్ర మూల్యాంకనం' ప్రక్రియను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. డిటెన్షన్ ప్రవేశపెట్టడం అంటే పరోక్షంగా విద్యాహక్కు చట్టానికి తూట్లు పెట్టడమే. అంతిమంగా చట్టం దానికదే నిర్వీర్యం అయ్యేలా చేయడం అవుతుంది. పాలకులు తమ వైఫల్యాలు కప్పిపుచ్చుకోవడానికి తెస్తున్న డిటెన్షన్ కుసంస్కరణను వ్యతిరేకించి, విద్యాహక్కు చట్టం–2009ని కాపాడుకోవాల్సిన కర్తవ్యం మన అందరిపై ఉంది.

# బెజవాడ అభివృద్ధికి ఆద్యుడు



ఆనాటి బెజవాడ నగరంలో ఆది వైద్యుడు డా. తెన్నేటి వెంకట శేషాచలపతి రావు. మురికివాడల్లో మెరుగైన వైద్యం, చీకటి గుడిసెల్లో నిండు వెలుగులు, మండు వేసవిలో మంచినీళ్ళు, నగర ప్రజలకు తొలి ఆర్టీసీ బస్సు సౌకర్యం, మురికి వాడల సుందరీకరణ, పారిశుధ్య కార్మికుల పిల్లలకు ఉచిత విద్యాబోధన, నిరుపేద మహిళలకు జీవనోపాధి, ఇంకా అనేకానేక స్వీయ ప్రణాళికా సంస్కరణలతో బెజవాడ ప్రజల ఆత్మబంధువుగా రాజకీయ దురంధరుడుగా, ప్రజాసేవలో తనదైన ముద్ర వేసిన ఉదాత్తుడు డా. టి.వి.ఎస్. చలపతి రావు. పరవళ్ళు తొక్కుతూ బిలబిల పారే కృష్ణమ్మ ఒడ్డున ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ సాక్షిగా ఆయన జీవితం, నాయకత్వం నాటి బెజవాడ, నేటి విజయవాడ నగర చరిత్రలో సుస్థిరంగా లిఖించబడిన ఓ సువర్ణాధ్యాయం. బెజవాడ మునిసిపల్ కౌన్సిలర్‌గా, ఛైర్మన్‌గా, ఆ పై రెండు పర్యాయాలు ఎం.ఎల్.ఏ.గా ఎన్నో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి కార్మిక, కర్షక సంఘాలకు, వైద్యుల సంఘాలకు, విద్యుత్తు, పోస్టల్ సంఘాలకు నాయకత్వం వహించిన అజాతశత్రువు, బీదల అప్పుడు డా.టి.వి.ఎస్ చలపతి రావు. కమ్యూనిస్ట్ పార్టీకి కంచుకోటగా ఉన్న బెజవాడలో రెండు పర్యాయాలు అంటే 1962 నుండి 1972 వరకు శాసనసభ్యుడిగా ఎన్నికైన తొలి కాంగ్రెస్ నాయకుడు డా.చలపతి రావు.

కృష్ణా జిల్లా తెన్నేరు గ్రామంలో బ్రాహ్మణ కుటుంబంలో 1911లో ఆయన జన్మించారు. ఆచార వ్యవహారాలతో పాటు నరనరానా దేశభక్తిని అలవర్చుకున్న యువకుడు డా. టి.వి.ఎస్. ఎంతో ఇష్టంగా పట్టుదలతో వైద్యవిద్యను అభ్యసించి అప్పటి మద్రాసు పాలిత ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా 1936 లోనే సొంతంగా రోగనిర్ధారణ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసి నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించి గొప్ప పేరు గడించారు. ఓ ప్రక్కన వైద్యవృత్తిని చేస్తూనే అనేకానేక సమస్యలతో ఉన్న బెజవాడ ప్రజలకు సేవలందించేందుకు చలపతిరావు నడుం బిగించారు. 1939 లో బ్రిటీష్ వారి పరిపాలనలో బహు బలీయంగా ఉన్న జస్టిస్ పార్టీకి దీటైన పోటీ ఇచ్చి అనూహ్యంగా మునిసిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. ప్రణాళికాబద్ధమైన పనితీరుతో తన వార్డు అభివృద్ధికి ఎంతో కృషి చేసి సఫలీకృతులయ్యారు. ప్రజాపాలన పట్ల ఆయనకు ఉన్న విశేష పరిజ్ఞానం, రాజకీయ చతురతను గుర్తించి 1947లో అందరి మద్దతుతో బెజవాడ మున్సిపల్ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్వతంత్ర భారతావనిలో ఏకగ్రీవంగా ఎన్నికైన తొట్టతొలి మునిసిపల్ ఛైర్మన్ డా. టి.వి.ఎస్. చలపతిరావు.

పున్నమ్మతోటలో ఆల్ ఇండియా రేడియో కేంద్రం ఏర్పాటు, గన్నవరం విమానాశ్రయానికి శ్రీకారం చుట్టడం ఆయనే ఆధ్వర్యంలోనే జరిగాయి. ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానం ఆయన హయాంలోనే ఏర్పాటు చేశారు. మురికివాడల్లో నివసించే నిరుపేదలకు శాశ్వత గృహాలు ఏర్పాటు చేశారు. గాంధీనగర్లో మునిసిపాలిటీ ఉద్యోగులకు ఉచితంగా ఇళ్ల స్థలాన్ని కేటాయించారు. ఫార్మా రంగంలోనే పేరున్న సిరీస్ ఫార్మసూటికెల్స్ సంస్థ విజయవాడలో ఫ్యాక్టరీ పెట్టడానికి ముందుకొచ్చిన జి.ఎస్.రాజుకు అన్ని అనుమతులు ఇచ్చి ప్రోత్సహించారు. 1952%–%53 మధ్య కాలంలో బెజవాడ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా నగరంలో భూగర్భ మురికినీటి పారుదల సౌకర్యం కావాలని దానికి సంబంధించిన ప్రణాళికను డా. తెన్నేటి తయారు చేసి అప్పటి అవిభక్త మద్రాస్ రాష్ట్ర ముఖ్యమంత్రి సి.రాజగోపాలాచారికి పంపగా, ఆయన వెంటనే ఆమోదించి కావాల్సిన నిధులను మంజూరు చేశారు. ఇదే కాలంలో ఆయన మున్సిపల్ ఛైర్మన్‌గా, చాంబర్ సెక్రటరీగా చేపట్టిన అభివృద్ధికి, స్థానిక సంస్థల పరిపాలనా దక్షతకు, నగర నిర్మాణానికి అద్భుతమైన ప్రణాళికలను రూపొందించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ఛాంబర్ ఆఫ్ మున్సిపల్ ఛైర్మన్ గౌరవ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు చేపట్టారు. ఆయన అందించిన సేవలకు, స్థానిక సంస్థల స్వపరిపాలన తీరుని గుర్తించిన అమెరికా ప్రభుత్వం డా.టి.వి.ఎస్‌ను అక్కడ స్థానిక సంస్థల స్వపరిపాలన విధానాన్ని అధ్యయనం చేయవలసిందిగా ప్రత్యేకంగా డెట్రాయిట్‌కి ఆహ్వానించింది. వైద్యం, రాజకీయం, ఆధ్యాత్మిక, ధార్మిక, సాహిత్యం, క్రీడలు, రచనావ్యాసంగాలపై ఎంతో మక్కువ ఇలా అన్నింటిని సమపాళ్లలో స్వాగతించేవారు. ఆ అభిరుచితోనే డా. చలపతిరావు 'ప్రజాసేవ' అనే రాజకీయ వారపత్రిక, తెలుగులో 'మున్సిపల్ సమాచార్' ఇంగ్లీష్‌లో 'మద్రాస్ మునిసిపాలిటీ' అనే త్రైమాసిక పత్రికను ప్రారంభించి వాటికి సంపాదకత్వం వహించారు. ఎంతో ఇష్టపడి చదువుకున్న వైద్యవిద్యతో వేలాదిమందికి ఆయన ఉదారంగా మెరుగైన వైద్యసేవలు అందించారు. 1937లో మొట్టమొదటి ప్రైవేటు ఆసుపత్రి డా. టి.వి.ఎస్ క్లినిక్‌ని, ఆధునిక డయాగ్నస్టిక్ లేబరేటరీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఎక్స్‌రే, డీప్ ఎక్స్‌రే, ఈ.సి.జి, ఐ.సి.సి.యు, టి.ఎం.టి వంటి సదుపాయాలు కల్పించడంతో పాటు క్యాన్సర్‌కి చికిత్స కూడా చేసేవారు చలపతిరావు. ఐ.ఎం.ఏ. విజయవాడ శాఖ ప్రెసిడెంట్‌గా, బెజవాడ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా వైద్యరంగానికి ఎన్నో సేవలందించారు. 1964%–%67 వరకూ శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా, 1967%–%70 వరకూ తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులుగా స్వామివారి సేవల్లో కొనసాగి, టీటీడీ తలపెట్టిన హిందూ ధర్మ ప్రచార సంస్థ ఏర్పాటుకు విశేష కృషి చేశారు. కంచి పరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి వారి దివ్య హస్తాలతో ఆ సంస్థను ప్రారంభించారు. ఆ సమయంలో ఋషీకేశ్‌లో టీటీడీ వారి వసతి గృహాన్ని ప్రారంభించారు. విజయవాడలో అయ్యప్ప స్వామి దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి టీటీడీ నుంచి నిధులు మంజూరు చేయించారు. దాదాపు ఐదు దశాబ్దాల పాటు ప్రజాసేవలో గడిపి లక్షలాది మంది గుండెల్లో గుడికట్టుకుని ఓ దైవంగా ఆరాధించబడిన నిరాడంబర జీవి, బహుముఖ ప్రజ్ఞాశాలి, వైద్యుడు, ప్రజానాయకుడు డా.తెన్నేటి వేంకట శేషాచలపతిరావు. అనేక మంది అగ్రనాయకులు డా. టి.వి.ఎస్ పట్ల అమిత గౌరవాదరాలు చూపేవారు. ఆయన్ను 'రాజర్షి'గా కొనియాడేవారు. ఆయనకు నివాళులు అర్పించిన వారిలో జ్ఞానీ జైల్ సింగ్, ఆర్. వెంకట్ రామన్, నీలం సంజీవరెడ్డి, పి.వి. నరసింహారావు, మన్మోహన్ సింగ్, కాసు బ్రహ్మానంద రెడ్డి, డా. మర్రి చెన్నారెడ్డి తదితర నాయకమణులు ఉన్నారు. అరవిందో తత్వవేత్త మంగేష్ వి.నాథకర్ణి, బి.కె నెహ్రూ, ఎల్.కె. ఝా, శ్రీ వెంకటేశ్వరన్, డా. సూరి భాగవంతం, డా.ఎన్. రామ్, జనరల్ కె.వి కృష్ణారావు, ఎం.వి. కామత్, జి.వి.జి కృష్ణమూర్తి, సి.సుబ్రమణ్యం తదితర ప్రముఖులు చలపతిరావు స్మారకోపన్యాసాలను వెలువరించారు. ఐ.ఎం.ఏ విజయవాడ శాఖ డా. టి.వి.ఎస్. చలపతిరావు పేరిట ఏర్పాటు చేసిన గోల్డ్ మెడల్‌ను అందుకున్నవారిలో, లోకనాయక్ డా. జయప్రకాష్ నారాయణ్, డా. కళ్యాణ్ రామం, డా. ఎం.కె.మణి మున్నగు ప్రముఖులు ఉన్నారు.

ఈ ఆగస్టు 5న డా. చలపతిరావు 45వ సంస్మరణ దినోత్సవం జరుగుతుంది. ఆ రోజున వారి స్మృతివనంలో హిందు, ముస్లిం, క్రీస్తు మత పెద్దల ప్రార్ధనలతో పాటు నగర ప్రముఖులు ఆయనకు నివాళులు అర్పిస్తారని డా.చలపతిరావు కుమారుడు ప్రముఖ వైద్యులు డా.టి.వి.ఎస్.శర్మ తెలియజేశారు.

# అంతరిక్షంలో భారత్ సరికొత్త అడుగు: ఆక్సియమ్ మిషన్ 4






అంతరిక్ష యానం అంటే మనకు అంతులేని ఆసక్తి కదూ? ఇప్పుడు, మనదేశం ఈ అంతరిక్ష రంగంలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించబోతోంది. ఇది కేవలం ఒక ప్రయోగం కాదు, ఒక కల, ఒక సాహసం. ఆక్సియమ్ మిషన్ 4 (ఎఎక్స్–4) పేరుతో జరగనున్న ఈ మిషన్, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) వైపు సాగే నాలుగో ప్రైవేట్ వ్యోమగాముల ప్రయాణం. ఇది వాణిజ్యపరమైన ముందడుగు మాత్రమే కాదు, ప్రపంచ దేశాల సహకారం, విజ్ఞాన పరిశోధనలు, మానవ సహిత అంతరిక్ష ప్రయాణాల భవిష్యత్తుకు భారతదేశం వేస్తున్న ఓ ధైర్యమైన అడుగు. ఆక్సియమ్ స్పేస్, స్పేస్ఎక్స్, నాసాల భాగస్వామ్యంతో జరుగుతున్న ఈ మిషన్, ప్రైవేట్ అంతరిక్ష ప్రయాణాలు సాధారణ ప్రజలకు కూడా అంతరిక్షాన్ని చేరువ చేస్తున్నాయని, ఈ కొత్త శకంలో భారతదేశం ఎలా తనదైన ముద్ర వేస్తుందో మనకు తెలియజేస్తుంది. చరిత్ర సాక్షిగా ఆకాశంలోకి... 2025, జూన్ 10, మంగళవారం ఉదయం 8:22 గంటలకు ఈస్టర్న్ టైమ్ (అంటే భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5:52 గంటలకు), నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్, ఫ్లోరిడాలోని లాంచ్ కాంప్లెక్స్ 39ఎ నుండి ఓ రాకెట్ నింగిలోకి దూసుకుపోనున్నది. ఈ ప్రయోగ వేదికకు ఓ సుదీర్ఘ చరిత్ర ఉంది తెలుసా? ఒకప్పుడు అపోలో మిషన్లను, స్పేస్ షటిల్ విమానాలను ఇక్కడి నుంచే పంపారు. ఇప్పుడు, అదే వేదికపై స్పేస్ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్‌పై క్రూ డ్రాగన్ సి213 వ్యోమనౌక మానవ సహిత అంతరిక్ష ప్రయాణంలో తదుపరి చరిత్రకు నాంది పలుకుతుంది. భూమి చుట్టూ 28 గంటల పాటు ప్రయాణించిన తర్వాత, జూన్ 11న ఈ క్యాప్సూల్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో అనుసంధానమవుతుంది. అక్కడికి చేరుకున్న తర్వాత, వ్యోమగాములు 14 రోజుల పాటు సూక్ష్మ గురుత్వాకర్షణలో ఎన్నో కీలకమైన పరిశోధనలు చేస్తారు. నలుగురిలో ఒక భారతీయుడు - మన శుభాన్షు శుక్లా: ఈ ఎఎక్స్–4 మిషన్‌లో నలుగురు వ్యోమగాములున్నారు. ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన వారు. వారిలో ఒకరు మన భారతీయ వ్యోమగామి కావడం మనకు గర్వకారణం. మిషన్‌కు నాయకత్వం వహిస్తున్నది పెగ్గీ విట్సన్. ఆమె నాసా మాజీ వ్యోమగామి, అంతరిక్షంలో అత్యంత అనుభవం ఉన్న అమెరికన్. కానీ మనందరి దృష్టి గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా పైనే. భారత వైమానిక దళానికి చెందిన ఈ విశిష్ట అధికారిని, ఇస్రో వారి మానవ సహిత అంతరిక్ష కార్యక్రమం గగన్‌యాన్‌లో భాగంగా వ్యోమగామిగా ఎంపిక చేశారు. మీకు తెలుసా? ఆయన ఐఎస్ఎస్ ని సందర్శించే మొదటి భారతీయుడు కానున్నారు. 1984లో రాకేష్ శర్మ చారిత్రక ప్రయాణం తర్వాత అంతరిక్షంలోకి వెళ్లే రెండో భారతీయ జాతీయుడు కూడా ఈయనే. శుక్లా ప్రయాణం కేవలం ఓ గౌరవం మాత్రమే కాదు. వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమైనది. ఇది అంతరిక్షంలో వ్యోమగాములు ఎలా పనిచేయాలి, ఆరోగ్య పర్యవేక్షణ సుదీర్ఘ మిషన్ల కోసం ఎలాంటి ప్రోటోకాల్స్ పాటించాలి అనే విషయాలపై మనకు విలువైన అనుభవాన్ని అందిస్తుంది. భవిష్యత్‌లో ఇస్రో చేపట్టబోయే స్వదేశీ మిషన్లకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాగే, ప్రపంచ అంతరిక్ష రంగంలో మన స్థానాన్ని మరింత బలిష్టంగా మారుస్తుంది. ఈ మిషన్‌లో శుక్లాతో పాటు హంగేరీకి చెందిన టిబోర్ కాపు, పోలాండ్‌కు చెందిన స్లావోస్జ ఉజ్నాన్స్కి–విస్నివ్స్కీ కూడా ఉన్నారు. టిబోర్ కాపు 1980ల తర్వాత హంగేరీ నుండి అంతరిక్షంలోకి వెళుతున్న మొదటి ప్రభుత్వ మద్దతు గల వ్యోమగామి కాగా, స్లావోస్జ ఉజ్నాన్స్కి–విస్నివ్స్కీ దాదాపు ఐదు దశాబ్దాలలో అంతరిక్షంలోకి వెళ్ళిన మొదటి పోలిష్ జాతీయుడు. అంతరిక్షంలో పరిశోధనలు: భారతదేశపు ప్రత్యేక సహకారంఎఎక్స్–4 మిషన్ కేవలం వ్యోమగాములను పంపడం మాత్రమే కాదు. ఇది ఓ తేలియాడే ప్రయోగశాల లాంటిది! 60కి పైగా శాస్త్రీయ ప్రయోగాలు, సాంకేతిక ప్రదర్శనలు ఇక్కడ జరుగుతాయి. మానవ ఆరోగ్యం, జీవశాస్త్రం, పదార్థాల పరిశోధన, భూమి పర్యవేక్షణ, అంతరిక్షంలోనే వస్తువులను తయారు చేయడం వంటి అనేక రకాల ప్రయోగాలు ఇందులో ఉన్నాయి. ఇక భారతదేశం తరపున మన శుభాన్షు శుక్లా చేసే కృషి చాలా ప్రత్యేకమైనది. ఆయన అంతరిక్షంలో పోషకాహార ప్రయోగాలు నిర్వహిస్తారు. ఈ ప్రయోగాలను ఇస్రో, బయోటెక్నాలజీ విభాగం కలిసి నాసాతో భాగస్వామ్యం చేసుకుని అభివృద్ధి చేశాయి. ఏంటంటే, సూక్ష్మ గురుత్వాకర్షణలో మన భారతీయ ఆహార పదార్థాలైన మెంతి (ఫెనుగ్రీక్), మూంగ్ (పెసలు) వంటివి మొలకెత్తగలవా? అని పరీక్షిస్తారు. ఇది విజయవంతమైతే చంద్రుడు, అంగారకుడు, ఇంకా సుదూర అంతరిక్ష మిషన్ల కోసం మనం అంతరిక్షంలోనే ఆహారాన్ని పండించుకోవచ్చు. ఎంత అద్భుతం కదూ?

అంతేకాదు! శుక్లా నాసా చేసే ఐదు మానవ పరిశోధనా అధ్యయనాలలో కూడా పాల్గొంటారు. కండరాల నష్టం, మృదులాస్థి క్షీణత, జ్ఞాపకశక్తి మార్పులు, రోగనిరోధక వ్యవస్థ అనుకరణ, మెదడు రక్త ప్రవాహానికి సంబంధించిన విషయాలు ఇందులో ఉన్నాయి. ఇవన్నీ సుదీర్ఘ అంతరిక్ష ప్రయాణం మానవ శరీరంపై ఎలాంటి ప్రభావాలు చూపుతుందో తెలుసుకోవడానికి చాలా కీలకం.

**విజ్ఞాన సరిహద్దులు దాటుతూ**

ఈ మిషన్‌లో జరిగే విస్తృత పరిశోధనలు:

మానవ పరిశోధనలు: అంతరిక్షంలో కంప్యూటర్ స్క్రీన్‌లు చూస్తే ఎలాంటి ప్రభావాలు ఉంటాయి, మెదడు పనితీరు, రక్త ప్రవాహం, కీళ్ళు, కండరాలు ఎలా ప్రభావితమవుతాయి, జీర్ణవ్యవస్థలో మైక్రోబయోమ్‌లు ఎలా మారుతాయి, కండరాలు క్షీణించకుండా నివారించడానికి ఎలక్ట్రికల్ స్టిమ్యులేషన్ ఎలా పనిచేస్తుంది వంటివి పరిశీలిస్తారు.

జీవశాస్త్ర పరిశోధనలు: చిన్నపాటి శైవలాలు, బ్యాక్టీరియా మరియు పండుగల పెరుగుదల, రేడియేషన్ నిరోధకత, జన్యుశాస్త్రంపై దృష్టి సారించి అధ్యయనాలు చేస్తారు. స్టెమ్ సెల్స్ వృద్ధాప్యం, క్యాన్సర్ అభివృద్ధి, అంతరిక్షంలోనే "ఆన్–చిప్" ద్వారా ఔషధ పరీక్షలు వంటివి కూడా జరుగుతాయి. అంతరిక్షంలో వ్యవసాయం: మొక్కలు ఎలా మొలకెత్తుతాయి, మైక్రోగ్రీన్‌లు ఎలా పెరుగుతాయి వంటివి చూస్తారు. భవిష్యత్‌లో అంతరిక్షంలోనే మనం ఆహారాన్ని పండించుకునే వ్యవస్థలకు ఇది నాంది పలుకుతుంది.

**పదార్థ విజ్ఞానం భూమి పర్యవేక్షణ:**

స్పేస్ సూట్‌లలో వేడి ఎలా వెదజల్లబడుతుంది, కొత్త తరం పదార్థాలను పరీక్షించడం, పర్యావరణ పర్యవేక్షణ కోసం భూమిని పరిశీలించడం వంటివి జరుగుతాయి. ఈ ప్రయోగాలన్నీ భవిష్యత్‌లో మనం అంతరిక్షంలో స్థిరంగా జీవించడానికి, భూమికి అతీతమైన జీవశాస్త్రంపై మన అవగాహనను పెంచడానికి ఎంతో విలువైన సమాచారాన్ని అందిస్తాయి.

**మిషన్ తర్వాత వాణిజ్య అంతరిక్ష భవిష్యత్తు:**

ఎఎక్స్–4 అనేది కేవలం ఒక మిషన్ మాత్రమే కాదు. ఇది ఆక్సియమ్ స్పేస్ పెద్ద ప్రణాళికలో భాగం. ఈ దశాబ్దం చివరి నాటికి ఐఎస్ఎస్ స్థానంలో ప్రపంచంలోని మొట్టమొదటి వాణిజ్య అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించడమే వారి లక్ష్యం. ప్రైవేటు సంస్థలు, వివిధ దేశాల ప్రభుత్వాలు, అంతర్జాతీయ ఏజెన్సీలు కలిసి అంతరిక్షంలో ఎలా సహకరించుకోవచ్చో ఈ మిషన్ చూపిస్తుంది. మన భారతదేశానికి, ఈ మిషన్ ఒక వ్యూహాత్మక మలుపు. ఇది అంతరిక్ష రంగంలో ప్రభుత్వం మాత్రమే కాకుండా, ప్రైవేట్ సంస్థలు కూడా చురుగ్గా పాల్గొంటాయని సంకేతం. ఇది భారతదేశాన్ని ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో మరింత లోతుగా భాగం చేస్తుంది. అంతేకాకుండా, భవిష్యత్‌లో ఇస్రో చేపట్టబోయే మానవ సహిత అంతరిక్ష ప్రయాణాలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ఇది మరింత విశ్వసనీయతను, నమ్మకాన్ని పెంచుతుంది.


**అంతరిక్షంలో భారతదేశపు మెరుపులు:**

ఆక్సియమ్ మిషన్ 4 కేవలం వాణిజ్య అంతరిక్ష ప్రయాణానికి మాత్రమే కాకుండా, ఒక ప్రముఖ అంతరిక్ష శక్తిగా భారతదేశం ఎదుగుదలకు కూడా ఒక మైలురాయి. గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా అంతరిక్షంలోకి వెళ్ళడంతో, భారతదేశం ఇక కేవలం చూసేది మాత్రమే కాదు %–% అంతరిక్ష పరిశోధన భవిష్యత్తును రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ మిషన్ ఒక ధైర్యమైన కలను నొక్కి చెబుతుంది. విజ్ఞానం, దౌత్యం, ఆవిష్కరణలను అంతరిక్షంలో మిళితం చేస్తూ, మానవజాతిని భూమికి అతీతంగా నడిపించడంలో భారతదేశం కీలకం అవుతుంది.

జనక మోహన రావు దుంగ
ఫోన్: 8247045230

# మానవీయ మహేతిహాసం

భక్తి



రామకథను వాల్మీకి వినిపించి ఎన్ని వేల ఏళ్లు గడిచాయో! అది మొదలు, సీతారాములు భారతీయులకు ఆరాధ్య దంపతులయ్యారు. సర్వ పశు పక్షి జాతుల నుంచి విడివడి విశుద్ధం, విశిష్టం అయిన జీవనపథాన్ని ఏర్పర చుకుంది మానవజా తి. వారికి లభించిన వరం దాంపత్య జీవితం. ఆ జీవన రహస్యాన్ని వాల్మీకి మహర్షి తన రామాయణం నిండా నిక్షేపించాడు. లోక వ్యవహారాన్ని విస్పష్టం గా బోధించిన మహాకావ్యం రామాయ ణం. ఆదికవి వాల్మీకి నుంచి నేటి వరకు రమణీయమైన ఆ రామకథ పలు భాషల్లో, అనేక రీతుల్లో రూపుది ద్దుకొంది. భారతా వనిలోనే కాకుండా, ఈ సంస్కృతి ప్రసరించిన అన్యదేశాల్లోనూ ప్రశస్తి పొందింది. రామాయణం మానవజాతికి ధర్మ పద్ధతిని ఉపదేశిస్తుంది. అది వేదం వంటిది. పురాణాలు రామాయణాన్ని 'మిత్ర సమ్మితం'గా చెబుతాయి. కావ్యాలు నెచ్చెలిగా వర్ణిస్తాయి. లోకంలో రామాయణం ఒక ఇక్షు సాగరం. ఎక్కడ దోసిలిపట్టి తాగినా తియ్యదనమే! మానవజాతి తాపత్రయాలను పోగొట్టి, శరణాగతి తత్వానికి ప్రాధాన్యమిచ్చి, ఒక్కొక్క కాండలో ఒక్కో రసావిష్కరణ చేశాడు వాల్మీకి. మానవ విలువల్ని అన్వేషిస్తూ రాముడు పయనం సాగించాడు. తాను మానవుడైనందుకు గర్వించాడు. మనసా వాచా కర్మణా పరిపూర్ణ మానవుడిగా జీవించాడు. ప్రతి దేహంలోనూ రాముడు అంతర్యామి. ప్రతి అంతరంగంలోనూ ఆయన ఆనందధాముడు, ఆత్మారాముడు. 'రామ' శబ్దం రామణీయకానికి మారుపేరు. సీతాదేవి ధైర్య, కరుణా సమన్విత. మహోన్నత ప్రేమమూర్తి. కలవరపరచే కష్టాలు, అవరోధాలను జీవితం నిండా దర్శించింది. తన భర్త పట్ల అచంచల విశ్వాసం, అంకిత భావం గల నారీ శిరోమణి. ఆమె అంటే రావణుడికీ గౌరవభావమే. రామచంద్రుడి ఘనతను ఆమె పెంచింది. ఆయనను సంపూర్ణ మానవుణ్ని చేయడానికి తన జీవితాన్నంతా వెచ్చించింది. లక్ష్మణ భరత శత్రుఘ్నులు ఓంకారంలోని అకార ఉకార మకారాలనే బీజాక్షరాలకు రూపాలు. ఆ మూడూ చేరి 'ఓంకారం' అనే రామశబ్దం ఏర్పడింది. రాముడు శబ్ద బ్రహ్మం. లక్ష్మణుడు గొప్ప సేవకుడు. భరతుడు సత్యశీలుడు. శత్రుఘ్నుడు గుణవంతుడు. హనుమ శక్తి సంపన్నుడైన రామదూత, నీతివర్తనుడు. విశ్వ సోదరభావానికి, మానవ గౌరవానికి, సామాజిక సమన్వయానికి పునాది కుటుంబం అని రామాయణం గుర్తించింది. భిన్న సంస్కృతుల్ని అది దర్శించింది. వాటి మధ్య సమతూకం సాధించగలిగింది. అయోధ్య, కిష్కింధ, లంక- ఆ మూడు చోట్ల భిన్న పరిస్థితులున్నాయి. అక్కడ సంస్కృతీ సంపన్నులైన రామ సోదరులు, సుగ్రీవుడు, విభీషణుడు- వీరందరి మధ్యనా వాల్మీకి సమతుల్యత సాధించడాన్ని రామాయణం ప్రస్ఫుటీకరిస్తుంది. వేద సంస్కృతి ఒక్కటే కాదు- క్రూర దానవ సంస్కృతి, పక్షి సంస్కృతి వంటివీ రామాయణంలో ప్రతిబింబిస్తాయి. జటాయువు, సంపాతి వంటి విహంగాల్లో నిస్వార్థ సేవ, నిబద్ధత, త్యాగచింతన గోచరిస్తాయి. మానవజాతికి రామాయణం బహుముఖ సందేశమిస్తుంది. నిత్యసత్యాలతో ప్రకాశించే కావ్యమది. శాశ్వత విలువల్ని బోధించే మహేతిహాసంగా అది ఖ్యాతి గడించింది.

## 'సోనమ్ చాలా మంచిది.. అలాంటి పని చేయదు'



**ఇండోర్-నవభూమి:** మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్ కు చెందిన 29 ఏళ్ల రాజా రఘువంశీ తన భార్యతో కలిసి హనీమూన్‌కు వెళ్లి మేఘాలయ లో హత్యకు గురైన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. మే 23 నుంచి రాజా రఘువంశీ, సోనమ్ రఘువంశీ దంపతులు కనిపించకుండా పోవడం, జూన్ 2న ఓ లోతైన లోయలో రాజా రఘువంశీ మృతదేహం లభ్యం కావడం, జూన్ 9న సోనమ్ రఘువంశీ ప్రాణాలతో వచ్చి పోలీసులకు లొంగిపోవడం ఇప్పుడు చర్చనీయాంశాలయ్యాయి. సోనమ్ రఘువంశీయే కిరాయి హంతకులను పెట్టి రాజా రఘువంశీని హత్య చేయించి ఉంటుందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిందితుల్లో ఒకడైన రాజ్ కుశ్వాహ తన తండ్రి కంపెనీలో పనిచేసిన మాజీ ఉద్యోగి కావడంతో సోనమ్ పై అనుమానాలు బలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో సోనమ్ పుట్టింటి చుట్టుపక్కల ఇళ్ల వాసులు స్పందించారు. సోనమ్ చాలా మంచి అమ్మాయని చెబుతున్నారు. సోనమ్ అందరితో కలుపుగోలుగా ఉండేదని, అందరూ ఆమెను బిట్టీ అనే ముద్దుపేరుతో పిలుచుకునే వాళ్లమని తెలిపారు. బిట్టీ ఎంతో సంతోషంగా వివాహం చేసుకుందని, ఆమెను అనుమానించడానికి వారిది ఇష్టం లేని పెళ్లి కూడా కాదని వారు గుర్తుచేసుకున్నారు. ఆమె భర్తను హత్య చేసేంత చెడ్డ మనిషి కాదని అన్నారు. ఇందులో ఏదో జరిగిందని, పోలీసుల దర్యాప్తులో నిజాలు బయటికి వస్తాయని భావిస్తున్నామని చెప్పారు.

## భారత్‌లో కొత్త కరోనా కలకలం..!



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్‌లో మళ్లీ కరోనా కొత్త వేవ్ కనిపిస్తున్నది. రోజులు గడిచే కొద్ది కేసుల సంఖ్య పెరుగుతూ వస్తున్నది. ప్రస్తుతం కేసుల సంఖ్య 6,491 పెరిగింది. గత 24గంటల్లోనే 358 కొత్త పాజిటివ్ కేసులు రికార్డయ్యాయి. ఈ కేసుల పెరుగుదలకు ఒమిక్రాన్, దాని సబ్ వేరియంట్స్ ఎన్‌బీ1.8.1 కారణంగా తెలుస్తున్నది. తాజాగా ఎక్స్‌ఎఫ్‌జీ వేరియంట్ కేసులు నమోదవుతున్నాయి. ఇండియన్ సార్స్ కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం డేటా ప్రకారం.. దేశంలో ఈ వేరింట్ కేసులు 163 రికార్డయ్యాయి. మహారాష్ట్రలో అత్యధికంగా 89 కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత తమిళనాడు (16), కేరళ (15), గుజరాత్ (11), ఆంధ్రప్రదేశ్ (6), మధ్యప్రదేశ్ (6), పశ్చిమ బెంగాల్ (6) కేసులు వెలుగు చూశాయి.

ది లాన్సెట్ జర్నల్‌లో ప్రచురితమైన నివేదిక ప్రకారం.. రీకాంబినెంట్ ఎక్స్‌ఎఫ్‌జీ వేరియంట్‌లో నాలుగు కొత్త ఉత్పరివర్తనలు ఉన్నాయి. ఇవి వేగంగా వ్యాప్తి చెందడంతో పాటు ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. ఈ వేరియంట్‌ను మొదట కెనడాలో గుర్తించారు. అప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా వేగంగా వ్యాప్తి చెందింది. ఇంతకు ముందు ఈ వేరియంట్ కేసులో మే నెలలో 159 రికార్డయ్యాయి. అంతకుముందు ఏప్రిల్‌లో రెండు కేసులు నమోదయ్యాయి. ఇప్పటి వరకు జూన్‌లో రెండు నమూనాల్లో ఈ వేరియంట్ సోకినట్లుగా తేలింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సోమవారం విడుదల చేసిన డేటా ప్రకారం.. భారతదేశంలో యాక్టివ్ కోవిడ్ కేసుల సంఖ్య 6500 చేరుకుంది. ఈ క్రమంలో ఆరోగ్య నిపుణులు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని.. కరోనా నివారణపై శ్రద్ధ వహించాలని సూచిస్తున్నారు.

ఎక్స్‌ఎఫ్‌జీ వేరియంట్‌పై ప్రచురితమైన నివేదిక ప్రకారం.. ఈ వేరియంట్ 8.1.2 నుంచి పుట్టుకువచ్చింది. నాలుగు ప్రధాన స్పైక్ మ్యుటేషన్‌లను కలిగి ఉంది. ఈ ఉత్పరివర్తనలు వేగంగా అభివృద్ధి చెందుతున్న వేరియంట్లలో ఒకటి. ప్రస్తుతం ఈ వేరియంట్ ఓమిక్రాన్ ఇతర ఉప-వేరియంట్ల తరహాలోనే తీవ్రమైన, ఆందోళనకరమైంది ఏమీ కాదు. దీని ప్రభావం వేగంగా వ్యాపిస్తుండడంతో నివారణ, అప్రమత్తంగా ఉండడం ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. ఈ వేరియంట్‌పై చైనా నిపుణులు నిర్వహించిన అధ్యయనంలో ఇతర వేరియంట్లతో పాటు 8.1.1 వేరియంట్ కంటే మరింత తీవ్రమైన అంటువ్యాధి కావొచ్చనని పేర్కొంది. ఇది భవిష్యత్తులో కరోనా వేగంగా వ్యాప్తి చెందడానికి కారణం కావొచ్చునని.. ఈ క్రమంలో అప్రమత్తత అవసరమని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. భారత్, అమెరికా సహా ఇతర దేశాల్లోనూ ఈ వేరియంట్ కేసులు పెరుగుతున్నాయి. ఇతర వేరియంట్ల మాదిరిగానే తేలికపాటి లక్షణాలు కనిపిస్తాయని.. వృద్ధులు, కోమోర్బిడిటీతో బాధపడుతున్న వ్యక్తుల్లో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కలిగించే ప్రమాదం ఉంటుందని నిపుణులు గుర్తించారు.

## భయం వద్దు.. ప్రభుత్వం మీతో ఉంది.. కొవిడ్ విస్తృతిపై మమతాబెనర్జి



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో కరోనా మహమ్మారి చాపకింద నీరులా విస్తరిస్తోంది. క్రమంగా కేసుల సంఖ్య పెరుగుతూ ఇవాళ 6 వేలు దాటింది. దాంతో జనం ఆందోళన చెందుతున్నారు. పశ్చిమ బెంగాల్ లో కూడా కరోనా కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో బెంగాల్ ప్రజలకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీ అభయమిచ్చారు. కరోనా విస్తృతి నేపథ్యంలో సంబంధిత అన్ని విభాగాల అధికారులతో తాము సమావేశం నిర్వహించామని మమతాబెనర్జీ చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో మనమంతా అవగాహనతో, అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. కొవిడ్‌ను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం మీతో ఉన్నదని భరోసా ఇచ్చారు. ఆస్పత్రుల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, భయపడాల్సిన పనే లేదని మమతా బెనర్జీ చెప్పారు. కాగా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రంలో కరోనా కేసులు పెరుగుతున్నాయి. రోజురోజుకు యాక్టివ్ కేసులు పెరుగుతుండటంతో ఇవాళ దేశంలోని మొత్తం కేసుల సంఖ్య 6 వేలు దాటింది.

## భారతీయులపై నిషేధమని వార్తలు.. తోసిపుచ్చిన విదేశాంగ మంత్రిత్వశాఖ..!



**న్యూఢిల్లీ-నవభూమి:** హజ్‌యాత్ర కోసం సౌదీ అరేబియాకు వెళ్లే భారతీయులపై నిషేధం విధించారంటూ వస్తున్న వార్తలను విదేశాంగ మంత్రిత్వశాఖ తోసిపుచ్చింది. సౌదీ అరేబియా వెళ్లే భారతీయులపై ఎలాంటి నిషేధం లేదని మంత్రిత్వశాఖ వర్గాలు స్పష్టం చేశాయి. సౌదీ అరేబియా అలాంటి నోటిఫికేషన్ జారీ చేయలేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. గతంలోని సంప్రదాయం ప్రకారం.. హజ్ సమయంలో రద్దీని నివారించడానికి దేశం స్వల్పకాలిక వీసాలపై తాత్కాలిక నిషేధం విధించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. వాస్తవానికి, సౌదీ అరేబియా భారత్‌తో సహా అనేక దేశాలకు బ్లాక్ వర్క్ వీసాలను తాత్కాలికంగా నిలిపివేసిందని పలు నివేదికలు తెలిపాయి. హజ్‌యాత్ర సమయంలో రద్దీని నివారించడానికి స్వల్పకాలిక వీసాలపై పలు ఆంక్షలు విధించినప్పటికీ, యాత్ర ముగిశాఖ ఈ ఆంక్షలను సైతం తొలగించనున్నారు. హజ్ సందర్భంగా జూన్ జూన్ 30 వరకు సౌదీ అరేబియా 14 దేశాల వర్క్ వీసాలను రద్దు చేసిందని పలు నివేదికలు తెలిపాయి. ఈ దేశాల జాబితాలో భారత్‌తో పాటు బంగ్లాదేశ్, పాకిస్తాన్, అల్జీరియా, ఈజిప్ట్, ఇండోనేషియా, ఇరాక్, యెమెన్, మొరాకో, నైజీరియా, ఇథియోపియా, సూడాన్, ట్యునీషియా తదితర దేశాలున్నాయి. ఈ ఏడాది జరుగనున్న యాత్ర కోసం భారత్ నుంచి 1.75లక్షల మంది హజ్‌కు వెళ్లనున్నారు. ఈ సారి భారత్‌కు 1,75,025 మందికి అవకాశం కల్పించారు. ఈ ఏడాది జనవరి 13న ప్రధాన ఒప్పందంపై జెడ్డాలో భారత పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు, సౌదీ అరేబియా హజ్, ఉమ్రా మంత్రి డాక్టర్ తౌఫిక్ బిన్ ఫౌజాన్ అల్-రబియా సంతకం చేశారు. ముస్లింలు చాలా మంది జీవితంలో ఒకసారైనా హజ్ యాత్రకు వెళ్లాలని భావిస్తుంటారు. ఈ యాత్రలో అల్లాను క్షమాపణలు కోరుకుంటారు. అయితే, ద్రవ్యోల్బణం, ఆర్థిక సంక్షోభం, తీవ్రమైన వేడి, కఠినమైన నియమాల కారణంగా చాలా మంది హజ్ చేయలేకపోయారు.

# మంత్రికి రూ.5 వేలు లంచం ఇస్తూ



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రభుత్వం నియమించిన ఓ కమిటీలో స్థానం కోరుతూ ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు విద్యాశాఖ మంత్రికే లంచం ఇవ్వడానికి ప్రయత్నించాడు. ముఖ్యంగా ఓ అభ్యర్థన పత్రం సహా స్వీటు బాక్సు, రూ.5 వేలు ఉన్న కవరును ప్రజలందరి ముందే చేతికి అందించాడు. అది తెలియని మంత్రి ఆ కవరును తీసుకోగా.. అందులో డబ్బు ఉన్నట్లు గమనించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి సదరు ఉపాధ్యాయుడిని కస్టడీలోకి తీసుకున్నారు. మంత్రికి నేరుగా లంచం ఇవ్వడానికి ప్రయత్నించి అడ్డంగా దొరికిపోయాడో ప్రభుత్వ ఉద్యోగి. ఈ ఘటన రాజస్థాన్‌లో జరిగింది. ఇప్పుడు ఆ ప్రభుత్వ ఉద్యోగిని పోలీసులు అదుపులోకి తీసుకుని లంచం గురించిన వివరాలను ఆరా తీస్తున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రజల నుంచి నేరుగా వినతులు, అర్జీలు స్వీకరించే రాజస్థాన్ విద్యాశాఖ మంత్రి మదన్ దిలావర్ సోమవారం కూడా ఎప్పట్లాగే ప్రజల నుంచి వినతులు తీసుకోవడం ప్రారంభించారు. తన నివాసానికి వచ్చిన ప్రజలను కలుస్తూ వారి సమస్యలు వింటూ అర్జీలు తీసుకున్నారు. ఆ సమయంలోనే మంత్రి నివాసానికి వచ్చిన చంద్రకాంత్ వైష్ణవ్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు.. ప్రభుత్వం నియమించిన పాఠ్యాంశాల కమిటీలో తనకు చోటు కల్పించాలని కోరుతూ లిఖితపూర్వక అభ్యర్థనతో అక్కడికి వచ్చాడు. విద్యాశాఖ మంత్రి మదన్ దిలావర్‌కు అభ్యర్థన పత్రాన్ని ఇస్తున్న సమయంలో ఓ స్వీట్ డబ్బాతో పాటు రూ.5 వేలు ఉన్న కవరును అందజేశాడు. ప్రజలందరూ తనకు అర్జీలు ఇస్తున్నట్లుగానే ఆ ఉపాధ్యాయుడు కూడా వినతి పత్రాన్ని కవర్‌లో పెట్టి ఇచ్చాడని భావించిన ఆ మంత్రివర్యులు అతనితో సంభాషణ తర్వాత మరో వ్యక్తిని పిలిచారు.

అయితే అక్కడే ఉండే మంత్రి సిబ్బంది ఆ కవరులో వినతి పత్రం కాకుండా డబ్బు ఉన్నట్లు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రూ.5 వేలు ఉన్నట్లు చెప్పారు. దీంతో సదరు ప్రభుత్వ ఉపాధ్యాయుడిని అక్కడే ఉండమని చెప్పి పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపారు విద్యాశాఖ మంత్రి మదన్ దిలావర్. పోలీసులు వచ్చిన ఆ ఉపాధ్యాయుడిని అదుపులోకి తీసుకుని ఆ కవర్ గురించి విచారిస్తున్నారు. అతడు ప్రస్తుతం బన్స్‌వారా జిల్లాలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో గ్రేడ్-3 ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దరఖాస్తులో ఉపాధ్యాయుడు చంద్రకాంత్ వైష్ణవ్ తాను విద్యార్థి దశ నుంచి ఏబీవీపీ, సంఘ్ పరివార్‌తో సంబంధం కలిగి ఉన్నానని, దానిని కూడా పరిగణనలోకి తీసుకోవాలని రాసినట్లు పోలీసులు తెలిపారు. రాజస్థాన్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్‌తో అనుసంధానమై ఉన్న పాఠ్యాంశాల కమిటీలో స్థానం సంపాదించాలనే ఆశయంతో తాను మంత్రిని కలిసినట్లు ఆ ఉపాధ్యాయుడు పేర్కొన్నారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద కంటైనర్ షిప్ మన పోర్టులోకి వచ్చింది, వీడియో చూశారా?



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతదేశ సముద్ర వాణిజ్య చరిత్రలో సరికొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద కంటైనర్ షిప్ అయిన ఎంఎస్‌సీ ఇరినా.. మన పోర్టులో లంగరు వేసింది. కేరళలో ఇటీవలె ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన అత్యాధునిక విజింజం ఇంటర్నేషనల్ సీపోర్ట్‌లో ఈ ఎంఎస్‌సీ ఇరినాను విజయవంతంగా లంగరు వేశారు. ఇది దేశానికి కొత్త లోతైన నీటి ఓడరేవు సామర్థ్యం ఉందని ప్రపంచానికి స్పష్టం చేయడమే కాకుండా.. ప్రపంచ షిప్పింగ్ రంగంలో భారతదేశ సామర్థ్యాన్ని చూపించింది. ఇంతటి భారీ పరిమాణంలో ఉన్న ఒక కంటైనర్ షిప్ మన దేశ పోర్టుకు రావడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. 24,346 టీఈయూల (20-అడుగుల సమాన యూనిట్లు) కంటైనర్ సామర్థ్యం కలిగిన.. ఎంఎస్‌సీ ఇరినా అతిపెద్ద కంటైనర్ షిప్‌గా ప్రపంచ రికార్డును కలిగి ఉంది. ఈ ఎంఎస్‌సీ ఇరినా.. 399.9 మీటర్ల పొడవు.. 61.3 మీటర్ల వెడల్పు కలిగి ఉంటుంది. ఇది ఒక సాధారణ ఫిఫా ఫుట్‌బాల్ మైదానం కంటే దాదాపు 4 రెట్లు పెద్దదిగా ఉంటుంది. ఈ నౌకలో కంటైనర్లను 26 వరుసల ఎత్తు వరకు పేర్చేలా రూపొందించారు. 2023 మార్చిలో ప్రారంభమైన ఈ నౌక.. 2023 ఏప్రిల్‌లో తన తొలి ప్రయాణాన్ని ప్రారంభించింది. దక్షిణ ఆసియా పోర్ట్‌కు ఎంఎస్‌సీ ఇరినా మొదటిసారి రావడం విజింజం పోర్టు కెపాసిటీ ఏంటో ప్రపంచానికి చాటి చెప్పినట్లయింది. ఈ విజింజం పోర్టును అదానీ పోర్ట్స్ కంపెనీ నిర్వహిస్తోంది. భారతదేశపు మొట్టమొదటి మెగా ట్రాన్స్ షిప్‌మెంట్ కంటైనర్ టెర్మినల్‌గా ఈ విజింజం పోర్టు నిలిచింది. తూర్పు పడమర కీలక షిప్పింగ్ మార్గాలకు కేవలం 10 నాటికల్ మైళ్ల దూరంలో వ్యూహాత్మకంగా ఈ విజింజం పోర్టును నిర్మించడం మరో విశేషం. ఈ సహజమైన లోతైన డ్రాఫ్ట్ (24 మీటర్లు) కారణంగా.. పెద్ద నౌకలకు డ్రెడ్జింగ్ అవసరం లేకుండానే సులభంగా లంగరు వేసేందుకు అవకాశం ఉంటుంది. ఇది భారతీయ ఎగుమతిదారులు, దిగుమతిదారులు గతంలో సింగపూర్, కొలంబో వంటి విదేశీ పోర్టులను ఉపయోగించడం వల్ల అదనపు ఖర్చులు కాగా.. వాటిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఎంఎస్‌సీ ఇరినా కర్బన ఉద్గారాలను 4 శాతం వరకు తగ్గించే పవర్ సేవింగ్ టెక్నాలజీతో తయారు చేశారు. ఇది పర్యావరణ అనుకూల సముద్ర వాణిజ్యానికి సరికొత్త మైలు రాయిగా నిలుస్తోంది. ఇటీవల మే 2వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ విజింజం పోర్ట్‌ను ప్రారంభించారు. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, ఆటోమేటిక్ క్రేన్‌లతో భవిష్యత్ అవసరాలకు సిద్ధంగా దీన్ని రూపొందించారు. ఆ విజింజం పోర్టుకు ఎంఎస్‌సీ ఇరినా రాకతో భారతదేశ వాణిజ్యం, ఆర్థిక వృద్ధికి గణనీయమైన ఊతం లభిస్తుందని అంచనా వేస్తున్నారు.

## 4వ తరగతిలో గొడవ.. 52 ఏళ్ల తర్వాత కొట్టుకున్న వృద్ధులు



**న్యూఢిల్లీ-నవభూమి:** స్కూళ్లో ఉన్నపుడు తోటి ఫ్రెండ్స్‌తో గొడవలు సర్వసాధారణమే. ఇలా గొడవలు పడి పొట్టు పొట్టు కొట్టుకున్నా.. ఆ విషయం టీచర్ వరకు వెళ్లి ఇద్దర్నీ చితకబాదినా.. కొన్నిరోజులు మాట్లాడకుండా ఉండి.. చివరికి కలిసిపోతారు. కొందరు ఒక క్లాస్‌లో గొడవ అయితే పై క్లాసుకు వెళ్లినా మాట్లాడుకోని వారు ఉంటారు. మరికొందరైతే ఆ స్కూల్ నుంచి వెళ్లిపోయినా మాట్లాడుకోరు. కాలక్రమేణా పెరిగి పెద్ద వాళ్లు అయినపుడు చిన్నతనంలో పెట్టుకున్న గొడవలు అన్నీ చాలా సిల్లీగా, జోక్‌గా అనిపిస్తూ ఉంటాయి. అసలు ఆ రోజు ఆ విషయానికి అతడితో గొడవ పడాల్సింది కాదు అని చాలా మంది అనుకుంటారు. ఇక అలాంటి గొడవలు పెట్టుకుని.. కొన్నేళ్ల తర్వాత మళ్లీ వాళ్లు కనిపించినా.. ఆ గొడవకు క్షమాపణలు చెప్పుకుంటూ ఉంటారు. ఇక పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిపినపుడు కూడా.. పాత గొడవలు ఏమైనా ఉంటే అన్నీ మర్చిపోయి.. అంతా హ్యాపీగా ఉంటారు. కానీ ఇప్పుడు చెప్పబోయే విషయం వింటే మాత్రం మీరంతా షాక్ అవుతారు. ఎందుకంటే చిన్నతనంలో స్కూళ్లో 4వ తరగతిలో జరిగిన గొడవకు.. ఓ వ్యక్తి 52 ఏళ్ల తర్వాత వృద్ధాప్యంలో తిరిగి దాడి చేసి పగ తీర్చుకున్నాడు. కేరళలోని కన్నూర్ జిల్లాలో జరిగిన ఈ విచిత్ర సంఘటన ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కన్నూర్ జిల్లాలోని వెల్లరికుండు గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. వీజే బేబీ అనే 62 ఏళ్ల వృద్ధుడిపై బాలకృష్ణన్, మత్తయి వలియప్లాక్కల్ అనే ఇద్దరు వ్యక్తులు దాడి చేయడంతో పోలీసులు అరెస్టు చేశారు. బాలకృష్ణన్ బేబీని పట్టుకోగా.. అతని ముఖం, వీపుపై మత్తయి వలియప్లాక్కల్ రాయితో కొట్టాడు. దీంతో బేబీకి తీవ్ర గాయాలు కావడంతో కన్నూర్ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో చేర్పించారు. ఈ గొడవకు కారణం 52 ఏళ్ల క్రితం జరిగిన ఘటన అని పోలీసులు వెల్లడించారు. ఈ ముగ్గురు వృద్ధులు.. మలోంలోని ఎయిడెడ్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో చదువుతున్న సమయంలో నాలుగో తరగతిలో కలిసి చదువుకున్నారు. అయితే ఆ సమయంలో బాలకృష్ణన్, మత్తయి వలియప్లాక్కల్‌లపై వీజే బేబీ దాడి చేశాడు. అయితే ఇది జరిగి చాలా సంవత్సరాలు కాగా.. అప్పటి నుంచి వారు ముగ్గురూ స్నేహితులుగానే ఉన్నారు. అంతేకాకుండా వారి పొలాలు పక్క పక్కనే ఉండటంతో నిత్యం కలుసుకునే వారు. అయితే 5 దశాబ్దాల క్రితం జరిగిన గొడవలో బేబీ తమను కొట్టారని కక్ష పెంచుకున్న బాలకృష్ణన్, మత్తయి.. తాజా ఘర్షణలో అతడిపై దాడి చేశారు. ఈ దాడిలో వీజే బేబీకి రెండు పళ్లు ఊడిపోవడంతో అతడ్ని ఆస్పత్రికి తరలించారు. ఈ దాడిలో వీజే బేబీకి రెండు పళు ఊడిపోయాయని.. అయితే దాడిలో పళ్లు విరిగిపోతే అది నాన్ బెయిలబుల్ కేసు అవుతుందని పోలీసులు వెల్లడించారు. దీనిపై డాక్టర్లను అడిగి వివరాలు సేకరిస్తామని చెప్పారు. అయితే ఈ ఘటనపై కోర్టు, కేసు కాకుండా.. బయట మాట్లాడుకోవాలని వారు నిర్ణయించుకున్నట్లు తమకు తెలిసిందని పోలీసులు వెల్లడించారు. తనను కొట్టినందుకు పరిహారంగా నిందితులు ఇద్దరు బాలకృష్ణన్, మత్తయి కలిసి రూ.1.5 లక్షలు చెల్లించాలని వీజే బేబీ డిమాండ్ చేసినట్లు సమాచారం.

## దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి.. 6,500కి చేరువలో యాక్టివ్ కేసులు



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గత నెల రోజుల నుంచిమళ్లీ కోవిడ్-19 కొత్త కేసులు పెరుగుతున్నాయి. సింగ్‌పూర్, హాంకాంగ్‌ల తర్వాత ఆసియాలో భారత్‌లోనే అత్యధికంగా కేసులు నమోదుకావడం గమనార్హం. ఇక, దేశంలో ప్రస్తుతం కరోనా యాక్టివ్ కేసులు 6,500కి చేరువలో ఉన్నట్టు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సోమవారం ఉదయం 10 గంటల వరకు గత 24 గంటల్లో కొత్తగా 358 మందికి వైరస్ నిర్ధారణ అయినట్టు తెలిపింది. అత్యధికంగా కేరళలో కేసులు నమోదుకాగా.. ఆ తర్వాతి గుజరాత్, పశ్చిమ్ బెంగాల్, ఢిల్లీ, మహారాష్ట్రలో ఉన్నట్లు తెలిపింది. కేరళలో గడిచిన 24 గంటల్లో ఏడు కేసులు నమోదుకాగా.. అక్కడ మొత్తం కేసుల సంఖ్య 1957కి చేరింది. గత 24 గంటల్లో ఒక్క కరోనా మరణం కూడా నమోదుకాలేదని ఆరోగ్య శాఖ పేర్కొంది. ఈ ఏడాది కరోనాతో ఇప్పటి వరకూ 65 మంది మృతిచెందారు. మహారాష్ట్రలో అత్యధికంగా 18 మంది చనిపోయారు. తర్వాతి కేరళ (15), కర్ణాటక (9), ఢిల్లీ (7), తమిళనాడు (6), ఉత్తర్ ప్రదేశ్, పంజాబ్, గుజరాత్‌లలో రెండు, రాజస్థాన్, పశ్చిమ్ బెంగాల్‌లో ఒక్కొక్కరు చొప్పున మృతిచెందారు. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో కొత్తగా 42 కేసులు నమోదుకాగా.. అక్కడ యాక్టివ్ కేసులు 728కి చేరాయి. కొత్తగా అరుణాచల్ ప్రదేశ్, మిజోరామ్, చండీగఢ్, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్‌లో కరోనా కేసులు నమోదయ్యాయి. గడచిన 24 గంటల్లో 624 మంది కరోనా నుంచి కోలుకున్నారు. దీంతో జనవరి 2025 నుంచి ఇప్పటి వరకూ కరోనా నుంచి 6,861 మంది కోలుకున్నారు. దేశంలో కొత్తగా రెండు వేరియంట్లబయటపడటంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ వాటిని పరిశీలనలో ఉంచిన సంగతి తెలిసిందే.


మరోసారి దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో ఆసుపత్రులలో కేంద్ర ప్రభుత్వం మాక్ డ్రిల్స్ మొదలుపెట్టింది. పలు ప్రాంతాల్లో తీవ్ర శ్వాస సంబంధిత వ్యాధుల పెరుగుతున్న సందర్భంగా ఈ చర్యలు తీసుకుంటోంది. ఆక్సిజన్ సరఫరా అందుబాటులో ఉందా? లేదా? వెంటిలేటర్లు పనిచేస్తున్న స్థితి, అత్యవసర ఔషధ నిల్వలు, ఆరోగ్య సిబ్బంది ప్రతిస్పందనా సామర్థ్యం, అత్యవసర పరిస్థితులకు ఆసుపత్రుల సన్నద్ధతను ఈ డ్రిల్స్‌లో పరీక్షిస్తున్నారు. 'ప్రస్తుతం నమోదవుతున్న కేసులలో చాలా వరకు స్వల్ప లక్షణాలున్నవే... హోమ్ ఐసోలేషన్‌లోనే కోలుకుంటున్నారు' అని అధికారులు తెలిపారు. తేలికపాటి లక్షణాలు ఉన్నా వైద్య సలహా తీసుకోవాలని, నిబంధనలను పాటిస్తూ అపోహలు లేకుండా వ్యవహరించాలని సూచిస్తున్నారు. ఆక్సిజన్, ఔషధాల పై ఆందోళనలు అవసరం లేదని, సరఫరా తగినంతగా ఉందని అధికారులు వెల్లడించారు.

## మేఘాలయపై అకారణంగా నిందలు : సీఎం కాన్రాడ్ సంగ్మా



**న్యూఢిల్లీ-నవభూమి:** హనీమూన్ ట్రిప్ కోసం భార్యతో కలిసి తమ రాష్ట్రానికి వచ్చి మధ్యప్రదేశ్ కు చెందిన రాజా రఘువంశీ హత్యకు గురైన ఘటనపై తమ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని మేఘాలయ సీఎం కాన్రాడ్ సంగ్మా అన్నారు. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తమ పోలీసుల దర్యాప్తులో తేలుతాయని ఆయన చెప్పారు. అయితే ఈ హత్య కేసులో అరెస్టయిన నిందితుల్లో ఒక్కరు కూడా మేఘాలయ రాష్ట్రానికి చెందినవారు కాదని, అయినా కూడా మేఘాల ప్రభుత్వాన్ని, రాష్ట్రాన్ని అకారణంగా నిందిస్తున్నారని కన్రాడ్ సంగ్మా వ్యాఖ్యానించారు. తమ రాష్ట్రం చాలా సురక్షితమైన రాష్ట్రమని, తాము పర్యాటకులను గౌరవిస్తామని అన్నారు. ఏదేమైనా తమ రాష్ట్రంలో ఓ టూరిస్టు హత్యకు గురికావడం బాధాకరమైన విషయమని, ఈ హత్య కేసులో ఇప్పటికే నలుగురు నిందితులు అరెస్టయ్యారని సంగ్మా చెప్పారు. అందరినీ మేఘాలయకు రప్పించి సమగ్రంగా దర్యాప్తు చేయిస్తామని తెలిపారు. కాగా మధ్యప్రదేశ్‌కు చెందిన రాజా రఘువంశీ, సోనమ్ రఘువంశీ దంపతులు ఈ నెల 20న మేఘాలయకు హనీమూన్‌కు వెళ్లారు. మే 23న ఆ జంట అదృశ్యమైంది. జూన్ 2న ఓ లోయలో రాజా రఘువంశీ మృతదేహం లభ్యమైంది. పోలీసులు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో అనుమానితులుగా ఉన్న నలుగురిని అరెస్ట్ చేశారు. సోమవారం తెల్లవారుజామున సోనమ్ రఘువంశీ యూపీలో పోలీసుల ముందు లొంగిపోయింది. అయితే భార్య సోనమ్ భర్తను హత్య చేయిందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కానీ ఆమె మాత్రం తనను కాపాడే క్రమంలో తన భర్త దుండగుల చేతిలో హత్యకు గురయ్యాడని సోనమ్ చెబుతోంది.


## ఐఎఫ్‌ఎస్.. ఐఏఎస్ క్లియర్ చేశాడు.. ఇప్పుడు అరెస్టు అయ్యాడు.. ఎవరీ ధిమన్ చక్మా?



**న్యూఢిల్లీ-నవభూమి:** త్రిపుర రాష్ట్రానికి చెందిన ధిమన్ చక్మా.. ప్రస్తుతం కటకటాల పాలయ్యాడు. రెండు సార్లు యూపీఎస్సీ క్లియర్ చేసిన అతను.. అవినీతి కేసులో పట్టుబడ్డాడు. 2021 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ ఆఫీసర్ ధిమన్‌ను ఒడిశాకు చెందిన విజిలెన్స్ అధికారులు అరెస్టు చేశారు. కలహండీ జిల్లాలో పది లక్షల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయాడతను. వివరాల్లోకి వెళ్తే.. ఈశాన్య రాష్ట్రాలకు ఇటీవల చక్మా రోల్‌మోడల్‌గా నిలిచాడు. త్రిపురకు చెందిన అతను సర్వీసులోకి వచ్చి నాలుగేళ్లే అవుతుంది. అతనిపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ధరమ్‌ఘర్‌లో డిప్యూటీ కలెక్టర్‌గా చేస్తున్నాడు. ఒడిశాలోని కలహండి జిల్లాలో అదో సబ్ డివిజ్. తన పొజిషన్‌ను వాడుకుని ధిమన్ అవినీతికి పాల్పడినట్లు ఒడిశా విజిలెన్స్ ఆరోపిస్తున్నది. క్వారీ నడిపిస్తున్న ఓ వ్యాపారి.. ధిమన్‌పై ఫిర్యాదు ఇచ్చాడు. 20 లక్షలు ఇవ్వకుంటే కంపెనీపై చర్యలు తీసుకుంటామని ధిమన్ బెదిరించాడు. దీంతో తొలి దశలో పది లక్షలు ఇస్తానని ఆ వ్యాపారి ఒప్పుకున్నాడు. ఆ డబ్బును తీసుకుంటున్న సమయంలో విజిలెన్స్ టీమ్ అతన్ని పట్టుకున్నది. కెమికల్ టెస్ట్ ద్వారా ధిమన్ లంచం తీసుకున్నట్లు రుజువైంది. ఆ తర్వాత అతని ఇంటిపై జరిగిన రెయిడ్‌లో మరో 47 లక్షల నగదును సీజ్ చేశారు. ధమిన్‌పై అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 7 కింద కేసు బుక్ చేశారు. రికవరీ చేసిన డబ్బుకు సంబంధించిన కోణంలో ప్రస్తుతం విచారణ కొనసాగుతున్నది. త్రిపురలోని కంచన్‌పుర్‌లో ధిమన్ పుట్టాడు. అతని తండ్రి ఓ స్కూల్ టీచర్.. తల్లి గృహిణి. అగర్తలాలో ఉన్న ఎన్ఐటీ కాలేజీలో అతను బీటెక్ కంప్యూటర్ సైన్స్ పూర్తి చేశాడు. 2019లో ధిమన్ తొలిసారి యూపీఎస్సీ సివిల్స్ ఎగ్జామ్ క్లియర్ చేశాడు. 722 ర్యాంక్ సాధించాడు. దాంతో అతను ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌లో ఉద్యోగం సంపాదించాడు. ఒడిశాలోని మయుర్‌బన్ జిల్లాలో పోస్టు కొట్టాడు. ఆ తర్వాత మళ్లీ 2020లో సివిల్స్ రాసి 482 ర్యాంక్ సాధించాడు. ఈసారి ఐఏఎస్ అయ్యాడు. ఒడిశా క్యాడర్ అతనికి దక్కింది.

## నిరసనలతో దిగి వచ్చిన ఆరోగ్య మంత్రి.. డాక్టర్‌తో తన ప్రవర్తనపై క్షమాపణ

**పనాజి-నవభూమి:** డాక్టర్ల సంఘాల నిరసనలతో ఆరోగ్య మంత్రి విశ్వజిత్ రాణే దిగివచ్చారు. సీనియర్ డాక్టర్‌తో తన ప్రవర్తనపై క్షమాపణ చెప్పారు. వైద్య సేవలకు అంతరాయం కలిగించవద్దని ఆయన కోరారు. శనివారం గోవా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌ను ఆరోగ్య మంత్రి విశ్వజిత్ రాణే ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సీఎంవో) డాక్టర్ రుద్రేష్ కుట్టికర్‌పై అందరి ముందు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులతో అహంకారంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఆయనను అక్కడికక్కడే సస్పెండ్ చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కాగా, ఆరోగ్య మంత్రి విశ్వజిత్ రాణే ప్రవర్తనపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), గోవా అసోసియేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ వంటి వైద్య సంఘాలు మండిపడ్డాయి. తన ప్రవర్తనకు క్షమాపణ చెప్పడానికి 48 గంటల గడువు ఇచ్చాయి. సమ్మెను తీవ్రం చేస్తామని హెచ్చరించాయి. మంత్రి రాజీనామా చేయాలని ప్రతిపక్ష కాంగ్రెస్ డిమాండ్ చేసింది.



# ఆ హత్య వార్త విని షాకయ్యా.. మేఘాలయ డిప్యూటీ సీఎం




**న్యూఢిల్లీ-నవభూమి:** భార్యతో కలిసి హనీమూన్‌కు వచ్చి మేఘాలయలో ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడన్న వార్త తనను షాక్‌కు గురిచేసిందని, తాను నమ్మలేకపోయానని ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం ప్రెస్టోన్ టిన్‌సోంగ్ అన్నారు. మేఘాలయ రాష్ట్రం తరపున రాష్ట్ర ప్రజల తరపున దేశంలోని పర్యాటకులందరికి తాను మనవి చేస్తున్నానని, తమ రాష్ట్రం పర్యాటకులకు సురక్షిత ప్రదేశమని చెప్పారు. ఈ హత్య ఘటనను కారణంగా చూపుతూ కొంతమంది మేఘాలయ టూరిస్టులకు సురక్షితం కాదనే దుష్ప్రచారం చేస్తున్నారని, అలాంటి ప్రచారాలను నమ్మవద్దని, టూరిస్టులు నిస్సంకోచంగా తమ రాష్ట్రంలో పర్యటించాలని డిప్యూటీ సీఎం కోరారు. కాగా భార్యతో కలిసి మేఘాలయకు హనీమూన్ ట్రిప్‌కు వెళ్లిన రాజా రఘువంశీ అనే మధ్యప్రదేశ్ వాసి గత నెల 23న హత్యకు గురయ్యాడు. రాజా రఘవంశీ భార్య సోనమ్ రఘువంశీనే తన భర్తను కిరాయి హంతకులను పెట్టి హత్య చేయించిందని అనుమానాలు వ్యక్తమవుతుండగా.. తన భర్త తనను రక్షించే క్రమంలో హత్యకు గురయ్యాడని సోనమ్ రఘువంశీ సోమవారం వెల్లడించారు. ఇదిలావుంటే రాజా రఘువంశీ తలకు ముందు, వెనుక భాగాల్లో రెండు బలమైన గాయాలు ఉన్నాయని పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5
హైదరాబాద్
మంగళవారం
10 । జూన్ । 2025

# ప్రియుడి కోసమే హత్య.. హనీమూన్ కేసులో వెలుగులోకి విస్తుపోయే నిజాల



**గాజీపూర్-నవభూమి:** హనీమూన్ సమయంలో హత్యకు గురైన ట్రావెల్ వ్యాపారి రాజా రఘువంశీ కేసులో ప్రధాన నిందితురాలిగా అతడి భార్య సోనమ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మరో వ్యక్తితో సంబంధమే ఈ హత్యకు కారణమని పోలీసులు తెలిపారు. ప్రియుడి సాయంతోనే హత్య చేసిందని వెల్లడించారు. అయితే, ఈ హత్యతో తన కుమార్తెకు ఎటువంటి సంబంధం లేదని సోనమ్ తండ్రి అన్నారు. ఆమెను కావాలనే ఇరికిస్తున్నారని, తను చెప్పేదంతా అబద్ధమని వాదించారు సీబీఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. "సోనమ్ అబద్ధం చెబుతుంది... అసలు హత్యకు ఆమె బాధ్యురాలు కాదు. షాక్‌లో ఉంది. మా కుమార్తె అమాయకురాలు. ఆమెను కుట్రపూరితంగా కేసులో లాగుతున్నారు. అందుకే మేము సీబీఐ విచారణ కోరుతున్నాం" అని సోనమ్ తండ్రి వ్యాఖ్యానించారు.

తన కుమార్తె బతికే ఉండటం ఉపశమనం, కానీ రాజా మరణం ఆవేదనకు గురిచేస్తోందని సోనం తల్లి సంగీత అన్నారు. 'ఆమె బతికే ఉండటం కాస్త ఊరట. కానీ రాజాను కోల్పోయిన బాధ ఇప్పటికీ ఉంది. ఎవరు నిజంగా ఈ హత్య చేశారో తెలుసుకోవాలనే కోరిక ఉంది. ఆరోపణలు మా కుమార్తెపై వస్తున్నాయి. ఇప్పుడు వాటన్నిటికీ మేము ఎదుర్కోవలసిన పరిస్థితి వచ్చింది' అని ఆమె వాపోయారు.

మేఘాలయలో కనిపించకుండాపోయిన సోనమ్ జూన్ 8 రాత్రి ఉత్తరప్రదేశ్‌లోని గాజీపూర్లోని ఓ దాబాలో ప్రత్యక్షమైంది. ఆమెను అక్కడ నుంచి గాజీపూర్ మెడికల్ కాలేజీకి ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకెళ్లి.. అనంతరం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వాదన ప్రకం.. భర్తరాజా రఘువంశీని హత్య చేయించేందుకు కాంట్రాక్ట్ కిల్లర్లను సోనమ్ నియమించినట్టు తేలింది. ఈ కేసులో మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒకరిని కూడా అరెస్ట్ చేశారు. విచారణలో హత్య కోసం సోనమ్ నుంచి తాము డబ్బు తీసుకున్నట్లు ఆ ముగ్గురూ అంగీకరించారు. ఇండోర్ నుంచి హనీమూన్ కోసం మేఘాలయకు వెళ్లినరాజా రఘువంశీ, సోనమ్ దంపతులు మే 23 నుంచి కనిపించకుండా పోయారు. అయితే, పది రోజుల అనంతరం రాజా మృతదేహం వైసాడాంగ్ లోయలో లభ్యమైంది. అప్పటి నుంచి సోనమ్ ఏమైంది? అనేది తెలుసుకోడానికి ప్రయత్నించారు. చివరకు జూన్ 8న ఆమె గాజీపూర్‌లో గాఢనిద్రలో ఉన్న స్థితిలో కనిపించింది. ఈ కేసులో రాజా హత్యకు సోనమ్ కుట్ర పన్నిందని పోలీసులు చెబుతున్నారు. అంతేకాదు, ఆమెకు మరో యువకుడితో సంబంధం ఉందని, అతడి సాయంతోనే హత్య చేయించినట్టు తెలిపారు. ఆమె కుటుంబసభ్యులు మాత్రం ఆమెకు ఏ పాపం తెలియదంటున్నారు. ఈ వాదనల నేపథ్యంలో సీబీఐ వంటి స్వతంత్ర సంస్థ దర్యాప్తు చేపట్టే అవకాశాన్ని కేంద్రం పరిశీలించే అవకాశం ఉంది. ఇప్పటికి ఈ కేసు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది.

## రెండేళ్లలో అమెరికాను తలపించేలా మన రోడ్లు: నితిన్ గడ్కరీ



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతీయ రహదారులు మరో రెండేళ్లలో అమెరికాను తలపిస్తాయని కేంద్ర రోడ్డు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. రోడ్ల మౌలిక సదుపాయాలు పెరుగుతున్నట్లు చెప్పారు. గత పదేళ్ల నుంచి రోడ్డు, రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఖర్చులను పెంచుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. ఫేస్‌లిఫ్ట్ గురించి ప్రశ్నలు కాదు.. ఎప్పుడో రోడ్డు, రవాణా వ్యవస్థ మారిందని, మీరు కేవలం న్యూస్ రీల్ చూశారని, అసలైన సినిమా స్టార్ట్ కావాల్సి ఉందని, ప్రస్తుతం కొన్ని ప్రాజెక్టులు పురోగమన దిశలో ఉన్నాయని, మరో రెండేళ్లలో భారతీయ రోడ్ల వ్యవస్థ.. అమెరికాకు సమానంగా ఉంటుందని మంత్రి తెలిపారు.

అమెరికాకు చెందిన కొందరు తనను కలిశారని, వాళ్ల రోడ్ల వ్యవస్థ కన్నా మనది బెటర్‌గా ఉన్నట్లు చెప్పారని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం వేసిన నాణ్యమైన రోడ్ల వల్ల.. లాజిస్టిక్ ఖర్చులు ఇండియాలో తగ్గినట్లు మంత్రి తెలిపారు. దీని వల్ల ఎగుమతిలో పోటీతత్వం పెరుగుతుందన్నారు. ఒకవేళ మనం మన ఎగుమతుల్ని పెంచితే, అది మన వ్యవసాయ, ఉత్పత్తి, సేవా రంగాలను బలోపేతం చేస్తుందన్నారు. ఇండియాలో లాజిస్టిక్స్ ఖర్చులు ఎక్కువ అని, అది 16 శాతంగా ఉందని, చైనాలో కేవలం 8 శాతం మాత్రమే ఉందన్నారు. ఇక అమెరికా, యూరోప్ దేశాల్లో లాజిస్టిక్స్ ఖర్చులు 12 శాతం ఉన్నట్లు మంత్రి పేర్కొన్నారు. గతంలో మన రోడ్లు సరిగా లేవని, మన పోర్టులు సరిగా లేవని, ట్రాఫిక్ వల్ల ఖర్చులు పెరిగేవన్నారు. రోడ్లను మెరుగుపరచడం వల్ల లాజిస్టిక్ ఖర్చులను 9 శాతం తగ్గించినట్లు ఆయన చెప్పారు. 25 గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేలు, 3 వేల కిలోమీటర్ల పోర్టు కనెక్టివిటీ హైవే, దైవక్షేత్రాలను కలుపుతూ లక్ష కోట్ల విలువైన రోడ్డు పనులను చేపట్టినట్లు మంత్రి గడ్కరీ తెలిపారు. వివిధ వాతావరణాలను తట్టుకునే రీతిలో బౌద్ధ, ఛార్‌ధామ్ క్షేత్రాలను కలిపే రోడ్లను నిర్మించినట్లు చెప్పారు. జమ్మూ, శ్రీనగర్ మధ్య 36 టన్నెల్స్‌ను డెవలప్ చేశామన్నారు. 23 టన్నెల్స్ పూర్తి అయ్యాయని, మరో నాలుగైదు నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. పర్వతమాలా యోజన కింద 15 రోప్‌వేలను డెవలప్ చేస్తున్నామన్నారు. దీంతో పాటు 35 మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్కులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

## తొక్కిసలాట కేసులో మరో మలుపు.. కర్ణాటక హైకోర్టుకు ఆర్‌సీబీ




**బెంగళూరు-నవభూమి:** చిన్నస్వామి స్టేడియం వెలుపల జూన్ 4న జరిగిన తొక్కిసలాట ఘటనపై ఐపీఎల్ టీమ్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఓనర్ రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ లిమిటెడ్(, ఈవెంట్ ఆర్గనైజర్ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లు కర్ణాటక హైకోర్టును సోమవారం నాడు ఆశ్రయించాయి. తమపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని కోరాయి. గేట్లు తెరవడంలో ఆలస్యం..తొక్కిసలాటకు దారితీసిన క్రౌడ్ మేనేజ్మెంట్‌లో తమ పాత్ర ఏమీ లేదని ఆర్‌సీఎస్ఎల్ తమ పిటిషన్‌లో పేర్కొంది. విక్టరీ సెలబ్రేషన్స్‌కు పరిమితంగానే పాస్‌లు ఉన్నాయని, ఉచిత రిజిస్ట్రేషన్ పాసుల కోసం ముందుగానే రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుందని సోషల్ మీడియా ద్వారా తాము చాలా స్పష్టమైన ప్రకటనలు చేసినట్టు తెలిపింది. స్టేడియం గేట్లు తెరవడంలో ఆలస్యం జరిగిందనీ ఆరోపించింది. షెడ్యూల్ ప్రకారం 1:45 గంటలకు గేట్లు తెరవాల్సి ఉండగా.. 3.00 గంటలకు తెరిచారని, దీంతో ఒక్కసారిగా జనం అక్కడకు చేరుకున్నారని తెలిపింది. పోలీసుల వైఫల్యమే..డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్ మరో పిటిషన్‌లో పోలీసులు, రాష్ట్ర అధికారుల వైఫల్యమే తొక్కిసలాటకు కారణమని ఆరోపించింది. 3లక్షల మందికి పైగా ప్రజలు వచ్చినప్పుడు వారిని కంట్రోల్ చేయడంలో పోలీసులు, రాష్ట్ర అధికారులు విఫలమయ్యారని పేర్కొంది. తగినన్ని పోలీసు బలగాలను మోహరించకపోవడం, లాఠీచార్జ్ జరపడంతో ఈవెంట్‌కు హాజరయ్యేందుకు వచ్చిన వారు ఆందోళనకు గురయ్యారని, దీంతో స్టేడియం వెలుపల రోడ్లు, ఫుట్‌పాత్‌లపై తొక్కిసలాట జరిగిందని వివరించింది. ఎక్కువ మంది పోలీసులను విధానసభ వద్దే మోహరించి, స్టేడియం వద్ద తగినంత సిబ్బంది లేకుండా చేసినట్టు కూడా ఆరోపించింది. క్రమశిక్షణా చర్య నుంచి తప్పించుకునేందుకు కుబ్బన్ పార్క్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ సుమోటో ఫిర్యాదు చేసినట్టు డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్ ఆరోపించింది. రాజకీయ ఒత్తిళ్ల కారణంగా హడావిడిగా పక్షపాత వైఖరితో తమపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్టు తెలిపింది. జూన్ 6వ తేదీ ఉదయం ఎలాంటి విచారణ లేకుండానే కంపెనీకి చెందిన ఇద్దరు అధికారులను అరెస్టు చేసినట్టు పేర్కొంది. నేరుగా తమ తప్పిదం ఉన్నట్టు ఎలాంటి సాక్ష్యాలూ లేనందున తమపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని ఆర్‌సీఎస్ఎల్, డీఎన్ఏలు తమ పిటిషన్లలో హైకోర్టును కోరాయి.

## టెక్కీ ఘాతుకం.. ప్రియురాలిపై 17 కత్తిపోట్లు..




**బెంగళూరు-నవభూమి:** కర్ణాటక రాజధాని బెంగళూరు శివార్లలోని ఓయో హెూటల్ రూమ్‌లో దారుణం జరిగింది. ఓ టెక్కీ తన ప్రియురాలిని అత్యంత కిరాతకంగా 17 సార్లు కత్తితో పొడిచి హత్య చేశాడు. కెంగేరి ప్రాంతంలోని పూర్ణ ప్రజ్ఞ లేఅవుట్‌లో శుక్రవారం రాత్రి ఈ ఘటన జరగ్గా.. రెండ్రోజుల తర్వాత వెలుగులోకి వచ్చింది. నిందితుడిని 25 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ యశష్‌గా గుర్తించారు. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నాడు. సుబ్రహ్మణ్యపుర పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం, హతురాలు హరిణి (33) ఇద్దరు పిల్లలకు తల్లి. కొద్దికాలంగా హరిణి, యశష్ మధ్య రిలేషన్‌షిప్ నడుస్తోంది. దీనిపై కుటుంబసభ్యుల నుంచి ఒత్తిడి రావడంతో బ్రేకప్ చేసుకోవాలని ఆమె అనుకుందని, హత్యకు ముందు ఈ విషయం అతనికి తెలియజేసిందని, అదే ఈ హత్యకు కారణంగా అనుమానిస్తున్నామని డీసీపీ (సౌత్) లోకేష్ బి.జగలసార్ తెలిపారు.

## ఏకంగా జడ్జి మంగళసూత్రమే కొట్టేసిన మహిళా దొంగలు



**ఉజ్జయిని-నవభూమి:** సాధారణంగా ఎవరూ లేని సమయాల్లో ఇళ్లు, దుకాణాలు వంటి వాటిల్లో చోరీకి పాల్పడుతుంటారు కొందరు. మరికొందరు అయితే ఎంత మంది ఉన్నా సరే ఏమాత్రం పట్టించుకోకుండా మెల్లిగా పిక్ పాకెటింగ్ చేస్తారు. ఒంటిపైనుంచే తీస్తున్నా వారికి ఏమాత్రం అనుమానం కూడా రాకుండా కొట్టేస్తుంటారు. ఇలాంటి ఘటనలను మనం నిజ జీవితంలోకంటే ఎక్కువగా సినిమాల్లోనే చూశాం. అయితే తాజాగా నిజ జీవితంలోనే ఇలాంటి ఓ ఘటన జరిగింది. దైవ దర్శానికి వెళ్లిన ఓ మహిళా న్యాయమూర్తి మెడలోంచే.. కొందరు మహిళా దొంగలు తాళిబొట్టును కొట్టేశారు. దేవుడు చూస్తున్నాడని, కనీసం తాము కొట్టేసేది జడ్డి నుంచనే భయం ఏమాత్రం లేకుండా దోచేశారు. చివరకు పోలీసులకు పట్టుబడి ఊచలు లెక్కబెడుతున్నారు. ఉత్తర ప్రదేశ్ బృందావనంలోని రాఘార్ శ్రీరాధారామన్ ఆలయంలో పలువురు మహిళా దొంగలు రెచ్చిపోయారు. దాదాపు 10 మంది ఓ ముఠాగా ఏర్పడి మరీ.. గుడిలోనే దొంగతనాలు చేస్తున్నారు. దైవ దర్శనం కోసం వచ్చిన మహిళా భక్తులనే లక్ష్యంగా చేసుకుని.. వారి మెడలోంచి నగలను, చేతుల్లోంచి పర్సులను కొట్టేస్తున్నారు. ఇప్పటి వరకు ఆలయంలో ఇలాంటి ఘటనలు చాలానే జరగ్గా.. తాజాగా ఓ మహిళా న్యాయమూర్తి మెడలోంచే మంగళ సూత్రాన్ని కొట్టేశారు. ముఖ్యంగా జూన్ 1వ తేదీన మధ్య ప్రదేశ్‌లోని ఉజ్జయిని అదనపు జిల్లా సెషన్స్ జడ్జిగా పని చేస్తున్న ప్రేమా సాహు తన కుటుంబ సభ్యులతో కలిసి సదరు గుడికి వెళ్లారు. ఈక్రమంలోనే ఆలయంలోకి వెళ్లి దేవుడిపైనే మనుసును లగ్నం చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అయితే ఈసయంలోనే ఆమె తాళిబొట్టును ఎవరో కొట్టేశారు. అక్కడున్నప్పుడు ఆమె ఈ విషయాన్ని గుర్తించకపోయినప్పటికీ.. బయటకు వచ్చాకే తన మెడలోని తాళిబొట్టు లేదనే విషయాన్ని తెలుసుకున్నారు. దీంతో వెంటనే ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. జడ్జి మెడలోంచే మంగళ సూత్రం కొట్టేయడంతో.. కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు దొంగల కోసం జల్లెడ పట్టారు. ముఖ్యంగా ప్రత్యక్షసాక్షుల ఆధారంగా విచారణ జరిపారు. ఆలయంలోని సీసీటీవీ ఫుటేజీని క్షణ్ణంగా పరిశీలించారు. అక్కడక్కడే ఎక్కువగా తిరుగుతున్న 10 మంది మహిళలను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

ఈక్రమంలోనే వారి వద్ద నుంచి అనేక పర్సులు స్వాధీనం చేసుకున్నారు. అందులో మహిళా న్యాయమూర్తి మంగళ సూత్రం సహా రూ.18,652 నగదు పట్టుబడింది. అలాగే అనేక ఆధార్, పాన్, డెబిట్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు కూడా దొరికాయి. దీంతో వారే దొంగలుగా గుర్తించిన పోలీసులు ఆపై తదమైన స్టైల్లో విచారించగా.. వారు కూడా తమ తప్పును ఒప్పుకున్నారు. గుడిలోనే అనేక మార్లు దొంగతనాలకు పాల్పడినట్లు చెప్పారు. అలాగే వీరంతా మధ్య ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఎక్కువగా జనాలు ఉన్న గుడులే లక్ష్యంగా చేసుకుని వీరు చోరీలకు పాల్పడుతున్నట్లు తెలుసుకుని.. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## ప్రేమలో విఫలం.. ఊహించని నిర్ణయం తీసుకున్న మోడల్..



**సూరత్-నవభూమి:** శారీరకంగా ఎన్ని కష్టాలు వచ్చినా.. ఎన్ని నష్టాలు వచ్చినా మనిషి తట్టుకుని నిలబడగలడు. కానీ, ప్రేమ విషయంలో మాత్రం చిన్న చిన్న ఇబ్బందులు కూడా నరకం చూపిస్తాయి. ప్రేమించిన వారు దూరం అయితే, ఆ బాధ భరించటం కష్టం. అందుకే చాలా మంది ప్రాణాలు తీసుకుంటూ ఉంటారు. తాజాగా, గుజరాత్‌కు చెందిన ఓ మోడల్ ప్రేమలో విఫలమై ప్రాణాలు తీసుకుంది. ప్రియుడు దూరం అయ్యాడన్న బాధలో ఆమె ఈ నిర్ణయం తీసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే..గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన అంజలి వర్మోర్ అనే యువతి మోడలింగ్ చేస్తోంది. సోషల్ మీడియాలోనూ ఆమెకు మంచి ఫాలోయింగ్ ఉంది. ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఆమెను 37 వేల మంది ఫాలో అవుతున్నారు. గత కొద్దిరోజుల నుంచి అంజలి డిప్రెషన్‌లో ఉంది. ఈ నేపథ్యంలోనే శనివారం తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో వరుస పోస్టులు పెట్టింది. 'నీకు నేను ఏమీ కానని ఈ రోజే తెలిసింది' అంటూ ఓ పోస్టు పెట్టింది. మరో పోస్టులో .. 'మనం అన్నీ కోల్పోయినా అది పెద్ద మ్యాటర్ కాదు. కానీ, ప్రేమను కోల్పోతే మాత్రం అది చాలా బాధిస్తుంది'అంటూ ఆవేదన వ్యక్తం చేసింది. శనివారం ఇంట్లో ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకుంది. గదిలోకి వెళ్లిన అంజలి ఎంతకీ బయటకు రాకపోవటంతో కుటుంబసభ్యులు తలుపు బద్దలు కొట్టి లోపలికి వెళ్లారు. అంజలి ఉరికి వేలాడుతూ కనిపించింది. ఆమె చనిపోయిందని ధ్రువీకరించుకున్నాక పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అంజలి ప్రియుడి కోసం అన్వేషిస్తున్నారు.

## ఘోర ప్రమాదం.. లోకల్ రైలు నుంచి జారిపడి ఐదుగురి మృతి



ముంబయి లోకల్ రైల్లో రద్దీ కారణంగా ఐదుగురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయిన ఘటన దేశ ఆర్థిక రాజధాని ముంబయి నగరంలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. ముంబయి ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్ నుంచి థానేకు వెళ్తోన్న పుష్పక్ రైలులో విపరీతమైన రద్దీ ఉంది. దీంతో ఫుట్‌బోర్డ్ ప్రయాణం చేస్తూ పలువురు ప్రయాణికులు జారిపడ్డారు. వీరిలో ఐదుగురు చనిపోగా.. మరో 12 మంది గాయపడ్డారు. రైలు కంపార్టుమెంట్ లోపల అడుగుపెట్టడానికి కూడా ఖాళీ లేకపోవడంతో ప్రయాణికులు ఫుట్ బోర్డ్‌పై ప్రయాణిస్తూ ప్రమాదానికి గురయ్యారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. దివా నుంచి థానేకు వెళ్తోన్న లోకల్ రైలులో ప్రమాదవశాత్తూ ప్రయాణికులు జారిపడ్డారు. వీరిలో తీవ్రంగా గాయపడిన ఐదుగురు అక్కడకక్కడే మృతిచెందారు. ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న రైల్వే అధికారులు.. ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై విచారణ చేపట్టినట్టు ఉన్నతాధికారులు పేర్కొన్నారు. ఈ ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. తరుచూ రైలు ప్రమాదాలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ ఘటన నేపథ్యంలో ముంబయి లోకల్ రైలు ప్రయాణాల భద్రతను మెరుగుపర్చేందుకు రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ముంబై సబర్బన్ రైళ్లకు ఆటోమేటిక్ డోర్ క్లోజర్ సౌకర్యం కల్పించాలని నిర్ణయించింది. ప్రస్తుతం తయారీలో ఉన్న అన్ని బోగీలు ఇకపై ఆటోమేటిక్ డోర్ క్లోజర్ సదుపాయంతో వస్తాయి. ఇప్పటికే సేవలో ఉన్న అన్ని బోగీలకు పునఃరూపకల్పన చేసి వాటిలో కూడా డోర్ క్లోజింగ్ సదుపాయం అందించనున్నారు. ఈ చర్యలు ముంబయిలో నిత్యం ప్రయాణించే లక్షలాది ప్రయాణికుల భద్రతను పెంపొందించేందుకు తీసుకుంటున్న అనివార్యమైన మార్గాలు అని అధికారులు పేర్కొన్నారు. తెరిచి ఉండే డోర్లు వల్ల వందల మంది ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రైలు ప్రయాణ సమయంలో తలుపులు ఆటోమేటిక్‌గా మూసివేసే సాంకేతికత వల్ల ప్రయాణికులు కిందపడే ప్రమాదాలు తగ్గుతాయని నిపుణుల అభిప్రాయం. ముంబయిలోని %రాజ% లోకల్ రైళ్లలో ఇప్పటికే ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్ సదుపాయం ఉంది. ఇప్పుడు అదే సాంకేతికతను సాధారణ బోగీలకు కూడా విస్తరించనున్నారు. ఈ చర్యల ద్వారా రైలు ప్రయాణ భద్రత గణనీయంగా మెరుగుపడుతుందని భావిస్తున్నారు.

## మరణిస్తూ.. ఐదుగురికి కొత్త జీవితం



**బెంగళూరు-నవభూమి:** బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవాలను సేకరించిన వైద్యులు, ఐదుగురికి ప్రాణదానం చేశారు. బెంగళూరు నుంచి ఢిల్లీకి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ విమానం ద్వారా శనివారం కిడ్నీ, కార్నియాను తరలించినట్టు ఎయిర్ ఫోర్స్ అధికారి ఒకరు తెలిపారు. బెంగళూరులోని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కమాండ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తికి బ్రెయిన్‌డెడ్ అయినట్టు డాక్టర్లు నిర్ధారించారు. బంధువుల అంగీకారంతో అతని అవయవాలను సేకరించి, ఐదుగురికి జీవితం ప్రసాదించారు. ఓ కిడ్నీ, కార్నియాను ఢిల్లీలోని మిలిటరీ ఆస్పత్రికి ఎయిర్‌లిఫ్ట్ ద్వారా తరలించారు. మరో మూత్రపిండం, కార్నియా, స్కిన్ కోయిలాను బెంగళూరులోని విక్టోరియా ఆస్పత్రికి తరలించారు. బీజీఎస్ గ్లెనిగల్ ఆస్పత్రికి కాలేయాన్ని తరలించారు. జీవన సార్థకత కర్ణాటక సంస్థ సహకారంతో అవయవాలు అవసరమైన వారికి అందించే కార్యక్రమం పూర్తి చేశారు.

## అశ్లీల చిత్రాల్లో నటించాలని యువతికి టార్చర్



**కోల్‌కత్తా-నవభూమి:** పశ్చిమ బెంగాల్‌లో దారుణం వెలుగులోకి వచ్చింది. ఉద్యోగం పేరుతో ఒక యువతిని మోసం చేసి.. ఆమెను అశ్లీల చిత్రాల్లో నటించాలని బెదిరించారు. అందుకు ఆ యువతి ఒప్పుకోకపోవడంతో గత ఆరు నెలలగా ఆమెను చిత్రహింసలకు గురిచేశారు. ఈ దారుణానికి పాల్పడింది ఓ తల్లీకుమారుడు కావడం గమనార్హం. ఈ 6 నెలల్లో ఆ యువతిని నిత్యం చిత్రవధలకు గురి చేస్తూ.. 4 రోజులకు ఒకసారి మాత్రమే భోజనం పెట్టేవారని బాధితురాలు వెల్లడించింది. అయితే ఆ ఇంట్లో నుంచి అతి కష్టం మీద 6 నెలల తర్వాత ఎలాగోలా బయటపడిన బాధితురాలు.. ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగానే ఉన్నట్లు డాక్టర్లు వెల్లడించారు. అయితే ఆ యువతిని ఇంత హింసించిన తల్లీ కుమారుడు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన శ్వేతా ఖాన్.. ఆమె కుమారుడు ఆర్యన్ ఖాన్ కలిసి ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ పెట్టారు. కానీ వారు చేసేది మాత్రం.. అశ్లీల వీడియోల ఫిల్మ్ ప్రొడక్షన్ హౌస్ నిర్వహిస్తున్నారు. ఈవెంట్ మేనేజ్‌మెంట్ పేరు చెప్పి.. అమాయకులను ట్రాప్ చేసి వారితో అశ్లీల వీడియోలు తీస్తున్నారు. ఆ వీడియోలను ఇంటర్‌నెట్‌లో అప్‌లోడ్ చేసి డబ్బులు సంపాదిస్తున్నారు. అయితే ఇందుకోసం నిరుద్యోగులై, ఉద్యోగం తప్పనిసరైన యువతులకు అధిక వేతనాలు ఆశ చూపించి.. ఉద్యోగాల్లోకి తీసుకుని వారిని అశ్లీల చిత్రాల్లో నటించాలని ఒత్తిడి తీసుకువచ్చేవారు. అయితే 6 నెలల క్రితం పశ్చిమ బెంగాల్‌లోని 24 ఉత్తర పరగణా జిల్లాకు చెందిన 20 ఏళ్ల యువతి ఉద్యోగం కోసం ఫేస్‌బుక్‌లో ఆర్యన్ ఖాన్‌ను సంప్రదించింది. హౌరాలోని తమ ఫ్లాట్‌కు వస్తే ఉద్యోగం ఇస్తామని యువతిని ఆర్యన్ ఖాన్ నమ్మించాడు. అయితే ఉద్యోగం వస్తుందని నమ్మి.. అక్కడికి వెళ్లిన యువతి అక్కడే చిక్కుకుపోయింది. యువతిని మాటల్లోకి దించిన ఆర్యన్ ఖాన్ అతడి తల్లి శ్వేతా ఖాన్.. ఆమెను బార్ డ్యాన్సర్ వృత్తిలోకి దించేందుకు ప్రయత్నాలు చేశారు. ఆమెను ఒప్పించేందుకు శతవిధాలా ప్రయత్నించారు. వారు ఎంత చెప్పిన ఆ యువతి ఒప్పుకోకపోవడంతో వారిద్దరూ తీవ్ర ఆగ్రహానికి గురై ఆమెపై దాడి చేశారు. ఆ తర్వాత యువతి ఫోన్ లాక్కొని.. హౌరాలోని ఓ ఫ్లాట్‌లో బంధించారు. గత 6 నెలలగా యువతిని ఇనుపరాడ్డుతో తీవ్రంగా కొడుతూ నిత్యం చిత్ర హింసలకు గురి చేసేవారని బాధిత యువతి బయటపడిన తర్వాత వెల్లడించింది. నాలుగు రోజులకు ఒకసారే భోజనం పెట్టేవారని పోలీసులకు తన గోడును వెళ్లబోసుకుంది.

అయితే ఆ తల్లీకుమారుడి చెర నుంచి ఎలాగోలా తప్పించుకున్న బాధితురాలు.. వెళ్లి పోలీసులను ఆశ్రయించడంతో ఈ దారుణ సంఘటన 6 నెలల ఆల్యంగా బయటికి వచ్చింది. ఆ యువతి పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా ఉండటంతో పోలీసులు వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనకు కారణం అయిన నిందితులు శ్వేతా ఖాన్, ఆర్యన్ ఖాన్‌లు ప్రస్తుతం పారిపోయారని పోలీసులు వెల్లడించారు. వారి ఆచూకీని కనిపెట్టేందుకు స్పెషల్ టీమ్‌లను రంగంలోకి దించినట్లు తెలిపారు. శ్వేతా ఖాన్, ఆర్యన్ ఖాన్ సెక్స్ రాకెట్ నడుపుతున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందని పోలీసులు వివరించారు. ఈ ఘటన వెలుగులోకి రావడంతో మహిళల భద్రతపై మరోసారి తీవ్ర ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి.

## ఢిల్లీలో తొమ్మిదేళ్ల బాలికపై హత్యాచారం



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశ రాజధాని న్యూఢిల్లీలో ఘోరం జరిగింది. లైంగిక దాడికి గురై ప్రాణాలు కోల్పోయినతొమ్మిదేళ్ల బాలిక.. తన ఇంటికి సమీపంలోని మరో ఇంట్లోని సూట్‌కేస్‌లో శవమై కనిపించింది. న్యూఢిల్లీలోని దయాల్‌పూర్ ప్రాంతంలో శనివారం రాత్రి వెలుగు చూసిన ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం.. దయాల్‌పూర్ ప్రాంతానికి చెందిన ఓ బాలిక తమ ఇంటికి సమీపంలో నివసించే బంధువులకు ఐసు ముక్కలు ఇచ్చేందుకు శనివారం సాయంత్రం ఏడు గంటలప్పుడు వెళ్లింది. అలా వెళ్లిన బాలిక ఎంతసేపటికి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు బాలిక కోసం గాలించడం మొదలుపెట్టారు. సమీపంలోని ఓ అపార్ట్‌మెంట్‌లోకి బాలిక వెళ్లిందని తెలియడంతో దాని తాళం పగలుగొట్టి లోపలికి వెళ్లారు.

ఆ ఇంట్లోని ఓ గదిలో రక్తం మరకలతో ఉన్న ఓ సూట్‌కేసు కనిపించడంతో దానిని తెరిచి చూడగా.. బాలిక కనిపించింది. రక్త గాయాలతో సూట్‌కేసులో అపస్మారక స్థితిలో బాలికను తండ్రి హుటాహుటిన సమీపంలోని ఓ ఆస్పత్రికి తరలించగా.. బాలిక అప్పటికే మరణించిందని వైద్యులు చెప్పారు. దీనిపై బాలిక తండ్రి ఇచ్చిన సమాచారంతో ఆస్పత్రికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇక, బాలిక మృతదేహం దొరికిన ఇంట్లోని వ్యక్తులు ప్రస్తుతం పరారీలో ఉండగా... వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## పాలకూరతో లాభాలు







ఆరోగ్యాన్ని ప్రసాదించడంలో 'పాలకూర'ది ప్రత్యేక స్థానం. ఆకుకూరల్లోనే.. ఇదో దివ్యౌషధం! శరీరానికి కావాల్సిన అన్నిరకాల విటమిన్లు, ఖనిజాలకూ ఇది నిలయం. అలాంటి పాలకూరను తినడం వల్ల కలిగే 'పది' అద్భుతమైన ప్రయోజనాలు ఇవి.

ఐరన్ : రక్తంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తిని పెంచడంలో ఐరన్ కీలకపాత్ర పోషిస్తుంది. 100 గ్రాముల పాలకూర తీసుకుంటే 2.7 మిల్లీ గ్రాముల ఐరన్ మన శరీరానికి లభిస్తుంది.

కాల్షియం: మహిళల్లో కాల్షియం లోపిస్తే.. ఎముకలు బలహీనంగా మారుతాయి. ఇక గర్భస్థ శిశువులో ఎముకలు, దంతాల ఎదుగుదలకు కాల్షియం అత్యవసరం. 100 గ్రాముల పాలకూర ద్వారా 99 మైక్రో గ్రాముల కాల్షియం దొరుకుతుంది. ఫైబర్: జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో ఫైబర్‌కు సాటి ఏదీ లేదు. మలబద్దకం సమస్యను తగ్గించడంలోనూ ముందుంటుంది. పాలకూరలో కేలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది మంచి ఆహారం. 100 గ్రాముల పాలకూర తినడం ద్వారా 2.2 గ్రాముల ఫైబర్ మన శరీరానికి అందుతుంది. పొటాషియం: శరీరంలో వివిధ జీవక్రియల నిర్వహణలో పొటాషియం పాత్ర ఎంతో కీలకం. రక్తపోటును అదుపులో ఉంచి, గుండె జబ్బులను నిరోధిస్తుంది. ముఖ్యంగా.. పోస్ట్ మెనోపాజ్ దశలో ఉన్న మహిళలకు ఇది అత్యవసర పోషకం. 100 గ్రాముల పాలకూరను తీసుకోవడం ద్వారా 558 మిల్లీ గ్రాముల పొటాషియం పొందవచ్చు.

ఫోలెట్: పిల్లల కోసం ప్రయతిస్తున్నవారికీ, గర్భిణులకూ ఫోలెట్ అవసరమని వైద్యులు చెబుతున్నారు. గర్భస్థ పిండం ఎదుగుదలకు, అభివృద్ధికి అవసరమైన ముఖ్యమైన పోషకాలలో ఫోలెట్ కూడా ఒకటి.

# వారసత్వ కట్టడాలకు వసంత శోభ





అందాలు కోల్పోయి వెలవెలబోతున్న అపూర్వ కట్టడాలకు నగిషీలద్దే ప్రణాళికలు రచించడం ఆమె వృత్తి. ఆ శిథిల భవనాల చరిత్రను గుర్తు చేస్తూ ప్రజల్లో చైతన్యం తేవడం ఆమె ప్రవృత్తి. హైదరాబాద్‌కు శంకుస్థాపన చేసిందెన్నడు? అనడిగితే మహమ్మద్ కులీకుతుబ్‌షాను మాత్రమే కాదు ఆ చరిత్రను అన్వేషిస్తున్న ఆమెనూ గూగుల్ పరిచయం చేస్తుంది. ఆమె పేరు వసంత శోభ. శిశిరంలా శిథిలమవుతున్న వారసత్వ సంపదకు వసంత సంతసాన్ని పంచుతున్న ఆర్కిటెక్ట్‌ను 'జిందగీ' పలకరించింది. ఆ విశేషాలు ఆమె మాటల్లోనే..

మా అమ్మ తురగా జానకీ రాణి.. రేడియో జర్నలిస్ట్. రచయిత్రి కూడా. ఆల్ ఇండియా రేడియోలో ప్రోగ్రామ్ ప్రొడ్యూసర్‌గా చేరి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదవీ విరమణ చేసింది. అమ్మను 'రేడియో అక్కయ్య' అని పిలిచేవారు. బాలానందం, బాలవినోదం కార్యక్రమాలు నిర్వహించేది. మా నాన్న తురగా కృష్ణమోహన్ రావు కూడా జర్నలిస్ట్. ఆంధ్రపత్రికలో కాలమిస్ట్, రేడియోకు కరస్పాండెంట్‌గా పని చేసేవారు. చిన్నప్పుడు అమ్మతోపాటు రేడియో కార్యక్రమాల కోసం రేడియో స్టేషన్‌కు వెళ్లేవాళ్లం. నేను, మా అక్క ఉష సంగీతం, నృత్యం నేర్చుకున్నాం. నాటకాలు కూడా వేసేవాళ్లం. మా అమ్మమ్మ చలం మేనకోడలు. సాహిత్య వాతావరణంలో పెరగడం వల్ల మా అమ్మ కూడా రచయిత్రి అయింది. మా అక్కపైనా అదే ప్రభావం ఉంది.

**ఒక హీరో చూపిన దారి**

స్కూల్లో చదివే రోజుల్లో దూరదర్శన్‌లో ఒక సీరియల్ వచ్చేది. అందులో కథా నాయకుడు ఆర్కిటెక్ట్. జీప్‌లో తిరుగుతూ, పాత కట్టడాల డ్రాయింగ్ వేస్తుండేవాడు. ఓహో 'ఆర్కిటెక్ట్' అనే ఉద్యోగి ఒకరు ఉంటారని అప్పుడు తెలిసింది. పెద్దయ్యాక నేనూ ఆర్కిటెక్ట్ కావాలనుకున్నాను.

ఇంటర్మీడియెట్ తర్వాత ఆర్కిటెక్చర్ తీసుకుంటానని అమ్మతో చెప్పాను. తను కాదనలేదు. బాగా సపోర్ట్ చేసింది. అయితే, మా ఇంట్లో సంగీతం, సాహిత్యం, నృత్యం, నాటక కళలు ఉన్నాయి. కానీ బొమ్మలు గీయడం ఎప్పుడూ నేర్పలేదు. ఆర్కిటెక్చర్ కోసం బొమ్మలు గీయడం నేర్చుకున్నాను. ఆర్కిటెక్చర్ అయిదేండ్లు చదివాను. తర్వాత నేషనల్ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (న్యూఢిల్లీ)లో మాస్టర్ డిగ్రీలో చేరాను. ఆర్కిటెక్చరల్ కన్జర్వేషన్ స్పెషలైజేషన్ తీసుకున్నాను.

**అధికారులు అడ్డుకున్నారు**

చదువు పూర్తయ్యాక హైదరాబాద్ వచ్చాను. ఉస్మానియా యూనివర్సిటీ, వరల్డ్ మాన్యుమెంట్స్ ఫండ్‌కు 2001 నుంచి 2005 వరకు ఆర్కిటెక్చరల్ కన్సల్టెంట్‌గా పనిచేశాను. వరల్డ్ మాన్యుమెంట్స్ ఫండ్ వాళ్లు దర్బార్ హాల్ పరిరక్షణకు నిధులు ఇస్తామన్నారు. దాని నిబంధనలకు అనుగుణంగా పరిరక్షణ పనులు ఎలా చేపట్టాలో డీపీఆర్ రూపొందించాను. ఆ ప్రాజెక్ట్ చేస్తూనే పాయిగా టూంబ్స్ డ్రాయింగ్స్ చేశాను.

సిటీలో ఉన్న చిన్న చిన్న భవనాల పరిరక్షణ పనులతోపాటు గోల్కొండ గురించి రీసెర్చ్ ప్రాజెక్ట్ ఒకటి చేశాం. అప్పుడు గోల్కొండ కోట డ్రాయింగ్స్ తీశాం. ఈ పనులు చేస్తున్నప్పుడే హైదరాబాద్‌ను వరల్డ్ హెరిటేజ్ సిటీ చేయాలనే ప్రతిపాదన చేశాను. నా దగ్గర ఉన్న డ్రాయింగ్స్ అన్నీ చూపి, హైదరాబాద్‌కు ఆ అర్హత ఉందని చెప్పాను. నా ప్రతిపాదనలు ప్రభుత్వం ముందు ఉంచాలని ప్రయత్నిస్తే అధికారులు అడ్డుకున్నారు. అసదుద్దీన్ ఓవైసీ సహకారంతో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశాను. వారసత్వ కట్టడాలకు అంత ప్రాధాన్యం ఇస్తే ఆ తర్వాత అభివృద్ధి కార్యక్రమాలకు సమస్యలు వస్తాయని ప్రభుత్వం పట్టించుకోలేదు.

**సికింద్రాబాద్ ద్విశతాబ్ది వేడుకలు**

బ్రిటిష్ రెసిడెన్సీ కన్జర్వేషన్ పనిలో ఉన్నప్పుడు సికింద్రాబాద్ నగరం ఏర్పాటుపై నిజాం ఫర్మానా గుర్తించాను. దానిని వెలుగులోకి తెచ్చాను. దాని ఆధారంగా 2006 జూన్ 3న సికింద్రాబాద్‌కు రెండు వందల ఏండ్ల ఉత్సవాలు జరిగాయి. హైదరాబాద్‌లో ఉన్నట్టే లక్నోలో కూడా ఒక బ్రిటిష్ రెసిడెన్సీ ఉంది. లక్నో రెసిడెన్సీ జాతీయ వారసత్వ పరిరక్షిత కట్టడాల జాబితాలో ఉంది. అదేకాలం నాటి హైదరాబాద్ రెసిడెన్సీ మాత్రం హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (నేటి హెచ్ఎండీఏ) రక్షిత కట్టడాల జాబితాలో ఉంది. అది కూడా సెకండ్ గ్రేడ్ లిస్ట్‌లో! అంత గొప్ప ప్యాలెస్ పరిరక్షణ పట్ల మన వాళ్లకున్న బాధ్యతేమిటో దీంతోనే తెలిసిపోతుంది. ఈ పరిస్థితి పోవాలని 2006లో హైకోర్టులో కేసు వేశాను. ఆ తర్వాత హైదరాబాద్ రెసిడెన్సీ రాష్ట్ర ప్రభుత్వ పరిరక్షిత కట్టడాల జాబితాలో చేరింది!

**సెకండ్ ఇన్నింగ్స్**

ఆర్కిటెక్చరల్ అర్బన్ ప్లానింగ్ స్పెషలైజేషన్‌తో రెండో పీజీ చదివాను. దీని తర్వాత కమ్యూనిటీ ప్రాజెక్టులు చేశాను. క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సీఆర్‌డీఏ) కోసం కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలో మాస్టర్ ప్లాన్‌కి నేను హెరిటేజ్ కన్సల్టెంట్‌గా పనిచేశాను. ఒకప్పుడు కేవలం భవనాల పరిరక్షణే చేసేదాన్న. ఇప్పుడు ఒక ప్రాంతంలోని వారసత్వ కట్టడాలను పర్యాటకంగా, సాంస్కృతికంగా ఉపయోగించుకునే కన్సల్టెంట్‌గా పనిచేస్తున్నాను. ఆ పరిధిలో ఉన్న వారసత్వ కట్టడాలను పరిశీలించాను. వాటిలో ఏవి హోటళ్లుగా ఉపయోగించుకోవచ్చు, వేటిని పర్యాటక ఆకర్షణగా అభివృద్ధి చేయొచ్చో నివేదిక ఇచ్చాను. నూజివీడు వీణ, కొండపల్లి బొమ్మలు, ఆహారం, కళలను కూడా ఈ అభివృద్ధిలో భాగం చేస్తూ హస్తకళలకు ఉపాధి అవకాశాలు పెంచేలా మాస్టర్ ప్లాన్‌కి కావాల్సిన డీపీఆర్ రూపొందించాను.

కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) రీజియన్‌లో కూడా ఆర్కిటెక్చరల్ కన్సల్టెంట్‌గా పనిచేశాను. ఆ సందర్భంలో వరంగల్లు, హన్మకొండ, కాజీపేటలోని వారసత్వ కట్టడాలను సర్వే చేశాను. ఓరుగల్లు కోటలో మూడో గోడ గురించి పుస్తకాల్లో ఉంది. ఆ గోడ ఆనవాళ్లను 12 కిలోమీటర్ల మేర గుర్తించాం. అది మాకు గొప్ప డిస్కవరీ. కర్ణాటక ప్రభుత్వం గుల్బర్గా సిటీ డెవలప్‌మెంట్ కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించమని అడిగింది. అది పూర్తిగా హెరిటేజ్ బేస్డ్ మాస్టర్ ప్లాన్. వారసత్వ కట్టడాలను కాపాడుకుంటూ నగరంలో వసతులు కల్పిస్తూ చేపట్టే అభివృద్ధి గురించి రిపోర్ట్, పాలసీ రూపొందించాం.

ఈ ప్రయాణంలో అనేక సంస్థల్లో చేరాను. హెరిటేజ్ క్లబ్స్ స్థాపించాను. వాటి సహకారంతో వారసత్వ కట్టడాల పరిరక్షణ పట్ల ప్రభుత్వాలే కాదు ప్రజలూ బాధ్యతగా ఉండాలని అవగాహన కల్పిస్తున్నాను. ఆర్కిటెక్చర్‌లో చేరిన రోజుల్లో నాపై సాహిత్యం, కుటుంబ ప్రభావం పెద్దగా లేవని అనుకునేదాన్ని. వారసత్వ కట్టడాల విశ్లేషణ చేయడంలో మిగతా వాళ్ల కంటే వైవిధ్యంగా ఆలోచిస్తాను. వాయిస్ ఆఫ్ హెరిటేజ్ ప్రోగ్రామ్‌లో చాలా తేలిగ్గా మాట్లాడేస్తాను. ఆర్కిటెక్ట్‌గా బొమ్మలు గీయడం కంటే రాయడం, మాట్లాడటం తేలిక! మిగతా ఆర్కిటెక్చరల్ కన్జర్వేటర్స్ కంటే మెరుగ్గా ఉండటానికి కారణం మా ఇంట్లో వాతావరణమే. ఎదిగే వయసులో చదివిన సాహిత్యం ఏదో ఒక విధంగా మనపై ప్రభావం చూపుతుందని ఇప్పుడు అర్థమైంది. వెనక్కి తిరిగి చూస్తే సాహిత్యం, కళల ప్రభావం నా మీదా ఉందని తెలిసింది! ఏ రంగంలో ఉన్నా మనం చదివినవి, విన్నవి ఎంతోకొంత మనపై ప్రభావం చూపుతాయని అనుభవమైంది. అప్పట్లో.. హైదరాబాద్ ఎప్పుడు పుట్టిందనే చర్చ ఆన్‌లైన్‌లో జరుగుతున్నది. చాలామంది మహమ్మద్ కులీకుతుబ్‌షా చార్మినార్‌కు శంకుస్థాపన చేసిన తేదీని ఇంగ్లిష్ క్యాలెండర్‌లో ఏ తేదీన ఉందో చూసి అదే రోజును హైదరాబాద్ పుట్టినరోజుగా పరిగణించాలంటున్నారు. కులీకుతుబ్‌షా చాంద్రమానాన్ని ప్రామాణికం చేసుకుని హైదరాబాద్‌కి శంకుస్థాపన చేశాడు. కాబట్టి అదే క్యాలెండర్‌ని పాటిస్తే సరిపోతుందని, మొహర్రం నెలలో మొదటి రోజున హైదరాబాద్ నగరానికి శంకుస్థాపన చేసిన శిలాఫలకం ఉంది. దానిని అనుసరించి ఏటా అదే రోజున హైదరాబాద్ పుట్టిన రోజు జరపాలని సూచించాను. నా ప్రతిపాదనకు ఎక్కువమంది అంగీకారం చెప్పారు. నేటికీ అదే విధానం కొనసాగుతున్నది.

# వేపుళ్లు ఆరోగ్యాన్ని వేయించొద్దు



పళ్లెంలో వేపుడు ముక్కలు చూస్తూనే నోట్లో నీళ్లూరిపోతుంటాయి. కమ్మగా కరకరలాడుతూ.. కాస్త కారంకారంగా ఉండే వేపుడు కూర వడ్డిస్తానంటే వద్దనే వాళ్లు ఎవరు? ఈ వేపుళ్లను వేగంగా వండెయ్యొచ్చు. పెద్ద ఖర్చు అవ్వదు. పైగా అంతా ఇష్టంగా తింటారు. అందుకే ప్రపంచవ్యాప్తంగా ఎక్కడకు వెళ్లినా హోటళ్లలో, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో ఈ వేపుడు వంటకాలదే తొలి దర్శనం! అలూ చిప్స్, ఫ్రెంచ్ ఫ్రైస్.. ఫ్రైడ్ ఫిష్.. చికెన్ స్ట్రిప్స్.. చీజ్ స్టిక్స్.. రుచి విషయంలో వీటి గురించి మరో ఆలోచనేం అక్కర్లేదు. కానీ మరగకాగిన నూనెలో ముంచి తీసే ఈ రకం వేపుడు వంటకాలు ఆరోగ్యానికి మాత్రం అస్సలు మంచివి కావని వైద్యపరి శోధనా రంగం స్పష్టంగా హెచ్చరిస్తోంది. ఎందుకిలా? ఏమిటి వీటితో నష్టం?

**తొలి ముప్పు క్యాలరీల తంటా**

వేపుడు కూరల నుంచి వచ్చే క్యాలరీలు చాలా ఎక్కువ. ఎందుకంటే ముక్కలను వేడివేడి నూనెలో ముంచి తీసినప్పుడు వాటిలో ఉండే నీరంతా ఆవిరైపోతుంది, ఇదే సమయంలో అవి నూనెను బాగా పీల్చుకుంటాయి. నూనె వంటి కొవ్వుల నుంచి మనకు అందే శక్తి (అంటే క్యాలరీలు) చాలా చాలా ఎక్కువ. అందుకే ఉడికించటం, నిప్పుల మీద కాల్చటం వంటి ఇతరత్రా పద్ధతుల్లో వండిన వాటికంటే నూనె వేపుళ్ల నుంచి మనకు చాలా ఎక్కువ క్యాలరీల శక్తి అందుతుంది. చిన్న ఉదాహరణ చూద్దాం. 100 గ్రాముల బంగాళదుంప ముక్కలను ఉడికించామనుకోండి. దాన్నుంచి మనకు దాదాపు 93 క్యాలరీల శక్తి అందుతుంది, కొవ్వు పెద్దగా ఉండదు. అదే ఆలూ ముక్కలను వేడివేడి నూనెలో వేసి బాగా కరకరలాడేలా వేయించామనుకోండి (డీప్ ఫ్రై). వాటి నుంచి దాదాపుగా 17 గ్రాముల కొవ్వు, 319 క్యాలరీల శక్తి అందుతాయి. అలాగే 100 గ్రాముల చేప ముక్కలను ఉడికిస్తే వాటి నుంచి 105 క్యాలరీల శక్తి, 1 గ్రాము కొవ్వు మాత్రమే అందుతాయి. అదే చేప ముక్కలను నూనెలో వేయిస్తే 232 క్యాలరీల శక్తి, 12 గ్రాముల వరకూ కొవ్వు అందుతాయి. కాబట్టి మనం వండే పద్ధతి వల్ల కొవ్వు, క్యాలరీలు పెరిగిపోతాయని, తరచూ వేపుళ్లను తింటుంటే దీనివల్ల వూబకాయం, మధుమేహం వంటి చాలా రకాల సమస్యలు పొంచి ఉంటాయని గుర్తించాలి.

**జబ్బులూ రుచి చూడాల్సి రావచ్చు!**

– గుండె జబ్బులు: వేపుడు పదార్థాలు ఎంత తరచుగా తింటుంటే గుండె జబ్బుల ముప్పు అంత ఎక్కువగా పెరుగుతోందని ఇటీవలి కాలంలో జరిగిన రెండు అతి పెద్ద అధ్యయనాల్లో గుర్తించారు. తరచూ వేపుళ్లు తింటున్న వారిలో హైబీపీ సమస్య ఎక్కువగా ఉంటోంది, మరోవైపు మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) స్థాయిలు ఉండాల్సినంత ఉండటం లేదు. ఈ రెండూ గుండె జబ్బుల ముప్పును పెంచుతున్నాయి.

**మధుమేహం:** వేపుడు పదార్థాలను వారానికి ఒకసారి తింటున్న వారితో పోలిస్తే– వారానికి 4–6 సార్లు తింటున్న వారిలో మధుమేహం వచ్చే ముప్పు 39% అధికంగా ఉంటోంది. వేపుడు పదార్థాల్లో ఉండే ట్రాన్స్ ఫ్యాట్స్ తరహా కొవ్వుల వల్ల బరువు పెరగటంతో పాటు ఆకలిని నియంత్రించే హార్మోన్లు కూడా అస్తవ్యస్తమైపోతున్నాయని, ఇది మధుమేహం, వూబకాయాలకు దారి తీస్తోందని గుర్తించారు.

లి క్యాన్సర్లు: వండేప్పుడు ఆహారపదార్థాలను అత్యధిక ఉష్ణోగ్రతల వద్దకు తీసుకువెళుతున్నప్పుడు దానిలో 'ఆక్రిలమైడ్' అనే విషతుల్యం తయారవుతుంది. పొగలొస్తున్న నూనెల్లో వేయించటం, కణకణ మండే నిప్పుల మీద కాల్చటం, మాడ్చటం వంటివన్నీ ఈ రకమైన రసాయనిక చర్యకు ఆస్కారం ఇస్తున్నట్టు పరిశోధకులు గుర్తించారు. ముఖ్యంగా ఆలుగడ్డల వంటి వాటిలో ఉండే పిండిపదార్థాలు, చక్కెరలు, ఆస్పరాజిన్ అనే అమైనో ఆమ్లం– ఇలాంటి వాటన్నింటి మధ్యా రసాయన చర్యలు జరిగి 'ఆక్రిలమైడ్' తయారవుతోంది.

ఇది చాలా రకాల క్యాన్సర్లకు కారణమవుతోందని జంతువులపై జరిగిన పలు అధ్యయనాల్లో తేలింది. దీని ప్రభావం మనుషుల మీద ఎలా ఉంటోందన్న దిశగా ప్రస్తుతం పరిశోధనలు జరుగుతున్నాయి. వేపుళ్ల వల్ల క్యాన్సర్ రాదని మాత్రం ఇంత వరకూ ఎవరూ నిర్ధారించలేదు.

**మరో ముప్పు ట్రాన్స్ ఫ్యాట్స్ తిప్పలు**

వంట నూనెలను మరగకాచినప్పుడు అధిక ఉష్ణోగ్రతల వద్ద దానిలో రసాయనిక స్వభావం మారిపోయి అవి 'ట్రాన్స్ ఫ్యాట్స్' రకం కొవ్వులుగా మారిపోతాయి. ఈ తరహా కొవ్వులను మన శరీరం తేలికగా అరిగించుకోలేదు. ఫలితంగా గుండె జబ్బులు, క్యాన్సర్, మధుమేహం వంటి చాలా రకాల ఆరోగ్య సమస్యలు బయల్దేరతాయి. బయట ప్యాకెట్లలో దొరికే వేపుడు పదార్థాలతో కూడా ఈ రకం సమస్య తప్పదు. పైగా ఎక్కువ కాలం నిల్వ ఉంచేందుకు తయారీదారులు వాటిని అధిక పీడనంతో హైడ్రోజెన్ వాయువును ఉపయోగించి ప్రత్యేక పద్ధతిలో వండుతారు. దీన్నే 'హైడ్రోజినేషన్' అంటారు. దీనివల్ల కూడా ఆయా వేపుడు పదార్థాల్లో ట్రాన్స్ ఫ్యాట్స్ తరహా కొవ్వుల స్థాయి పెరిగిపోతుంది. మరో పెద్ద సమస్య ఏమంటే– వంట నూనెలను మన ఇళ్లలోనూ, హోటళ్లలో కూడా ఒక్కసారే వాడరు. అవసరమైనప్పుడల్లా మరగకాచి వండుతుంటారు, మళ్లీ భద్రపరుస్తుంటారు. ఇలా ఒకసారి కాచిన నూనెనే మళ్లీ మళ్లీ వేడి చేస్తుండటం వల్ల వాటిలోని ప్రమాదకర ట్రాన్స్ ఫ్యాట్స్ స్థాయులు మరింతగా పెరిగిపోతున్నాయని పరిశోధకులు స్పష్టంగా గుర్తించారు. వేపుళ్లు వండాలంటే నూనెను విపరీతంగా కాచక తప్పదు, ఆ నూనెతో ఈ తరహా అనారోగ్యకరమైన ముప్పులూ తప్పవు. మరి మనమేం చెయ్యాలి?


# కారులో ఎక్కువగా ప్రయాణిస్తున్నారా..

## క్యాన్సర్ ముప్పు పొంచి ఉందట జాగ్రత్త..!



తరచూ కారు ప్రయాణాలతో క్యాన్సర్ ముప్పు పొంచి ఉందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఈ రోజుల్లో చాలామంది కారు ప్రయాణాలే చేస్తున్నారు. ఎక్కువ మంది కార్లలో వెళ్లేందుకే ఇష్టపడుతున్నారు. విందులు, వినోదాలు, టూర్లకు వెళ్లాలంటే తప్పకుండా కార్లనే వినియోగిస్తున్నారు. అయితే, కార్లలో ఎక్కువసేపు జర్నీ చేయడం, అదీ కారు అద్దాలు వేసుకుని వెళ్లడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. కారు క్యాబిన్లు క్యాన్సర్ కారక విష వాయువులతో నిండి ఉంటాయని తాజాగా అధ్యయనాలు చెబుతున్నాయి.

**క్యాన్సర్ కారకాలు**



అమెరికాలో ఇటీవల నిర్వహించిన పీర్ రివ్యూడ్ రిసెర్చ్ సంచలన విషయాలను వెల్లడించింది. క్యాబిన్‌లోని గాలిలో అత్యంత ప్రమాదకరమైన రసాయనాలు ఉంటున్నట్లు తేల్చింది. ఈ వాయువులను పీల్చడంవల్ల కారులో ప్రయాణిస్తున్న వాళ్లు తీవ్రమైన అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉంది. కారు క్యాబిన్‌లో క్యాన్సర్‌కు కారణమయ్యే కెమికల్స్ ఉత్పత్తి అవుతున్నాయని వివరించింది. అమెరికాలోని సుమారు 30 రాష్ట్రాల్లో నిర్వహించిన పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది. ముఖ్యంగా 2015 నుంచి 2022 వరకు మార్కెట్లోకి వచ్చిన కార్లపై ఈ అధ్యయనం నిర్వహించారు.

**ఆ కెమికల్స్‌తో ముప్పు**

కార్లు అగ్ని ప్రమాదానికి గురైనప్పుడు క్యాబిన్లో మంటలు వ్యాపించకుండా ఫ్లేమ్ రిటార్డెంట్ కెమికల్స్ ఉపయోగిస్తారు. సీట్లు, ఇంటీరియర్ తయారీలోనూ దీనిని వినియోగిస్తారు. రక్షణ కోసం వాడే ఈ కెమికల్స్ కారణంగానే ఇప్పుడు క్యాన్సర్ ముప్పు తలెత్తుతున్నదని నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో నడిచే 99 శాతం కార్లలో అనే ఫ్లేమ్ రిటార్డెంట్ రసాయనాన్ని వాడుతున్నారు. దాంతోపాటు మరో రెండు ఫ్లేమ్ రిటార్డెంట్లను కూడా ఉపయోగిస్తున్నారు. ఈ రసాయనాలు క్యాన్సర్‌కు కారణమవుతున్నాయి.

**రోజుకో గంట కూడా ప్రమాదమే..**

సగటున రోజుకు ఒక గంట కారు జర్నీ చేసినా ఆరోగ్యానికి ప్రమాదమేనని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ ప్రయాణాలు చేసే వ్యక్తులు, పిల్లలపై ఈ ప్రభావం తీవ్రంగా పడుతుందంటున్నారు. ముఖ్యంగా శ్వాస సంబంధ సమస్యలు ఏర్పడుతాయని చెబుతున్నారు. పిల్లల్లో తక్కువ పెరుగుదల, ఉబ్బసం, నరాల బలహీనత, ఊబకాయం సహా పలు ఇబ్బందులు తలెత్తుతాయంటున్నారు. ఫ్లేమ్ రిటార్డెంట్ల వినియోగంవల్ల పిల్లల్లో శక్తి గణనీయంగా తగ్గుతున్నట్లు పరిశోధకులు వెల్లడించారు. నిజానికి పెద్దల కంటే పిల్లలు ఎక్కువగా శ్వాస తీసుకుంటారు. దీంతో వారి మీద ఫ్లేమ్ రిటార్డెంట్ కెమికల్స్ ప్రభావం అధికంగా ఉంటుంది.

**వేసవిలో పరిస్థితి దారుణం**

వేసవిలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని పరిశోధకులు తెలిపారు. విపరీతమైన వేడి కారణంగా కారు క్యాబిన్‌లో విష రసాయనాలను విడుదల చేసే వాయువులు పెరుగుతాయని వెల్లడించారు. వేసవిలో మరిన్ని శ్వాస సమస్యలు ఏర్పడే అవకాశం ఉందంటున్నారు. పరిస్థితి మరింత తీవ్రమైతే క్యాన్సర్ సోకే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

**ఎలా కాపాడుకోవాలి..?**

కారు క్యాబిన్‌లో విడుదలయ్యే విష రసాయనాల నుంచి కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా కాపాడుకోవచ్చు. వీలైనంత వరకు షెడ్లు, గ్యారేజీలలో కార్లు పార్కింగ్ చేసే సమయంలో విండోలు ఓపెన్ చేసి పెట్టాలి. టాక్సిక్ ఫ్లేమ్ రిటార్డెంట్ వాడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. జర్నీకి కొద్ది సేపటి ముందు కారు అద్దాలు ఓపెన్ చేయాలి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11 హైదరాబాద్ మంగళవారం 10 । జూన్ । 2025

## స్టాక్ మార్కెట్‌లో నాలుగో రోజు ర్యాలీ.. 256 పాయింట్లు పెరిగిన



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్లలో వరుసగా నాలుగో రోజు ర్యాలీ కొనసాగింది. ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ నిర్ణయం తర్వాత మార్కెట్లు పుంజుకున్నాయి. సీఆర్‌ఆర్ తగ్గింపు తదితర నిర్ణయాలు మార్కెట్‌లో పెట్టుబడిదారులను ఆకర్షించాయి. ఈ క్రమంలో వారంలోని తొలిరోజైన సోమవారం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే 30-షేర్ల బీఎస్‌ఈ సెన్సెక్స్ 82,574.55 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,369.24 పాయింట్ల కనిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 82,669.00 పాయింట్లకు పెరిగింది. చివరకు 256.22 పాయింట్లు పెరిగి 82,445.21 పాయింట్ల వద్ద ముగిసింది.నిఫ్టీ 100.15 పాయింట్లు పెరిగి.. 25,103.20 పాయింట్ల వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,667 షేర్లు లాభపడగా.. 1,374 షేర్లు పతనమయ్యాయి. రియల్టీ మినహా అన్ని ఇతర రంగాల సూచీలు ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, పీఎస్‌యూ బ్యాంక్ ఒక్కొక్కటి ఒకశాతం వరకు పెరిగాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం వరకు జంప్ చేశాయి. బజాజ్ ఫైనాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, జియో ఫైనాన్షియల్, ట్రెంట్ నిఫ్టీలో ప్రధాన లాభాలను ఆర్జించగా, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్ కంపెనీ, ఎం అండ్ ఎం, అదానీ పోర్ట్స్, ఎటర్నల్ నష్టపోయాయి.

## లక్కంటే ఇదే..రూ.16 వేల పెట్టుబడితో రెండేళ్లలో రూ.56 లక్షల ప్రాఫిట్..



**న్యూఢిల్లీ-నవభూమి:** స్టాక్ మార్కెట్లో చిన్న కంపెనీల పెన్నీ స్టాక్స్ చాలా ఉంటాయి. అప్పుడప్పుడు ఇవే స్టాక్స్ ధరలు అనూహ్యంగా భారీగా పెరిగిపోతాయి. ఇవి ప్రారంభంలో వెలకట్టలేనివిగా అనిపించినా, సరైన టైం వచ్చినప్పుడు మాత్రం అమాంతం పైకి వెళ్తాయి. ఇప్పుడు కూడా అలాగే శ్రీ అధికారి బ్రదర్స్ టెలివిజన్ నెట్‌వర్క్ కంపెనీ స్టాక్ రెండేళ్లలోనే దాదాపు 32,000 శాతానికిపైగా పెరిగింది. దీంతో ఈ కంపెనీలో పెట్టుబడులు చేసిన పలువురు ఇన్వెస్టర్లు కోటీశ్వరులుగా మారిపోయారు. మరికొంత మంది లక్షాధికారులు అయ్యారు.


అసాధారణ పెరుగుదల..శ్రీ అధికారి బ్రదర్స్ టెలివిజన్ నెట్‌వర్క్ స్టాక్ రెండేళ్లలో చూపిన పెరుగుదల నిజంగా షాకింగ్ అని చెప్పవచ్చు. ఎందుకంటే జూన్ 9, 2023న దీని ఒక్కో షేరు ధర రూ.1.64గా ఉండగా, జూన్ 9, 2025 నాటికి రూ.566.55కి చేరుకుంది. ఈ వృద్ధి రేటు లెక్కించినట్లయితే, స్టాక్ ధరలో సుమారు 32,998% పెరుగుదల కనిపిస్తుంది. అంటే, రూ.1.64 పెట్టుబడి పెట్టిన పెట్టుబడిదారుడు రెండేళ్లలో ఒక్కో షేరుకు రూ.566.55 లాభం పొందాడు. ఇటువంటి లాభాలు స్టాక్ మార్కెట్‌లో చాలా అరుదుగా కనిపిస్తాయి. ఇది శ్రీ అధికారి బ్రదర్స్ స్టాక్ విషయంలో నిజం అయ్యింది.

రూ.56 లక్షల లాభం ఎలా..ఈ స్టాక్‌లో పెట్టుబడి చేసిన వారికి లాభాలు ఎలా వచ్చాయో ఇక్కడ చుద్దాం. ఒక పెట్టుబడిదారుడు జూన్ 9, 2023న శ్రీ అధికారి బ్రదర్స్ టెలివిజన్ నెట్‌వర్క్‌లో 10,000 స్టాక్స్‌ను కొనుగోలు చేశాడనుకుందాం. అప్పటి ధర రూ.1.64 కాబట్టి, అతని మొత్తం పెట్టుబడి ఖర్చు 10,000 ఐ 1.64 = రూ.16,400 అవుతుంది. దానిని రెండేళ్ల పాటు ఉంచితే ఇప్పుడు, జూన్ 9, 2025 నాటికి ఒక్కో షేరు ధర రూ.566.55కి చేరుకుంది. కాబట్టి, అతని 10,000 షేర్ల విలువ 10,000 ఐ 566.55 = రూ.56,65,500 అవుతుంది. ఈ లెక్కన చూస్తే, ఈ రెండేళ్లలో అతనికి వచ్చిన లాభం రూ.56,65,500 - రూ.16,400 = రూ.56,49,100. ఇది నిజంగా అసాధారణ లాభమని చెప్పవచ్చు.

పెరుగుదల వెనుక కారణాలు..శ్రీ అధికారి బ్రదర్స్ టెలివిజన్ నెట్‌వర్క్ స్టాక్ ధరలో ఈ భారీ పెరుగుదలకు అనేక కారణాలు ఉండవచ్చు. మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో కంపెనీ చేసిన వ్యూహాత్మక నిర్ణయాలు, కొత్త ప్రాజెక్టులు, భాగస్వామ్యాలు లేదా మార్కెట్‌లో పెరిగిన డిమాండ్ ఈ వృద్ధికి దోహదపడి ఉండవచ్చు. భారతీయ మీడియా రంగంలో డిజిటల్ కంటెంట్, ప్లాట్‌ఫామ్‌ల పెరుగుదల కూడా ఈ కంపెనీకి సానుకూలంగా ఉండవచ్చు.

మళ్లీ లాభాలు వస్తాయా..ఈ స్టాక్ పెరుగుదలలో మార్కెట్ సెంటిమెంట్, స్పెక్యులేషన్, ఇతర బాహ్య కారకాల పాత్రను కూడా తోసిపుచ్చలేము. స్టాక్ మార్కెట్‌లో ఇటువంటి భారీ లాభాలు ఆకర్షణీయంగా కనిపించినప్పటికీ, ఇవి ఎల్లప్పుడూ గ్యారెంటీ కాదని గుర్తుంచుకోవాలి. ఈ స్టాక్‌లో పెట్టుబడి పెట్టిన వారు అద్భుతమైన లాభాలు పొందినప్పటికీ, భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి లాభాలు వస్తాయని చెప్పడం కష్టం. అందుకే పెట్టుబడిదారులు తమ రిస్క్ సామర్థ్యాన్ని అంచనా వేసుకుని, సమగ్రమైన పరిశోధన చేసిన తర్వాతే మాత్రమే పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవాలి.

## విమానాల నవీకరణపై రిలయన్స్ ఇన్‌ఫ్రా ఫోకస్



**న్యూఢిల్లీ-నవభూమి:** ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్ మరో కొత్త వ్యాపారంలోకి ప్రవేశించింది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా విమానాలు, హెలికాప్టర్ల ఆధునీకరణ వ్యాపారం చేపట్టింది. వచ్చే 7-10 సంవత్సరాల్లో ఈ కొత్త వ్యాపారం ద్వారా రూ.5,000 కోట్ల ఆదాయం ఆర్జించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ఇప్పటికే జెనిసిస్ అనే అమెరికా కంపెనీతో పొత్తు పెట్టుకుని 55 డోర్నియర్-228 విమానాల ఆధునీకరించి రూ.350 కోట్లు సంపాదించింది. వీటి పనితీరుపై భారత వైమానిక, నౌకా దళాలు, తీర ప్రాంత గస్తీ దళాలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేసినట్టు కంపెనీ వర్గాలు తెలిపాయి. మన దేశానికి చెందిన ఒక ప్రైవేటు కంపెనీ సొంతంగా విమానాల ఆధునీకరణ రంగంలోకి ప్రవేశించడం ఇదే మొదటిసారి.

భారీ అవకాశం: సాధారణంగా విమానాలు, హెలికాప్టర్ల జీవిత కాలం 30 నుంచి 40 సంవత్సరాలు. అయితే కాలానికి అనుగుణంగా మధ్యలో వీటిలో ఉండే కీలక పరికరాలను మార్చాల్సి ఉంటుంది. వీటి ఖర్చులు విమానం లేదా హెలికాప్టర్ కొన్న ధర కంటే రెండు నుంచి మూడు రెట్లు ఎక్కువగా ఉంటాయి. సాధారణంగా వీటిని తయారు చేసే కంపెనీలు లేదా ఎంఆర్‌ఓ సంస్థలు ఈ పని చేస్తుంటాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సైనిక విమానాలు, హెలికాప్టర్ల ఆధునీకరణ వ్యాపారమే ఏటా రూ.5 లక్షల కోట్ల వరకు ఉంది. వచ్చే ఏడేళ్లలో ఇది రూ.7 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా. మన దేశంలోనూ పౌర, సైనిక విమానాలు, హెలికాప్టర్ల సంఖ్య పెరుగుతోంది. ముందు ముందు ఇది పెద్ద వ్యాపార అవకాశం అవుతుందని రిలయన్స్ గ్రూప్ భావిస్తోంది.

## అదానీ వేతనం రూ 10.41 కోట్లు



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో రెండో సంపన్నుడుగా పేరొందిన గౌతమ్ అదానీ ఈ ఏడాది మార్చి 31వ తేదీతో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ.10.41 కోట్లు వేతనం తీసుకున్నారు. తన సొంత వ్యాపార విభాగాల కీలక ఎగ్జిక్యూటివ్‌లు, ఇతర పారిశ్రామిక దిగ్గజాలు పొందిన వేతనం కన్నా అదానీ తీసుకున్న వేతనం తక్కువే. తమ వ్యాపార సామ్రాజ్యంలోని 9 లిస్టెడ్ కపెనీల్లో 2 కంపెనీల నుంచి ఆయన వేతనం పొందినట్టు ఇటీవల అదానీ గ్రూప్ విడుదల చేసిన వార్షిక నివేదికలో తెలిపింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సంపాదించిన రూ.9.26 కోట్లతో పోలిస్తే గత ఏడాది వేతనం 12n అధికం. దేశంలో కుటుంబ యాజమాన్యంలోని వ్యాపార సంస్థల అధిపతుల కన్నా కూడా అదానీ వేతనం తక్కువగా ఉంది. దేశంలో కొవిడ్-19 విజృంభణ తర్వాత అత్యంత సంపన్నుడైన ముకేశ్ అంబానీ తన వేతనం మొత్తం వదులుకున్నారు. అంతకు ముందు ఆయన వేతనం రూ.15 కోట్లుండేది.

## స్టాక్ మార్కెట్‌లో నాలుగో రోజు ర్యాలీ.. 256 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్..!



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశీయ స్టాక్ మార్కెట్లలో వరుసగా నాలుగో రోజు ర్యాలీ కొనసాగింది. ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ నిర్ణయం తర్వాత మార్కెట్లు పుంజుకున్నాయి. సీఆర్‌ఆర్ తగ్గింపు తదితర నిర్ణయాలు మార్కెట్‌లో పెట్టుబడిదారులను ఆకర్షించాయి. ఈ క్రమంలో వారంలోని తొలిరోజైన సోమవారం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే 30-షేర్ల బీఎస్‌ఈ సెన్సెక్స్ 82,574.55 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,369.24 పాయింట్ల కనిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 82,669.00 పాయింట్లకు పెరిగింది. చివరకు 256.22 పాయింట్లు పెరిగి 82,445.21 పాయింట్ల వద్ద ముగిసింది.నిఫ్టీ 100.15 పాయింట్లు పెరిగి.. 25,103.20 పాయింట్ల వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,667 షేర్లు లాభపడగా.. 1,374 షేర్లు పతనమయ్యాయి. రియల్టీ మినహా అన్ని ఇతర రంగాల సూచీలు ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, పీఎస్‌యూ బ్యాంక్ ఒక్కొక్కటి ఒకశాతం వరకు పెరిగాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం వరకు జంప్ చేశాయి. బజాజ్ ఫైనాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, జియో ఫైనాన్షియల్, ట్రెంట్ నిఫ్టీలో ప్రధాన లాభాలను ఆర్జించగా, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్ కంపెనీ, ఎం అండ్ ఎం, అదానీ పోర్ట్స్, ఎటర్నల్ నష్టపోయాయి. బీఎస్‌ఈ-లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ మునుపటి సెషన్‌లో రూ.451.13 లక్షల కోట్ల నుంచి రూ.455.11 లక్షల కోట్లకు పెరగడంతో పెట్టుబడిదారుల సంపద రూ.3.9 లక్షల కోట్ల లక్షల కోట్లకు పెరిగింది. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ రికార్డు స్థాయిలో కొనసాగింది. ఇండెక్స్ 57,049.50కి చేరుకుని 0.5 శాతం లాభపడింది. గోద్రేజ్ ఇండస్ట్రీస్, మణప్పురం ఫైనాన్స్, ఎంసీఎక్స్ ఇండియా, హ్యుందాయ్ మోటార్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ముత్తూట్ ఫైనాన్స్, లారస్ ల్యాబ్స్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, నువామా వెల్త్, హెచ్‌డీఎఫ్‌సీ ఏఎంసీ, బజాజ్ ఫైనాన్స్, ఆస్ట్రాజెనెకా ఫార్మా, ఎస్‌బీఐ కార్డ్స్, సిటీ యూనియన్ బ్యాంక్, నిప్పాన్ లైఫ్, ఎల్‌టీ ఫైనాన్స్, అనుపమ్ రసాయనన్, ఫోర్టిస్ హెల్త్‌కేర్, ఎస్‌ఆర్‌ఎఫ్ సహా 170 కంటే ఎక్కువ స్టాక్స్ బీఎస్‌ఈలో 52 వారాల గరిష్టాన్ని తాకాయి.

## మరో కొత్త ఫీచర్‌ను తీసుకురాబోతున్న వాట్సాప్

### ఇక ఫొటోలు, వీడియోల డౌన్‌లోడ్ కంట్రోల్ మీ చేతుల్లోనే..!




**న్యూఢిల్లీ-నవభూమి:**ఈ కొత్త ఫీచర్‌తో యూజర్లు తమ ఫోన్‌లో ఆటోమేటిక్ డౌన్‌లోడ్ అయ్యే మీడియా ఫైల్స్ క్వాలిటీని ఎంచుకునేందుకు అవకాశం ఉంటుంది. సెట్టింగ్స్‌కు వెళ్లి మీడియా ఫైల్‌ను స్టాండర్డ్ క్వాలిటీ.. లేదంటే హెచ్‌డీ క్వాలిటీలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.. లేకపోతే ఆఫ్ చేసుకునే సౌలభ్యం యూజర్ల చేతుల్లోనే ఉండనున్నది. ఇప్పటి వరకు వాట్సాప్‌లో ఇలాంటి అవకాశం లేదు. ఈ ఆప్షన్ కోసం సెట్టింగ్స్‌లోకి వెళ్లాలి. ఆ తర్వాత స్టోరేజ్ అండ్ డేటాలోకి వెళ్లి ఆటో డౌన్‌లోడ్ క్వాలిటీని సెట్ చేసుకోవాలి.స్టాండర్డ్ అండ్ హెచ్‌డీ ఆప్షన్స్ కనిపిస్తాయి. ఇందులో మీకు కావాల్సిన ఆప్షన్‌ను ఎంచుకోవాలి. స్టాండర్డ్ క్వాలిటీని ఎంపిక చేసుకుంటే ఎవరైనా మీకు పంపే ఫొటోలు, వీడియోల క్వాలిటీ తగ్గుతుంది. తద్వారా డేటాతో పాటు మొబైల్‌లో స్టోరేజ్ తక్కువగా ఉన్న సరిపోతుంది. హెచ్‌డీ ఆప్షన్‌ను ఎంపిక చేసుకుంటే డేటా వినియోగం పెరుగుతుంది. అదే సమయంలో మొబైల్‌లో ఎక్కువ స్టోరేజ్ ఆక్రమిస్తుంది. ఈ సెట్టింగ్స్‌ను స్టాండర్డ్‌గా సెట్ చేసిన సమయంలో వాట్సాప్ మీడియా ఫైల్స్‌ను డిఫాల్ట్‌గా డౌన్‌లోడ్ చేస్తుంది. అయితే, యూజర్లు అదే ఫైల్ హెచ్‌డీ వెర్షన్ యాప్‌లో వీక్షించి మాన్యువల్‌గా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.ఈ ఫీచర్ వాట్సాప్ ఇటీవలి డ్యూయల్ అప్‌లోడ్ ఫీచర్ ఆధారంగా తీసుకువచ్చింది. ఇందులో పంపిన వారు ఫొటో, వీడియోను పంపిన సమయంలో రెండు లక్షణాలు (స్టాండర్డ్, హెచ్‌డీ) సర్వర్‌కు అప్‌లోడ్ చేయబడుతాయి. కానీ రిసీవర్ తన సెట్టింగ్‌లలో యూజర్ ఎంచుకున్న క్వాలిటీ మేరకు డౌన్‌లోడ్ చేసుకుంటాడు. ప్రస్తుతం ఈ ఫీచర్ గూగుల్ ప్లే బీటా ప్రోగ్రామ్ కింద నమోదు చేసుకున్న కొంతమంది బీటా టెస్టర్‌లకు మాత్రమే అందుబాటులో ఉన్నది. రాబోయే రోజుల్లో ఈ ఫీచర్ యూజర్లు అందరికీ అందుబాటులోకి రానున్నది. మెటా ఏప్రిల్‌లో వెర్షన్ కోసం ఇలాంటి ఫీచర్‌నే ప్రారంభించింది. కానీ, ఇప్పటివరకు యూజర్లందరికీ అందుబాటులోకి రాలేదు.

## టెక్ వ్యూ 25000 స్థాయి కీలకం

**న్యూఢిల్లీ-నవభూమి:**నిఫ్టీ గత వారం ప్రారంభంలో మరింత బలహీనత ప్రదర్శించినా శుక్రవారం బలమైన ర్యాలీ సాధించి చివరికి 25,000 సమీపంలో ముగిసింది. ముందు వారంతో పోల్చితే 250 పాయింట్ల వరకు లాభపడింది. గత నాలుగు వారాలుగా 24,500-25,000 స్థాయిలో సైడ్‌వేస్, కన్సాలిడేషన్ ధోరణిలో ట్రేడయిన అనంతరం గరిష్ఠ స్థాయిల్లో పటిష్ఠంగా ముగిసింది. మిడ్‌క్యాప్ సూచీ 1600 పాయింట్లు, స్మాల్‌క్యాప్ సూచీ 700 పాయింట్ల మేరకు బలమైన ర్యాలీ సాధించాయి. టెక్నికల్‌గా మార్కెట్ ప్రస్తుతం పాజిటివ్ ధోరణిలోనే ఉన్నప్పటికీ ఇటీవల సాధించిన గరిష్ఠ స్థాయి 25,150 కన్నా దిగువనే ఉంది. ఈ కారణంగా ఈ స్థాయిలో పరీక్ష ఎదుర్కొనవచ్చు.బుల్లిష్ స్థాయిలు: ర్యాలీని మరింతగా కొనసాగించాలంటే నిఫ్టీ తప్పనిసరిగా 25,150 కన్నా పైన నిలదొక్కుకోవాలి. పైన ప్రధాన నిరోధ స్థాయిలు 25300, 25500.బేరిష్ స్థాయిలు: 25000 వద్ద పరీక్షలో విఫలమై అంతకన్నా దిగజారితే అప్రమత్త సంకేతం ఇస్తుంది. ప్రధాన మద్దతు స్థాయి 24,800. ఇక్కడ కూడా విఫలమైతే మరింత బలహీనపడుతుంది. ప్రధాన స్వల్పకాలిక మద్దతు స్థాయి 24,500.బ్యాంక్ నిఫ్టీ: గత వారం ఈ సూచీ బలమైన ర్యాలీ సాధించి 830 పాయింట్ల లాభంతో 56,580 వద్ద ముగిసింది. మానసిక అవధి 57,000. ఆ పైన మాత్రమే మరింత అప్‌ట్రెండ్ ఉంటుంది. 56,000 వద్ద రియాక్షన్ ఏర్పడి అంతకన్నా దిగజారితే స్వల్పకాలిక బలహీనతగా భావించి అప్రమత్తం కావాలి.

## ఏటీఆర్ విమానాలకు పెరుగుతున్న గిరాకీ

**న్యూఢిల్లీ-నవభూమి:**ప్రాంతీయ విమానయానం అభివృద్ధితో మన దేశంలో స్వల్పదూరం ప్రయాణించే ఏటీఆర్ విమానాలకు డిమాండ్ పెరుగుతోంది. ప్రస్తుతం ఇండిగో, అలయెన్స్ ఎయిర్, ఫ్లై91 వంటి సంస్థలు ఈ తరహా విమానాలు 70 వరకు వినియోగిస్తున్నాయి. వచ్చే పదేళ్లలో బారత్‌లో 300కు పైగా ఏటీఆర్ విమానాలకు డిమాండ్ ఉంటుందని ఏటీఆర్ కంపెనీ అంచనా. ఇందుకోసం ఇప్పటికే భారత్ లోని పలు విమానయాన సంస్థలతో చర్చలు జరుపుతున్నట్టు కంపెనీ ఎండీ పీరే క్లెర్సిన్ చెప్పారు. భారత్‌లో వచ్చే ఐదేళ్లలో కొత్తగా మరో 50 కొత్త విమానాశ్రయాలు రానున్నాయి. దీంతో ప్రాంతీయ విమానయానం మరింత పుంజుకుంటుందని ఏటీఆర్ కంపెనీ భావిస్తోంది.

## ఆన్‌లైన్ ఫుడ్ బిజినెస్‌లోకి ర్యాపిడో.. తక్కువ కమీషన్లతో స్విగ్గీ, జొమాటోకు గట్టి పోటీ ఇచ్చేందుకు రెడీ..!




**న్యూఢిల్లీ-నవభూమి:**ప్రముఖ క్యాబ్ సర్వీసుల సంస్థ ర్యాపిడో కొత్త బిజినెస్‌లోకి అడుగుపెట్టబోతున్నట్లు తెలుస్తోంది. తన వ్యాపార విస్తరణలో భాగంగా ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ రంగంలోకి అడుగుపెట్టే యోచనలో ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్న స్విగ్గీ, జొమాటో సంస్థలకు గట్టి పోటీ ఇచ్చేందుకు రెఢీ అయినట్లు తెలిసింది.ప్రస్తుతం ఫుడ్ డెలివరీ మార్కెట్‌లో దిగ్గజ ఫుడ్ డెలివరీ సంస్థలైన జొమాటో స్విగ్గీ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఈ విభాగంలో ఎన్ని సంస్థలు ఉన్నా వాటిని వెనక్కి నెట్టి మొదటి రెండు స్థానాల్లో రాణిస్తూ.. మార్కెట్ లీడర్లుగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు సంస్థలకు గట్టి పోటీ ఇచ్చేందుకు ర్యాపిడో సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే పలు రెస్టారెంట్ల నిర్వాహకులతో సంస్థ ప్రతినిధులు సమావేశం అయినట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా నివేదిస్తోంది. నేషనల్ రెస్టారెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. జూన్ చివరి నాటికి లేదా జులై ప్రారంభంలో బెంగళూరులో డ్రైరన్ ఉంటుందని సమాచారం.ఆర్డర్ విలువ ఆధారంగా రెస్టారెంట్ల నుంచి ర్యాపిడో 8 నుంచి 15 శాతం కమీషన్లు వసూలు చేస్తుందని ఎగ్జిక్యూటివ్‌లు తెలిపారు రూ.400 కంటే తక్కువ ఆర్డర్‌లపై రూ.25, రూ.400 కంటే ఎక్కువ ఆర్డర్‌లపై రూ.50 రుసుముగా వసూలు చేయనున్నట్లు సమాచారం. జొమాటో, స్విగ్గీతో పోలిస్తే ఈ మొత్తం చాలా తక్కువ. ప్రస్తుతం ఆ రెండు సంస్థలూ 16 నుంచి 30 శాతం వరకూ రెస్టారెంట్ల నుంచి కమీషన్లు వసూలు చేస్తున్నాయి. 2015లో ర్యాపిడో క్యాబ్ బుకింగ్ సేవలను ప్రారంభించింది. ఇప్పటికే 100కుపైగా నగరాల్లో ర్యాపిడో బైక్, ఆటో, ఆటో షేర్, క్యాబ్ సేవలను అందిస్తోంది. 2025 నాటికి దేశ వ్యాప్తంగా మొత్తం 500 నగరాలకు తమ క్యాబ్ సేవలను విస్తరించాలని ర్యాపిడో కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పుడు ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ విభాగంలోకి సైతం ఎంట్రీ ఇస్తుండటం విశేషం.

## స్టార్టప్స్‌కు నిబంధనల సంకెళ్లు మోహన్‌దాస్ పాయ్

**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రభుత్వ స్టార్టప్స్ విధానంపై ఇన్ఫోసిస్ మాజీ డైరెక్టర్/సీఎఫఓ, ఆరిన్ క్యాపిటల్ చైర్మన్ మోహన్‌దాస పాయ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ నియంత్రణలు ఈ రంగానికి పెద్ద గుది బండలా మారాయన్నారు. దీంతో దేశీయ స్టార్టప్స్ తమకు అవసరమైన పెట్టుబడుల్లో 80 శాతం విదేశాల నుంచి సమకూర్చుకోవాల్సి వస్తోందని చెప్పారు. "2014-2024 మధ్య కాలంలో స్టార్టప్స్‌పై చైనా 83,500 కోట్ల డాలర్లు, అమెరికా 2.32 లక్షల కోట్ల డాలర్లు పెట్టుబడిగా పెట్టాయి. మనం కేవలం 16,000 కోట్ల డాలర్లతో సరిపుచ్చాం. మళ్లీ అందులో 80 శాతం నిధులు విదేశాల నుంచి వచ్చాయి. అంటే మన స్థానిక పెట్టుబడులు పెద్దగా లేవని అర్థం" అన్నారు. ఈ కారణం చేతే స్టార్టప్స్ సంఖ్యలో మన దేశం 1.65 లక్షల స్టార్టప్సతో ప్రపంచంలో మూడో స్థానంలో ఉన్నా, నవ కల్పనలు పెద్దగా లేవని మోహన్ దాస్ పాయ్ స్పష్టం చేశారు. ఈ కంపెనీలను ఆదుకునేందుకు ప్రారంభించిన ఫండ్ ఆఫ్ ఫండ్స్ మూలనిధిని ప్రస్తుత రూ.10,000 కోట్ల నుంచి రూ.50,000 కోట్లకు పెంచాలని కోరారు.

## భారీ నకిలీ పురుగుమందుల ముఠా గుట్టు రట్టు చేసిన పోలీసులు.. కీలక నిందితుల అరెస్ట్



**హైదరాబాద్-నవభూమి:**భారీ స్థాయి నకిలీ పురుగుమందుల ముఠాలో కీలక నిందితుల్లో ఒకరైన రాజేంద్ర చెచానీ అలియాస్ రాజు చెచానీని తెలంగాణ పోలీసులు అరెస్టు చేశారు. 2025 మే 28న రాజేంద్రను రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్ జిల్లా బస్సీ గ్రామంలోని అతని ఫాంహౌస్‌లో, స్థానిక పోలీసుల సహాయంతో పట్టుకున్నారు.భారత వ్యవసాయ రంగంలో తీవ్ర స్థాయిలో పెరుగుతున్న నకిలీ పురుగుమందుల సమస్యను ఈ కేసు బైటపెట్టింది. ఇలాంటి నకిలీల వల్ల అమాయక రైతులు మోసపోతున్న ఉదంతాలు తరచుగా చోటు చేసుకుంటున్నాయి. అచ్చం సిసలైన బ్రాండ్లలాగా కనిపించే ప్యాకింగ్‌తో ఉండే ఈ నకిలీ రసాయనాల్లోని హానికరమైన లేదా ప్రభావం చూపని ముడిపదార్థాల వల్ల అనేక సందర్భాల్లో పంటలకు నష్టం వాటిల్లడం, దిగుబడులు తగ్గిపోవడం వంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజా అరెస్ట్ అనేది, పలు రాష్ట్రాల్లో విస్తరించిన నకిలీ పురుగు మందుల సరఫరా వ్యవస్థను గణనీయంగా దెబ్బ తీసే అవకాశం ఉంది.చెచానీ గత ఏడేళ్లుగా అక్రమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తూ, చట్టవిరుద్ధమైన నెట్‌వర్క్‌ను నడిపిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. భారత్‌లోని 11 పైగా రాష్ట్రాల్లో ఉన్న తన అనుచరుల ద్వారా నకిలీ పురుగు మందుల తయారీ, పంపిణీ కార్యకలాపాలను దేశవ్యాప్తంగా సాగిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. పేరొందిన ఆగ్రోకెమికల్ లేబుల్స్ గల నకిలీ ఉత్పత్తులను ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, పంజాబ్, ఉత్తర్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటకలోని తన విస్తృత నెట్‌వర్క్ ద్వారా అతను సరఫరా చేశాడు.చెచానీకి బస్సీలో మహేశ్వరి సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ పేరిట షాపు కూడా ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. దేశవ్యాప్తంగా ప్యాకేజింగ్ మెటీరియల్స్ మరియు ఫినిష్డ్ నకిలీ ఉత్పత్తులను పంపిణీ చేస్తున్న కీలక సరఫరాదారుగా అతనిపై ఆరోపణలు ఉన్నాయి.2024 జూలైలో హైదరాబాద్‌లోని %జు%. రాజేశ్ అనే వ్యక్తి గోడౌన్‌లో నకిలీ పురుగు మందులు బైటపడిన నేపథ్యంలో క్రిమిసంహారకాల చట్టం కింద ఎల్‌బీ నగర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన %ఖీ×= చీశీ%. 831/2024 ఆధారంగా ఈ అరెస్ట్ చేయబడింది.చెచానీ కార్యకలాపాల విస్తృతి, పదే పదే నేరాలకు పాల్పడుతున్న ధోరణులను బైటపెట్టేలా తదుపరి విచారణలో అతనిపై పలు రాష్ట్రాల్లో అనేక క్రిమినల్ కేసులు దాఖలైనట్లు వెల్లడైంది.

## వడ్డీరేట్లు తగ్గించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బీఓబీ

**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో రుణాలపై వడ్డీరేట్ల కోత కొనసాగుతోంది. తాజాగా బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) రెపో ఆధారిత రుణ వడ్డీరేటు (ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్) అర శాతం తగ్గించింది. ఇక నుంచి తన ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్ 8.15 శాతం నుంచి ప్రారంభమవుతుందని బీఓబీ తెలిపింది. ఈ తగ్గింపు శనివారం నుంచే అమలులోకి వచ్చినట్టు పేర్కొంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మాత్రం అదనపు నిధుల సమీకరణ వ్యయం ఆధారంగా వసూలు చేసే వడ్డీరేటును (ఎంసీఎల్‌ఆర్) మాత్రమే 10 బేసిస్ పాయింట్లు (100 బేసిస్ పాయింట్లు ఒక శాతానికి సమానం) తగ్గిస్తున్నట్టు ప్రకటించింది.

శుక్రవారం ప్రకటించిన ఆర్థిక, ద్రవ్య విధానంలో ఆర్‌బీఐ రెపోరేటు

## ఆఫర్ అంటే ఇది.. 100 షేర్లు కొంటే ఏకంగా 700 షేర్లు ఉచితం.. జులై 4 రికార్డ్ తేదీ!




**న్యూఢిల్లీ-నవభూమి:** స్మాల్ క్యాప్ కేటగిరి టెక్స్టైల్ స్టాక్ షైన్ ఫ్యాషన్స్ ఇండియా లిమిటెడ్ అదరగొట్టింది. ఇవాళ ఒక్కసారిగా దూసుకెళ్లింది. తమ షేర్ హోల్డర్లకు డబుల్ ధమాకా ఆఫర్ ప్రకటించిన క్రమంలో కొనుగోళ్ల మద్దతు లభిస్తోంది. తమ వాటాదారులకి బోనస్ షేర్లు ఇస్తామని కంపెనీ తెలిపింది. అది కూడా 1 షేరుకు ఏకంగా 7 షేర్లు ఇవ్వనుంది. ఆపైన డివిడెండూ ప్రకటించింది. ఈ డబుల్ బొనాంజాను పొందేందుకు మదుపరులు మొగ్గు చూపుతున్నారు. దీంతో ఈ స్టాక్ ర్యాలీ చేస్తోంది. ఈ రోజు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సెషన్‌లో షేర్ ధర 10 శాతం లాభంతో అప్పర్ సర్క్యూట్ కొట్టింది.ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. అర్హులైన వారికి 7:1 రేషియోలో బోనస్ షేర్లు జారీ చేసేందుకు కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు సిఫార్స్ చేశారు. అంటే రికార్డు తేదీ నాటికి రూ. 5 ఫేస్ వ్యాల్యూ ఉన్న 1 ఈక్విటీ షేరు కలిగి ఉంటే వారికి రూ. 5 ఫేస్ వ్యాల్యూ ఉండే 7 ఈక్విటీ షేర్లను ఉచితంగా బోనస్ రూపంలో అందించనున్నారు. ఈ బోనస్ షేర్ల జారీకి అర్హులైన వారిని నిర్ణయించేందుకు అవసరమైన రికార్డు తేదీని జులై 4, 2025 గా నిర్ణయించినట్లు కంపెనీ తెలిపింది.మరోవైపు.. 2025 ఆర్థిక సంవత్సరానికి గాను ఒక్కో ఈక్విటీ షేరుకు రూ. 12.50 చొప్పున డివిడెండ్ ఇచ్చేందుకు బోర్డు డైరెక్టర్లు సిఫార్స్ చేశారు. ఈ డివిడెండ్ అనేది త్వరలోనే జరగనున్న కంపెనీ వార్షిక సమావేశంలో షేర్ హోల్డర్ల ఆమోదం పొందాల్సి ఉంటుందని కంపెనీ తెలిపింది. ఇక అర్హులైన వాటాదారుల్ని నిర్ణయించేందుకు రికార్డు తేదీని జులై 4, 2025గా డైరెక్టర్ల బోర్డు నిర్ణయించింది.ఈరోజు ట్రేడింగ్ సెషన్లో షైన్ ఫ్యాషన్స్ ఇండియా షేరు ధర 10 శాతం లాభపడి రూ. 414.90 వద్ద అప్పర్ సర్క్యూట్ కొట్టింది. ప్రస్తుతం ఈ వార్త రాసే సమయానికి 6 శాతం లాభంతో రూ. 401.10 వద్ద ట్రేడవుతోంది. అలాగే ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ. 448.95, కనిష్ఠ ధర రూ. 168.50గా ఉంది. గత వారం రోజుల్లో ఈ షేరు 7 శాతం, గత నెల రోజుల్లో 15 శాతం లాభాన్ని అందించింది. గత ఆరు నెలల్లో 20 శాతం లాభాన్ని ఇచ్చింది. గత ఏడాది కాలంలో 130 శాతం పెరిగింది. గత ఐదేళ్ల కాలంలో 1907 శాతం లాభాన్ని వాటాదారులకి ఇచ్చింది. ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 121 కోట్ల వద్ద ఉంది.

# నవభూమి

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

12 | హైదరాబాద్ | మంగళవారం | 10 । జూన్ । 2025




## విజయ్ మిల్టన్ దర్శకత్వంలో.. సునీల్

ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ రఫ్ నోట్ ప్రొడక్షన్ నిర్మాణంలో రాజ్ తరుణ్ హీరోగా తమిళ, తెలుగు భాషల్లో ప్రముఖ సినిమాటోగ్రాఫర్, దర్శకుడు విజయ్ మిల్టన్ డైరెక్షన్‌లో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే నటీటనలు ఎంపిక నుంచే ప్రత్యేకతలను చాటుకుంటున్న ఈ సినిమాలో తాజాగా తెలుగు నటుడు సునీల్ చేరిపోయాడు. ఈ సందర్భంగా మేకర్స్ అధికారికంగా ఓ పోస్టర్ సైతం రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో సునీల్ పోషించనున్న పాత్ర చాలా ప్రత్యేకంగా. హాస్యం, హృద్యత, భావోద్వేగాలు మిళితమైన ఆయన నటనలో మరో కొత్త కోణాన్ని పరిచయం చేసేలా ఉండనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా దర్శకుడు విజయ్ మిల్టన్ మాట్లాడుతూ.. "సునీల్ ప్రేక్షకులకుకి దగ్గరైన నటుడే కాదు, సహజ నటనకు నిలువెత్తు ఉదాహరణ. ఈ సినిమాలో ఆయన చేయబోయే పాత్ర ఆయన ఇప్పటివరకు చేసిన పాత్రలకు భిన్నమైనది. ఇది హృదయానికి హత్తుకునే, చాలా సహజమైన పాత్ర." అని తెలిపారు. ఇక ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక టైటిల్‌ను జూన్ 15న విడుదల చేయనున్నారు.

## నవచిత్ర



## బీచ్‌లో చిల్ అవుతున్న అందాల రీతూ



ఎన్టీఆర్ 'బాద్షా' సినిమా చిన్న పాత్రలో నటించిన రీతూ వర్మ ఆ తర్వాత పలు సినిమాల్లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. తెలుగు మూలాలు ఉన్న అమ్మాయి కావడంతో టాలీవుడ్ ఈ అమ్మడిని ఆశించిన స్థాయిలో ఆధరించలేదు. ప్రేక్షకులు ఈమెను ఆదరిస్తూ ఉన్నా కూడా ఇండస్ట్రీ వర్గాల వారు మాత్రం ఈమెకు తగ్గ పాత్రలు ఇవ్వలేదు. ముఖ్యంగా స్టార్ హీరోల సినిమాలకు ఈమెను హీరోయిన్‌గా కనీసం కన్సిడర్ చేయలేదు. అందుకే ఈ అమ్మడు చేసిన సినిమాలు అన్నీ కూడా చిన్నవి, మీడియం బడ్జెట్ సినిమాలు అనే విషయం తెల్సిందే. పెళ్లి చూపులు సినిమాలో హీరోయిన్‌గా నటించడం ద్వారా రీతూ వర్మకు మంచి గుర్తింపు దక్కింది. హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన రీతూ వర్మ నటనపై ఆసక్తితో అందాల పోటీల్లో పాల్గొంది. విల్లా మేరీ కాలేజ్ ఫర్ ఉమెన్ నుంచి ఇంటర్ పూర్తి చేసిన ఈ అమ్మడు మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేసింది. ఆ తర్వాత హైదరాబాద్‌లో నిర్వహించిన బ్యూటీ పోటీల్లో పాల్గొంది. అంతే కాకుండా మోడలింగ్‌లోనూ ఈ అమ్మడు ఆకట్టుకుంది. నటనపై ఆసక్తితో డాన్స్‌లోనూ శిక్షణ తీసుకుంది. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ప్రతిభ ఉన్న నటి కావడంతో ఈమెకు మంచి ఫ్యూచర్ ఉంటుందని అంతా భావించారు. కానీ ఈ అమ్మడికి అంతగా ఆఫర్లు రాలేదు. ముఖ్యంగా ఈ అమ్మడికి పెద్ద సినిమాల్లో ఛాన్స్ దక్కలేదు. %ూశ్రీంశీ =ముం% - చీరలో నభా వయ్యారాలు.. సో బ్యూటీఫుల్! తెలుగులో ఆఫర్లు దక్కక పోవడంతో ఇతర భాషల్లోనూ ఈమె ప్రయత్నాలు చేసింది. తమిళ్‌లో పలు సినిమాల్లో నటించిన ఈ అమ్మడు ఇతర భాషల్లో నటించాలని భావించింది. తమిళ్‌లో మంచి గుర్తింపు దక్కించుకున్నప్పటికీ తెలుగులో ఈమె చేసిన పాత్రలు గుర్తింపు తెచ్చి పెట్టలేదు. ఈ ఏడాదిలో మజాకా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అంతకు ముందు స్వాగ్ సినిమాలోనూ ఈమె నటించి మెప్పించింది. తమిళ్‌లో ఈమె చేసిన మార్క్ ఆంటోనీ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. సినిమాలకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కుతున్నా అదృష్టం కలిసి రాకపోవడంతో స్టార్ డం దక్కడం లేదు. తెలుగులో ఈ అమ్మడు స్టార్ హీరోల సినిమాల్లో నటించడం కోసం వెయిట్ చేస్తుంది. ఈ లుక్ మాములుగా లేదు ఇన్‌స్టాగ్రామ్‌లో భారీ ఫాలోయింగ్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందాల ప్రదర్శణ చేస్తూ అలరిస్తూ వస్తుంది. తాజాగా ఈ అమ్మడు బీచ్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. కాన్స్టాన్స్ లెమురియా ప్రస్లిన్ సీషెల్స్ ప్రాంతంలో తీసుకున్న ఈ అమ్మడి ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. బీచ్‌లో చిల్ అవుతున్న ఈ అమ్మడి ఫోటోలు చాలా కూల్‌గా ఆకట్టుకునే విధంగా ఉన్నాయి అంటూ అభిమానులతో పాటు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అందాల రీతూ ఎప్పటిలాగే ఈ సినిమాతోనూ మెప్పిస్తుంది. మరి ముందు ముందు అయినా ఈఅమ్మడికి ఆఫర్లు మరిన్ని వస్తాయా అనేది చూడాలి.

## శాలినీ పాండే గ్లామర్ ఎటాక్..




టాలీవుడ్‌కు 'అర్జున్ రెడ్డి' సినిమాతో పరిచయమైన శాలినీ పాండే, మొదటి సినిమాతోనే యువతను ఆకట్టుకుంది. క్లాస్ అండ్ క్యూట్ గ్లామర్ తో అద్భుతంగా నటించిన ఆమె ఆ తర్వాత కొన్ని హిందీ సినిమాల్లో కూడా నటించింది. అయితే ఇటీవల గ్లామరస్ అవతారంలో షిఫ్ట్ అవుతూ, హీటెక్కించే ఫోటోషూట్లతో సోషల్ మీడియాలో దూసుకెళ్తోంది. తాజా ఫోటోషూట్‌లో శాలినీ వేసుకున్న వైట్ అవుట్‌ఫిట్ నెటిజన్లను షాక్‌కు గురిచేస్తోంది. తాజా ఫోటోలలో శాలినీ తెల్లటి తడిచిన డ్రెస్‌లో కెమెరాకు పోజులిస్తూ అదిరిపోయే లుక్‌ను ప్రదర్శించింది. వర్షంలో తడుస్తున్నట్టుగా, చెయ్యి జుట్టులో పెట్టుకొని, వశీకరణమైన చూపులతో దిగిన ఫోటోలు చూసిన వారంతా షాక్ అవుతున్నారు. ఇది నెమ్మదిగా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక సినిమాల విషయానికి వస్తే, శాలినీ పాండే బాలీవుడ్ లో 'జయేశ్‌భాయ్ జోర్దార్' సినిమాలో రణవీర్ సింగ్ సరసన నటించింది. అయితే ఆ సినిమా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాకపోయినా, శాలినీ నటన ప్రశంసలు అందుకుంది. అందులోనూ ఆమె లుక్స్ కాస్త గ్లామర్ టచ్‌తో మారిపోవడం కూడా ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ప్రస్తుతం ఆమె హిందీలో ఓ స్పోర్ట్స్ డ్రామాలో నటిస్తోంది. ఆ ప్రాజెక్ట్‌కి సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది. తన కెరీర్‌ను గ్లామర్‌తో స్టబ్లిష్ చేసుకోవాలని భావిస్తున్న శాలినీ, సినిమాలతో పాటు బ్రాండింగ్ ఫ్యాషన్ ఫోటోషూట్లపై కూడా ఫోకస్ పెడుతోంది. 'నేచురల్ బ్యూటీ'గా పేరొందిన శాలినీ.. ఇప్పుడు స్టయిలిష్ అవతారాలతో కూడా అభిమానుల్ని మాయ చేస్తోంది. ఆమె తాజా ఫోటోలకు 2 గంటలలోపే లక్షల్లో లైక్స్ రావడం సోషల్ మీడియాలో ఆమె క్రేజ్ ఏ స్థాయిలో ఉందో చెప్పకనే చెబుతోంది. మొత్తానికి శాలినీ పాండే తన కెరీర్‌కు గ్లామర్‌తో కొత్త మలుపు తిరిపిస్తూ, రాబోయే రోజుల్లో తనకో ప్రత్యేక స్థానం సంపాదించుకునే ప్రయత్నంలో ఉంది. ఈ ఫోటోషూట్ చూసిన తర్వాత మాత్రం.. ఆమెకు మరిన్ని భారీ ఆఫర్లు వచ్చే అవకాశముందని టాక్ వినిపిస్తోంది. మరి ఈ గ్లామర్ గాలివాన ఎంత వరకు ఆమెకు అవకాశాలను తెస్తుందో చూడాలి.

## రియలైజేషన్ ప్లాప్ ల్లోనేనా..వివాదా ల్లో కూడానా?



వైఫల్యాలు ఎన్నో గుణపాఠాలు నేర్పుతాయి. తదుపరి నిర్ణయాల విషయంలో పదిసార్లు ఆలోచించి తీసుకుంటాం. ఇందుకు ఎవరూ అతీతులు కాదు. అందరూ తప్పులు చేసి ఎదిగిన వారే. ఇటీవలే ఇలాంటి రియలైజేషన్ పూజాహెగ్డే మాటల్లో బయటపడింది. టాలీవుడ్ లో కెరీర్ పీక్స్ లో ఉండగా బాలీవుడ్ అవకా శాలు రావడంతో? ఉన్న అవకాశాలను కూడా వదులుకుని హిదీ పరిశ్రమకు వెళ్లిన సంగతి తెలిసిందే. అక్కడా వరుస వైఫల్యాలు ఎదురవ్వడంతో? ఎక్కువ ఆలోచించకుండ మళ్లీ సౌత లో అవకాశాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టి కొన్నింటిని అందుకుంది. ఇప్పుడిప్పుడే మళ్లీ తమిళ్ లో బిజీ అవుతుంది. హిందీలోనూ కొన్ని సినిమాలు చేస్తోంది. ఏదో ఒక సినిమా తో మంచి కంబ్యాక్ ఇస్తుంది అన్న నమ్మకం ఉంది. ఇదే సమయంలో కొన్ని సినిమాల్లో పాత్రల పరంగా తాను తీసుకున్న నిర్ణయాలు రేసులో వెనక్కి నెట్టనట్లుగా రియలైజ్ అయింది. అయితే రియలైజేషన్ కోలీవుడ్, బాలీవుడ్ కే పరిమితమా? టాలీవుడ్ లోనూ అనుసరిస్తుందా? అన్నదే టాపిక్ ఇక్కడ. ఆ మధ్య తెలుగులో ఓ స్టార్ హీరోతో ఓ భారీ బడ్జెట్ సినిమా చేసింది. చిత్రీకరణ మొదలైన దగ్గర నుంచే యూనిట్ తో వివాదాలు మొదలయ్యాయి. కమిట్ అయింది కాబట్టి ఆ సినిమా పూర్తిచేసింది. ప్రచారం మొదలయ్య సరికి మళ్లీ ఆ చిత్ర నిర్మాతలు, హీరోని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేసినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. ప్రచారానికి సరిగ్గా సహకరిచకుండా ఇబ్బంది పెడుతుందనే అంశం తెరపైకి వచ్చింది. అయితే అదంతా మౌనంగా..రసహ్యంగానే నడిచిది తప్ప తనకు తానుగా బహిర్గతం కాలేదు. ఈ విషయంలో బుట్ట బొమ్మను మెచ్చుకోవాల్సిందే. ఓపెన్ అవ్వలేదు. మరి ఇలాంటి విషయాల పట్ల అమ్మడిలో రియలై జేషన్ కలిగిందా? లేదా? అన్నది తేలాలి. తప్పు ఎవరిది? అన్నది పక్కన బెడితే? తన వైపు నుంచి సినిమాకు ఎంత వరకూ న్యాయం జరిగిందన్నది ఓపెన్ అయితే ఇబ్బందే ముంది.

## 3వ వసంతంలోకి.. నయన్, విఘ్నేశ్ జంట! ఘనంగా సెలబ్రేషన్స్



సౌత్ సూపర్ స్టార్ నయన్‌తార మూడేండ్ల క్రితం దర్శకుడు విఘ్నేశ్ శివన్ ను పెళ్లి చేసుకుని వివాహాబంధాన్ని ఎంజాయ్ చేస్తోంది. మరో వైపు ఒకదాని తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉంటోంది. సినిమా పుస్తకాలు తాజాగా వీరి నిర్మాణంలో తెరకెక్కిన లిక్ సినిమా త్వరలో థియేటర్లలోకి రానుంది. ప్రస్తుతం సినిమాలకు కాస్త విరామం ఇచ్చిన ఈ జంట సోమవారం తమ మూడవ వివాహా వార్షికోత్సవం సందర్భంగా పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సోషల్ మీడియా వేదికగా కొన్ని ఫోటోలను పంచుకున్నారు.సినిమా పుస్తకాలు మనంలో మనం ఎవరం ఎక్కువగా ప్రేమిస్తామనే విషయంలో ఆశ్చర్యపోతోంటాం.. ఆ ప్రశ్నకు మాత్రం ఎప్పుడూ మన మధ్య జవాబు దొరకలేదు.. మన బంధం గురించి వివరించలేం.. నువ్వే నా సర్వస్వం, ప్రపంచం.. ఇద్దరం కాస్తా నలుగురం అయ్యాం.. ఇంత కంటే ఎక్కువగా నేనేం అడగగలను.. ప్రేమంటే ఏంటో.. ప్రేమ ఎలా ఉండాలో నువ్వే నాకు నేర్పించావు.. చూపించావు.. హ్యాపీ యానివర్సరీ మై పార్ట్నర్ అంటూ పిల్లలతో కలిసి ఉన్న ఉన్న ఫొటోలను నయన్ తన సోషల్ అకౌంట్స్‌లో పోస్ట్ చేసింది. ఈ ఫోటోలు తిలకించిన, తిలకిస్తున్న నయన తార అభిమానులు చాలామంది వారు వైవాహిక జీవితం కలకాలం ఇలానే హ్యాపీగా సాగాలని కోరుతూ ట్వీట్లు పెడుతున్నారు. అయితే.. నయన్.. విఘ్నేష్ శివన్ ప్రేమ పెళ్లికి ముందు ప్రభుదేవా..శింబులతో ప్రేమలో పడిన నయనతార..ఆ తర్వాత అందరికీ షాక్ ఇస్తూ తనతో నేను రౌడీనే అనే సినిమా తీసిన దర్శకుడు విఘ్నేష్ శివన్ ను 2022 జూన్ 9న ప్రేమ వివాహం చేసుకుంది. ఆపై సరోగసి ద్వారా ఇద్దరు కవల పిల్లలకు తల్లిదండ్రులయ్యారు. వీరి వివాహం వీడియో నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కూడా అయి పెద్ద సంచలనం సృష్టించింది కూడా.

## రామ్‌తో ఎట్టకేలకు త్రివిక్రమ్ సినిమా!

మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌ను దర్శకుడు చేసింది ప్రముఖ నిర్మాత స్రవంతి మూవీస్ రవికిశోర్ . మాటల రచయితగా తమ బ్యానర్‌లో మంచి సినిమాలు చేసి, హిట్స్ ఇచ్చిన త్రివిక్రమ్ ను 'స్రవంతి' రవికిశోర్ 'నువ్వే నువ్వే' మూవీతో దర్శకుడిని చేశాడు. తరుణ్ శ్రేయ, ప్రకాశ్ రాజ్ కీలక పాత్రలు పోషించిన ఈ మూవీ కమర్షియల్‌గా గ్రాండ్ విక్టరీని అందుకోలేదు కానీ ఫర్వాలేదనిపించుకుంది. మరీ ముఖ్యంగా క్లయిమాక్స్‌లో దర్శకుడు త్రివిక్రమ్‌ను డైలాగ్ రైటర్ త్రివిక్రమ్ డామినేట్ చేశాడనే విమర్శలు వచ్చాయి. ఈ సినిమా రిజల్ట్ తో సంబంధం లేకుండా 'స్రవంతి' రవికిశోర్, త్రివిక్రమ్ మధ్య అనుబంధం కొనసాగుతూనే ఉంది. తన తమ్ముడు కొడుకైన రామ్ తో



'స్రవంతి' మూవీస్ రవికిశోర్ పలు చిత్రాలు నిర్మించారు. అంతేకాదు... అందులో కొన్ని మంచి విజయాన్ని కూడా అందుకున్నా యి. సో... త్రివిక్రమ్ తో ఉన్న అనుబంధం కారణంగా అతని డైరెక్షన్ లో రామ్ హీరోగా ఓ మూవీ నిర్మించాలని రవికిశోర్ అనుకుంటూ ఉన్నారు. స్టార్ హీరోలతోనే సినిమాలు చేస్తున్న త్రివిక్రమ్ రామ్ తో మూవీ చేస్తాడా అనే సందేహం కూడా కొందరికి లేకపోలేదు. అయితే... కథానుగుణంగానే త్రివిక్రమ్ హీరోలను ఎంపిక చేసుకుంటాడు తప్పితే... పని కట్టుకుని స్టార్స్ తోనే చేయడనే వాదన కూడా ఉంది. దానికి ఉదాహరణగా వారు త్రివిక్రమ్... నితిన్ కాంబోలో వచ్చిన 'అ... ఆ' సినిమాను గురించి చెబుతున్నారు. పైగా రవికిశోర్ తో ఉన్న బంధం కారణంగా రామ్ తో సినిమా చేయడానికి త్రివిక్రమ్ కూడా ఆసక్తి చూపుతున్నాడట.

## అదరగొట్టిన భారత అథ్లెట్లు




**తైపీ సిటీ-నవభూమి:** తైవాన్ ఓపెన్ ఇంటర్నేషనల్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప రెండో రోజూ భారత క్రీడాకారులు అదరగొట్టారు. తొలి రోజు ఆరు పసిడి పతకాలు కొల్లగొట్టిన మనోళ్లు..ఆదివారం మరో ఆరు స్వర్ణాలు సొంతం చేసుకొన్నారు. చివరి రోజు.. జాతీయ చాంపియన్ విత్య రామ్‌రాజ్, రోహిత్ యాదవ్, పూజ, కృష్ణకుమార్, అన్నూరాణి, పురుషుల 4గీ400 మీటర్ల రిలే జట్టు పసిడి పతకాలు దక్కించుకున్నాయి. పురుషుల 400 మీటర్ల హర్డిల్స్‌లో పాలాక్ష (42.22సె.) వ్యక్తిగత అత్యుత్తమ టైమింగ్‌తో రజతం నెగ్గాడు. మహిళల 400 మీటర్ల హర్డిల్స్‌లో విత్య (56.53 సె.) చాంపియన్‌గా నిలిచింది. పురుషుల జావెలిన్ త్రోలో రోహిత్ యాదవ్ (74.42మీ.) టైటిల్ అందుకున్నాడు. మహిళ 800మీ. పరుగు ఫైనల్లో పూజ (2:02.79 సె.) మీట్ రికార్డుతో విజేతగా నిలిచింది. భారత్‌కే చెందిన ట్వింకిల్ చౌధరి రజతం నెగ్గింది. పురుషుల 800 మీటర్ల పరుగు ఫైనల్లో కృషన్ కుమార్ (1:48.46సె.) అగ్రస్థానం చేజిక్కించుకున్నాడు. మహిళల జావెలిన్ త్రోలో 56.82మీ. దూరం ఈటెను విసిరిన అన్నూరాణి టైటిల్ దక్కించుకుంది.

## ఇంగ్లండ్‌కు చెక్ పెట్టేందుకు 'స్పోర్ట్స్ సైంటిస్ట్'.. ఈసారి తన ముద్ర




**న్యూఢిల్లీ-నవభూమి:** నిరుడు పేలవ ప్రదర్శనతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ అవకాశాన్ని చేజార్చుకుంది టీమిండియా. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్, ఆపై ఆస్ట్రేలియా గడ్డపై సిరీస్ ఓటమితో టాప్-2లో నిలవలేకపోయింది. ఈసారి కొత్త సైకిల్‌లో భారత జట్టు ఏ పొరపాటు చేయకూడదు అనుకుంటోంది. అందుకే కోచింగ్ సిబ్బందిని బలోపేతం చేసుకుంది. అంతర్జాతీయంగా సుదీర్ఘ అనుభవం కలిగిన అడ్రియన్ లే రౌక్స్ ను స్ట్రెంత్, కండిషనింగ్ కోచ్‌గా నియమించింది బీసీసీఐ. దక్షిణాఫ్రికాకు చెందిన అడ్రియన్‌ను 'స్పోర్ట్స్ సైంటిస్ట్' అని పిలుస్తారు. క్రికెట్ గురించి అణువణువు తెలిసన అతడు ఆటగాళ్ల సామర్థ్యాన్ని, మానసిక శక్తిని పెంచడంలో దిట్ట. గతంలో(2002 జనవరి నుంచి 2023 మే వరకూ)నూ ఆయన భారత జట్టుకు స్ట్రెంత్, కండిషనింగ్ కోచ్‌గా సేవలందించాడు.

## నవక్రీడ

## స్వదేశంలో వెస్టిండీస్, ఆస్ట్రేలియా సిరీస్.. మ్యాచ్ వేదికల్లో మార్పులు.!




**న్యూఢిల్లీ-నవభూమి:** ఐపీఎల్ ముగియడంతో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన భారత జట్టు అనంతరం స్వదేశంలో వన్డే సిరీస్ ఆడనుంది. మహిళల జట్టు సైతం సొంతగడ్డపై ఆస్ట్రేలియా తో తలపడనుంది. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి సోమవారం మ్యాచ్ వేదికలను ఖరారు చేసింది. అయితే.. షెడ్యూల్ ప్రకారం ముందస్తు గా కేటాయించిన మైదానాల్లో స్వల్ప మార్పులు చేసింది బీసీసీఐ. వెస్టిండీస్ పురుషుల జట్టు అక్టోబర్‌లో రెండు టెస్టుల సిరీస్ కోసం భారత పర్యటనకు రానుంది. ఇరుజట్ల మధ్య తొలి మ్యాచ్ అక్టోబర్ 2న అహ్మదాబాద్‌లో జరుగనుంది. అనంతరం 10వ తేదీన రెండో టెస్టు కోల్‌కతాలో జరగాల్సింది. కానీ, ఈ మ్యాచ్‌ను వేదికను ఢిల్లీకి తరలించింది బీసీసీఐ. నవంబర్ 14న భారత్, దక్షిణాఫ్రికాలు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానంలో తొలి టెస్టు ఆడాల్సింది. కానీ, ఇప్పుడు ఆ మ్యాచ్‌కు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదిక కానుంది.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**